ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 124, పేజీలు : 10+2° వెల : 8.00



20 యేళ్లలో 3 సార్లు కోరమాండల్‌కు ప్రమాదం 5లో

ఒడిశా రైలు ప్రమాద బాధితులకు పోటెత్తిన సాయం 7లో


# మృత్యుహేల

## 290 దాటిన మృతులు

### కోరమాండల్ ప్రమాదంలో 900 మందికిపైగా గాయాలు

### రైల్వే చరిత్రలోనే మూడో అతిపెద్ద దుర్ఘటన

### ఒకేచోట మూడు రైళ్లు ఢీకొన్న విషాదం

### ఆస్పత్రులకు ప్రవాహంలా మృతదేహాలు

### క్షతగాత్రులకు ఆసుపత్రుల్లో ఖాళీలేక ఆరుబయటే చికిత్స

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, బెంగాల్ సిఎం మమత, ఒడిశా సిఎం పట్నాయక్, ఎపి మంత్రి అమర్‌నాథ్



**బాలేశ్వర్, జూన్ 3:** దేశచరిత్రలో అత్యంతఘోరమైన రైలు ప్రమాదం. ఒడిశాలోని బాలేశ్వర్‌కు సమీపంలోని బహనాగబజార్‌స్టేషన్‌సమీపంలో మూడురైళ్లు ఢీకొన్న ప్రమాదం అందరినీ ఆందోళనకు గురిచేసింది. ప్రమాదం జరిగిన ప్రాంతం చూసిన అందరూ కన్నీటి పర్యంతం అవుతున్నారు. షాలిమార్ జంక్షన్ నుంచి చెన్నైకు వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ అత్యంత వేగంగా వస్తోంది. బహనాగ స్టేషన్‌వద్ద కోరమాండల్‌కు ఇచ్చిన సిగ్నల్ ఇచ్చి నట్లే ఇచ్చి నిలిపివేయడంతో అక్కడే లూపులైన్‌లో ఉంచిన గూడ్స్‌ను ఢీకొన్నది. దీనితో సుమారు పదికిపైగా బోగీలు గాలిలోకి ఎగిరిపడి పక్కట్రాక్‌పైనా పడిపోయాయి. అదే సమయంలో యశ్వంత్‌పూర్ అంటే బెంగళూరునుంచి కోల్‌కత్తాకు వస్తున్న మరోఎక్స్‌ప్రెస్‌ట్రైన్ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ వస్తున్న ట్రాక్‌పై పడి ఉన్న భోగీలను గుద్దుకోవడంతో వెనువెంటనే మరికొన్ని బోగీలు గాడితప్పాయి. ఎగిరిపడ్డాయి. ప్రమాదంలో బోగీల్లోని ప్రయాణీకులు గాలిలోకి

≫2




ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ప్రధాని

## అండగా ఉంటాం

## సిగ్నల్ లోపంతోనే ప్రమాదం

### రైల్వే ప్రాథమిక నివేదిక



**భువనేశ్వర్, జూన్ 3:** రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపమా లేక మానవతప్పిదం వల్ల ఒడిశాలోని బాలేశ్వర్ వద్ద రైలు ప్రమాదం జరిగిందా అన్న అంశంపై ఇపుడు దర్యాప్తుప్రారంభం అయింది. దీనిపై ముందు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు సిగ్నల్ ఇచ్చివెంటనే నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీనితో కోరమాండల్‌ను పంపించేందుకు లూప్‌లైన్‌లో ఉంచిన గూడ్స్ రైలును అనుకోకుండా లూప్‌లైన్‌లోకి ప్రవేశించి 137 కిలోమీటర్ల వేగంతో ఢీకొనడంతో లెక్కకుమించి బోగీలు గాలిలోకి ఎగిరిపడ్డాయి. అంతేకాకుండా ప్రమాదానికి సంబంధించి అధికారులు లే అవుట్‌ను

≫2

## దర్యాప్తునకు ఆదేశం

### ప్రమాద బాధ్యులపై కఠిన చర్యలు: ప్రధాని మోడీ

**భువనేశ్వర్,జూన్ 3:** ఒడిశాలోని బాలేశ్వర్ సమీపంలోని బహనాగ స్టేషన్‌వద్ద జరిగిన ఘోరరైల్వే ప్రమాదానికి బాధ్యులయిన వారిని ఉపేక్షించేదిలేదని, కఠినంగా శిక్షిస్తామని, ఈ ఘోర సంఘటన బాధాకరమని,

≫2

# ఒడిశా రైలు ప్రమాదం దురదృష్టకరం

## బాధితులకు సహాయం కోసం ఉన్నతస్థాయి సమీక్ష

### మంత్రి అమర్‌నాథ్ నాయకత్వంలో ఘటనాస్థలికి ప్రత్యేక బృందం : సిఎం జగన్



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన దురదృష్టకరమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఈ ఘటనలో ఏపీకి చెందిన ప్రతి ప్రయాణికుడిని సురక్షితంగా వారి, వారి ప్రాంతాలకు చేరుస్తామని తెలిపారు. ఘటనలో భారీగా చనిపోవడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మృతులకు కుటుంబాలకు ఆయనకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. రైల్వే అధికారులతో మాట్లాడి ఎపికి చెందిన బాధితుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శనివారం అత్యవసరంగా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో ముగ్గురు ఐఏఎస్‌ల బృందం ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. ఆయా కలెక్టరేట్లలో విచారణ విభాగాలు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. అవసరమైతే అంబులెన్స్‌లు సన్నద్ధం చేయాలని సూచించారు. అత్యవసర సేవలకు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం జగన్ అధికారుల నుంచి పలు వివరాలు తీసుకున్నారు. ప్రమాదంలో 278 మంది మృత్యువాత పడినట్లు అధికారులు వివరించారు. క్షతగాత్రుల సంఖ్య కుడా భారీగా ఉందని తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రమాద ఘటన జరిగిన ప్రాంతంపరిధిలోని డీఆర్ఎం అధికారి నుంచి సమాచారం తెప్పిస్తున్నామని అధికారులు వెల్లడించారు .కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎపికి చెందిన 178 మంది ప్రయాణికులు ఉన్నట్లు వాల్తేరు డీఆర్ఎం వెల్లడించారన్నారు.

వందమందికి పైగా విశాఖకు రిజర్వేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. జనరల్‌బోగిలో ఎంత మంది ప్రయాణికులు ఉన్నారన్నదానిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. బాలేశ్వర్ నుంచి ప్రత్యేక రైలు విశాఖ ప్రాంత ప్రయాణికులను రప్పిస్తున్నట్లు వివరించారు. ఒడిషాలో ప్రమాదానికి గురైన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలులో ఎపీకి చెందిన వారి వివరాలను రైల్వే శాఖ అధికారికంగా వెల్లడించింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో మొత్తం 178 మంది ఆంధ్ర ప్రదేశ్‌కు చేరాల్సి న ప్రయాణికులు ఉన్నారని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. 1ఎసి-9,11, ఎసీ-17,3ఎ -114 మంది, స్లీపర్ క్లాప్‌లో 38 మంది ప్రయాణించారు. విజయవాడలో దిగాల్సి న వారు 33 మంది ఉన్నారు, ఏలూరులో దిగాల్సి న వారుఇద్దరు, తాడేపల్లిగూడెంలో ఒకరు, రాజమహేంద్రవరంలో దిగాల్సి న వారు 12మంది ఉన్నట్లు రైల్వేశాఖ అధికారుల సమాచారమని సీఎం జగన్‌కు సమీక్షా సమావేశంలో అధికారులు తెలిపారు. ఏపీకి చెందిన ప్రయాణికులు ఫోన్‌నెంబర్లు ప్రయాణించిన కోచ్, బెర్తుల వివరాలను విజయవాడ రైల్వేస్టేషన్‌లోని హెల్ప్‌లైన్ కేంద్రానికి అధికారులు పంపారు. పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ నేతృత్వంలోని ముగ్గురు ఐఏఎస్ అధికా

≫2



## ఒడిశా దుర్ఘటనలో ప్రయాణికులకు పూర్తి సాయం

### మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిషా రైలు ప్రమాద దుర్ఘటనలో రాష్ట్రానికి చెందిన ప్రతి ప్రయాణికునికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎపి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. క్షతగాత్రులను ఆదుకుంటామన్నారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద ఘటన స్థలానికి ముగ్గురు ఐఎఎస్ అధికారులబృందంతో కలిసి వెళ్లాలని సిఎం జగన్ మంత్రి అమర్నాథ్‌ను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లే సందర్భంగా మంత్రి అమర్నాథ్ శనివారం మీడియాతో మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అవసరమైతే ఎయిర్ లిఫ్ట్ చేయాలని సీఎం జగన్ ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రానికి చెందిన వైద్యుల బృందాన్ని క్షతగాత్రులకు చికిత్స అందించడానికి పంపామని తెలిపారు. జిల్లాలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసామని తెలిపారు. మెబైల్ ఫోన్లుకు రెస్పాండ్‌గాని ప్రయాణీకులను గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. శ్రీకాకుళం పరిసర జిల్లాల్లో ఉన్న ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు, అంబులెన్స్‌లను సంఘటనా స్థలానికి పంపించాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించేందుకు ఎంత ఖర్చయినా వెనుకాడబోమని సీఎం జగన్ చెప్పారన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి 104,108 వాహనాలతో పాటు డాక్టర్లును కుడా తరలిస్తున్నామని తెలిపారు.

రైలు ప్రమాదంలో 178 మంది తెలుగువారు ఉన్నారని మంత్రి అమర్నాద్ వివరించారు. మృతులు, గాయపడ్డవారు మిస్సింగ్ వివరాల సమాచారం అధికారులు సేకరిస్తున్నారన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం, రాజమండ్రి, ఏలూరు, కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లతో కంట్రోల్ రూమ్‌లు పనిచేస్తున్నారన్నారు. విజయవాడలో దిగాల్సి న 39 మందిలో 23మంది కాంటాక్ట్‌లోకి వచ్చారని వెల్లడించారు. ఐదుగురి ఫోన్లు స్విచ్ఛాఫ్‌లో ఉన్నాయన్నారు. మరో ఇద్దరి ఫోన్లు నాట్‌రిచబుల్ అని వస్తున్నాయన్నారు.



## దైవ దర్శనానికి వెళ్తూ..

# అనంతలోకాలకు..

### లారీ, కారు ఢీ: నలుగురు దుర్మరణం

### మృతులంతా నంద్యాల వాసులు

**పీలేరు, జూన్ 3 ప్రభాతవార్త:** పులిచెర్ల మండల చిత్తూరు - కర్నూలు జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కల్లూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఎంజేఆర్ ఇంజినీరింగ్‌కళాశాల సమీపంలో ఆగి ఉన్న లారీని తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మతిచెందినట్లు సీఐ ఆశీర్వాదం తెలిపారు. సీఐ కథనం మేరకు వివరాలు.. నంద్యాలపట్టణానికి చెందిన 12 మంది శుక్రవారం రాత్రి తమిళనాడులోని అరుణాచలానికి తుఫాన్ వాహనంలో బయలుదేరారు. శనివారం వేకువజామున 4గంటల ప్రాంతంలో కల్లూరు సమీపంలో ఎంజేఆర్‌కళాశాల వద్ద

≫2

# అమిత్‌షాతో చంద్రబాబు భేటీ



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో టిడిపి నేత నారా చంద్రబాబు శనివారం రాత్రి ఢిల్లీలో బేటీ అయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో జనసేన. బిజెపి. టిడిపి కలిసి పొత్తుతో ముందుకు వెళ్తాయనే కథనాలు బలీయంగా విన్పిస్తున్నాయి. ఈ విషయాన్ని పదే,పదే జనసేన అధినేత పవన్ ప్రస్తావిస్తున్నారు. విపక్షం ఓటు చీలకుండా ఉండాలంటే ఈ పరిస్థితి అనివార్యంగా ఆయన వాదిస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఒక స్పష్టతతో ఉన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు అమిత్‌షా ఆహ్వానం మేరకు ఈ రోజు రాత్రి కేంద్రమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారంటున్నారు. వీరిద్దరి మధ్యలో జరిగిన చర్చలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, జగన్ ప్రభుత్వ విధానాలు ఇతరంశాలను చర్చించారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు చంద్రబాబు అమిత్‌షాకు వివరించినట్లు సమాచారం. తమ పార్టీ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా కాదని, ప్రధాని విధానాలను తాము సమర్ధిస్తున్నట్లు వివరించారంటున్నారు.

ఎన్నికల్లో పొత్తుల అంశంపై అమిత్‌షాతో మాట్లాడినట్లు చెబుతున్నారు. ఈ విషయంలో అమిత్‌షా తమ పార్టీ ఆలోచనా విధానాలను చంద్రబాబుకు వివరించి, పొత్తుల అంశంపై తగిన నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు సమాచారం. అయితే చంద్రబాబు, అమిత్‌షాల బేటీలో చోటు చేసుకున్న అంశాలపై పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

చంద్రబాబు అమిత్‌షాతో పాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను కలుసుకున్నట్లు సమాచారం. వీరి నడుమ కీలకంగా రాజకీయంశాలపైనే చర్చజరిగిందంటున్నారు. పవన్‌తో తాము ప్రయాణిస్తామని, టిడిపితోను రాష్ట్ర రాజకీయాల్లో కలిసి నడిసే అంశంపై కీలక నిర్ణయం త్వరలోనే తీసుకుంటామని నడ్డా చంద్రబాబుతో చెప్పినట్లు సమాచారం. ఆంధ్రా, తెలంగాణాల్లోను తమ పార్టీ బిజెపి కలిసి ప్రయాణం చేయాలను కుంటున్నట్లు చంద్రబాబు నడ్డాకు వివరించారంటున్నారు. అయితే అమిత్‌షా, జెపి నడ్డాలతో బేటీ అంశాలను మీడియాకు ఈ రాత్రిగాని, ఆదివారం ఉదయంగాని వివరించే అవకాశాలు ఉన్నాయి. చంద్రబాబు రేపు కుడా ఢిల్లీలో పర్యటిస్తారంటున్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

**విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. 6,455 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతారు. ఈ నెల 10వ తేది వరకు ఈ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతాయి. ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటలలోపు అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల్లో 11 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేసారు. పరీక్షా కేంద్రాలను ఎపిపిఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్, కార్యదర్శి జె.ప్రదీప్‌కుమార్ పరిశీలించారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా అధికారులు పరీక్షా కేంద్రాల్లో పకడ్బంది చర్యలు చేపట్టారు. పూర్తి సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ జరుగుతుంది. సిసి కెమెరాలను కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం చేసినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులకు బయోమెట్రిక్‌తో పాటు తొలిసారి ఫేస్ రికగ్నైజేషన్ విధానం అమలు చేస్తున్నారు. ఇందుకోసం 70 బయోమెట్రిక్ పరికరాలను ఏర్పాటు చేసారు.



బాలాసోర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న మంత్రి అమర్‌నాథ్



శనివారం రాత్రి విజయవాడ చేరుకున్న రైలు ప్రమాద ప్రయాణికులు



బాలాసోర్ జిల్లా బహనాగ్‌వద్ద రైలు ప్రమాద ప్రదేశాన్ని శనివారం పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# మృత్యుహేల

≫ ఎగిరిపడ్డారు. చెల్లాచెదురుగా మృతదేహాలుపడిపోయాయి. రెండు ట్రాక్‌లపైనా ఎటుచూసినా మృతుల శరీరాలే కనిపించాయి. కొందరికి అయి తే కాళ్లుచేతులు కూడా తెగిపోయాయి. మరికొందరు శరీరమంతా తీవ్రగా యాలతో కదల్లేనిస్థితిలో పడిపోయారు. పెనుప్రమాద శబ్దంతో జరిగిన ప్రమాదంలో అసలు ఏంజరిగిందో తెలుసుకునే లోపే మృత్యువు వారిని కాటేసింది. రైల్వేట్రాక్‌లపైనా, బోగీల కింద లెక్కలుమించిన సంఖ్యలో మృతదేహాలు కూరుకుపోయాయి. ఈప్రమాదంలో ఇప్పటివరకూ మొత్తం 290 మందికిపైగా చనిపోయారు. 900 మందికిపైగా తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ముందుగా బహనగా, బాలేశ్వర్‌ప్రాంతాలకు చెందిన ప్రజలు అక్కడకు చేరుకుని హుటాహుటిన వారిని ఆసుపత్రులకు తరలించారు. రైల్వేశాఖ అధికారులు,సిబ్బందితోపాటు ఒడిశా ప్రకృతి విప త్తుల నివారణబృందం,జాతీయ ప్రకృతి విపత్తుల సహాయక బృందాలతో పాటు ఎయిర్‌ఫోర్స్, మిలిటరీ బృందాలు వెనువెంటనే సహాయక చర్యలకు ఉపక్రమించాయి. దేశంలోనే జరిగిన అత్యంత ఘోరమైన ప్రమాదాల్లో మూడోదని అధికారులు సైతం ప్రకటించారు. మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. బాలేశ్వర్, బాలాసోర్ తదిత ర ప్రాంతాల్లోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులను అధికారులు ప్రభుత్వం అప్రమత్తంచేసింది. సుమారు వందకుపైగా అంబులెన్సులు ఆప్రాంతానికి చేరుకుని సహాయక చర్యల్లోపాల్గొన్నాయి. మృతదేహాల గుర్తింపుకోసం రైల్వేశాఖప్రత్యేక హెల్ప్‌లైన్లుకూడాప్రకటించింది. భువనేశ్వర్, బాలసోర్, కోల్‌కత్తా, విశాఖ పట్టణం, విజయవాడ, చెన్నై సెంట్రల్ వంటి కేంద్రాల్లో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి అందరికీ సమాచారం అందిస్తోంది. కాగా ఆసుత్రుల్లో ఖాళీ లేకపోవడంతో ఆసుపత్రి ఆవరణల్లోనే బయట రోగులకు చికిత్సలు అంది స్తున్నారు. మృతులకుటుంబాల హాహాకారాలతో అటు ప్రమాద స్థలంలోను, ఇటు ఆసుపత్రుల ఆవరణల్లోనూ హాహాకారాలు మిన్నంటాయి. తమవారిని గుర్తించడం కోసం ఆసుప్రత్రుల్లోని మార్చురీలవద్దకు చేరుకున్న కుటుంబీ కులు శోకసముద్రంలో మునిగిపోయారు. తమ వారెక్కడ ఉన్నారో, ఎలా ఉన్నారో అన్న ఆవేదన ఆందోళన ఆక్రోశం వారిలో నిండిపోయింది. అత్యం ^ గా ఆసుపత్రుల్లోను, ప్రమాదస్థలంలోను కలియతిరగడం కనిపించింది. ప్రమాదానికి సంబంధించినంతవరకూ రైల్వేశాఖ విడుదలచేసిన నివేదికలో సాంకేతిక లోపంతోపాటు మానవ తప్పిదం కూడా కనిపిస్తోంది. ముందు 137 కిలోమీటర్ల వేగంతో వస్తున్న కోరమాండల్‌కు సిగ్నల్ ఇచ్చిన వెను వెంటనే నిలిపివేసారు. ఈ కోరమాండల్ వెళ్లేందుకు అక్కడ ఉన్న గూడ్స్ రైలును లూప్‌లైనుకూడా పంపించారు. అయితే సిగ్నల్ ఆగిపోవడంతో అత్యంత వేగంగా వస్తున్న కోరమాండల్ అక్కడే నిలిచి ఉన్న గూడ్స్ రైలును ఢీకొనడంతో ఇంజన్‌తోపాటు వరుసవెంబడి ఎనిబోగీలు, మరికొన్ని స్లీపర్‌కోచ్‌లు గాలిలోకి ఎగిరిపడ్డాయి. రెండుట్రాక్‌లపైనా చెల్లాచెదురుగా ప్రయాణీకులు పడిపోయారు. ప్రమాదం భయానకంగా మారడంతో గుండెపోటు వంటివి సంభవించి మరికొందరుచనిపోయారు. ఈసంఘటన ఇలా ఉంటే రెండోట్రాక్‌పైకి అప్పుడే యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్‌రావడం పట్టాలపై పడిన బోగీలను గుద్దుకుంటూ స్పీడుగా వెళ్లేప్రయత్నంచేయడంతో బోగీలన్నీ మరికొన్ని చెల్లాచెదరయిపోయాయి.సుమారు 25కిపైగా రెండుట్రై లోను బోగీలు ఎగిరిపడటంతోపట్టాలపైనా, బోగీలకింద అనేకమంది యాణీకుల మృతదేహాలు వెలికి తీయాల్సి వచ్చింది. సహాయక సిబ్బంది, పోలీస్ అగ్నిమాపక సిబ్బంది చర్యల్లో ఉండగానే ఆర్మీ, వైమానిక దళం కూడాఅక్కడకు చేరుకుంది. వైమానికదళ హెలికాప్టర్లను కూడా సిద్ధంచేసారు. మృతదేహాలను అక్కడకు చేరుకున్న అంబులెన్స్‌ల్లో సమీపంలోని బాలా సోర్, బాలేశ్వర్ ఆసుపత్రులకు తరలించారు. మృతుల కుటుంబాలకు వారి ఆచూకీ తెలుసుకునేందుకువీలుగా అధికారులు ఆసుత్రుల్లో ఏర్పాట్లుచేసారు.

**ప్రధానిమోడీ పర్యటన**

ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే ప్రధానిమోడీ రాజధానిలో అత్యవసర సమీక్ష చేసారు. రైల్వే, హోంశాఖ, రక్షణ, ఆరోగ్యవైద్యశాఖల అధికారులతో సమీక్షనిర్వహించారు. ప్రమాద వార్తను ముందుగా తెలుసుకున్న సమాచారంతో సంఘటన ప్రాంతానికి వెళ్లాలనినిర్ణయించుకున్న మోడీ వెనువెంటనే ఆర్మీ హెలికాప్టర్లో నేరుగాప్రమాద ప్రాంతానికి చేరుకున్నారు. ముందుగా హెలిపాడ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్, రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్, విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇతరరైల్వే ఉన్నతాధికారులతో సమీక్షనిర్వహించి ప్రమాదకారణాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రోటోకాల్‌నుసైతం పక్కనపెట్టిప్రమాదస్థ లానికి చేరుకుని సహాయకార్యక్రమాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బంది, స్థానికులను మరింతగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేబినెట్‌కార్యదర్శి, ఆరోగ్యశాఖ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి క్షతగాత్రులకి సాయం అందించేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు వైద్యసాయం మొత్తం భరిస్తామని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రధాని జాతీయ విపత్తులనిధినుంచి రెండులక్షలరూపాయలసాయం ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి 50 వేల వంతున అందుతాయన్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే రైల్వే మంత్రికూడా మృతుల కుటుంబాలకు రైల్వేశాఖ పదిలక్షలరూపాయలు చెల్లిస్తుందని, తీవ్రంగా గాయపడినవారికి రెండులక్షలు, స్వల్పగాయాలతో బయటపడిన వారికి 50వేల వంతున అందిస్తామని ప్రకటించారు. ప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించామని తెలిపారు.

# అండగా ఉంటాం

≫ ప్రతి ఒక్కరి కుటుంబంలోను విషాదాన్ని నింపిందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ సంఘటన తీవ్రమైనదని, ప్రతి కోణంనుంచి దర్యాప్తుచేయాలని ఆదేశించామని, ఈప్రమాదఘటనకు మూలకారకులు ఎవరైనా సరే కఠినంగా శిక్షార్హులవుతారని ప్రధానిమోడీ హెచ్చరించారు. అంతకుముందే ప్రధాని హెలికాప్టర్‌లో బహనాగ బజార్‌స్టేషన్ సమీపంలోకి వచ్చి అక్కడినుంచి ప్రమాదసంఘటన ప్రాంతానికి వెళ్లి మొత్తంపరిశీలించారు. రైల్వే అధికారులు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈప్రమా దానికి గల కారణాలను మంత్రికి వివరించారు. ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని ఈ ప్రాంతానికి చేరుకుని మొత్తం పరిశీలించిన తర్వాత బాలాసోర్‌జిల్లా ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్సపొందుతున్న ప్రమాద బాధితులను ఓదార్చారు. ప్రమాదం వివరాలను వారినుంచి కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంనుండే కేబినెట్ కార్యదర్శి, ఆరోగ్యమంత్రులతో మాట్లాడారు. గాయపడిన వారికి వారి కుటుంబాలకు వీలైనంతగా సాయం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామని, వారి అవసరాలను ముందుగానే గుర్తించి సాయం అందించాలని రాష్ట్ర అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రమాద స్థలి పర్యటనకు ముందు ప్రధాని సంబంధితశాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించారు. ఈప్రమాదం రైల్వేశాఖ చరిత్రలోనే అత్యంతఘోరమైనదని, ప్రమాద స్థలి దృశ్యాలుచూస్తే హృదయ విదారకంగా ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. రైలు ప్రమాదం ప్రాంతంలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బందినుంచి మరింతగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతోమాట్లాడుతూ ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. ఈప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని మాటల్లో వర్ణించలేమని అన్నారు. క్షతగాత్రులను అన్నివిధాలుగా ఆదుకుంటామని, వారికిఅవసరమైన వైద్యసాయం మొత్తంభరిస్తామన్నారు. మృతుల కుటుంబాలకు పూర్తి అండగా నిలుస్తామని ఈకష్టసమయంలో వారికి తోడుగా ఉండటం మన ప్రథమ కర్తవ్యమని మోడీ పేర్కొన్నారు.

# సిబిఐ విచారణకు హాజరైన అవినాష్

## వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు శనివారం ఏడు గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముం దస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించ^డం ఇదే తొలిసారి. అంతకు ముందు పలుమార్లు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరైనా గత మే నెలలో వరుసగా మూడుసార్లు విచారణకు రాకుండా డుమ్మా కొట్టా రు. ఒక దశలో అవినాష్ రెడ్డి ని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు కర్నూలుకు వెళ్లారనే వార్తలు కూడా వచ్చా యి. ఇదే సమయంలో అవినాష్ రెడ్డి దాఖ లు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ గత నెల 26, 27 తేదీలో విచారించి 31వ తేదీన ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా అవినాష్ రెడ్డి రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కొన్ని షరతులను విధించింది. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఇందులో భాగంగా వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవి నాష్ రెడ్డి శనివారం ఉదయం పది గంటలకు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వెళ్లారు.

# సైకో పోవాలి...సైకిల్ రావాలి

## అధికార పార్టీపై నిప్పులు చెరిగిన లోకేష్

**మైదుకూరు, జూన్ 3 ప్రభాతవార్త :** సైకో పోవాలి.. సైకిల్ రావాలి నినాదంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపడు తున్న యువగళం పాదయాత్ర 115వ రోజు శనివారం చాపాడు మండలంలోని విశ్వనాధ పురం విడిది కేంద్రం నుండి మైదుకూరులోకి ప్రవేశం చింది. స్థానిక నాలుగు రోడ్ల రాయల కూడలి యందు మైదుకూరు టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలజ్ఞానం రాసిన వీరబ్రహ్మేంద్రస్వామి నడియాడిన పుణ్యభూమి అని అటువంటి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర జరగడం అదృష్టమన్నారు. యువ గళం, మనగలం, ప్రజా బలం, దెబ్బకి ప్యాలెస్ పిల్లి భయపడిపోతుందన్నారు. దీంతో నిద్ర కూడా పట్టడం లేదని జోష్యం చెప్పారు. వైఎస్సార్సీ పార్టీ గుర్తు కోడిగుడ్డు గుర్తు అని ఎద్దేవా చేశారు.

# సిగ్నల్ లోపంతోనే ప్రమాదం

≫ కూడా విడుదలచేసారు. అలాగే ప్రాథమిక నివేదికను కూడా ప్రకటిం చారు. సిగ్నల్ లోపంకారణంగా కోరమాండల్ఎకన్స్‌ప్రెస్ మరోట్రాక్‌లోకి ప్రవేశించడంవల్లే ఈపెనువిషాదం సంభవించిందని రైల్వేశాఖ వెల్లడించింది. సిగ్నల్ లోపం కారణంగానే ప్రమాదానికి కొద్దినిమిషాలముందు కోరమాండల్ లూప్‌లోకి వెళ్లిందని, అయితే మెయిన్‌లైన్‌లోనే గ్రీన్‌సిగ్నల్ ఇస్తే పొరపాటున లూప్‌లైన్‌లోకి మారిందని అప్పటికే గూడ్స్ రైలు ఉండటంతో వేగంగా ఢీకొట్టడంవల్లనే ఈప్రమాదంజరిగిందని తేల్చింది. మూడు రైల్వేలైన్లు రైల్వే లేఔట్‌లో వివరంగా ఉన్నాయి. మధ్యలో అప్‌మెయిన్ ఇందులోనే షాలిమార్ నుంచి చెన్నై వెళ్లే కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ ప్రయాణించినట్లు రైల్వే అధికారులు చెపుతున్నారు. కుడివైపున లైన్ డౌన్‌మెయిన్ బెంగళూరు హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈలైన్‌లోనే వెళ్లింది. అయితే అప్‌మెయిన్‌లైన్‌లో వెళుతున్న కోరమాండల్ అక్కడ క్రాసింగ్ పాయింట్ ఉండటంతో పొరపాటున కామన్‌లూప్‌లైన్‌లోకి వచ్చేసింది. ఇప్పటికే ఆలైన్‌లో నిలిపి ఉన్న గూడ్స్ ను భారీ వేగంతో ఢీకొనడంతో కోరమాండల్‌లోని ఇంజన్‌నుంచి పదివరకూ భోగీలు పట్టాలు తప్పి పక్కనే డౌన్‌మెయిన్ లైన్‌లోకి ఎగిరిపడ్డాయి.ప్రాథమికంగా ఎలాంటి నిర్ధారణకు రాలేమని, అన్నికోణాలనుంచి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌చెప్పారు. మొత్తం 22కిపైగా బోగీలు ధ్వంసం కావడం 288 మంది వరకూ చనిపోయారు. మరో 900 మందికిపైగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. రైల్వేల చరిత్రలోనే ఇది మూడో అతిపెద్దప్రమాదంగా పేర్కొంటున్నారు.

# ఒడిశా రైలు ప్రమాదం దురదృష్టకరం

≫ రులు సివిల్ సప్లయిస్ కమీషనర్ అరుణ్‌కుమార్, విశాఖలో కమర్షియల్ ట్యాక్స్ జాయంట్ కమిషనర్ ఆనంద్, శ్రీకాకుళం జాయింట్ కలెక్టరు నవీన్‌లతో కూడిన బృందం సంఘటనా స్థలానికి చేరుకుందన్నారు.ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులపై సమాచారం తెలుసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కుడా ఎంక్వైరీ విభాగాలను ఏర్పాటు చేయాలని సీఎం జగన్ తెలిపిన మేరకు కలెక్టర్లుకు ఆదేశాలు ఇచ్చామని అధికారులు తెలిపారు. రైల్వే అధికారుల నుంచి అందిన ప్రయాణికుల పరిస్థితులపై ఆరా తీయడానికి,అలాగే ఎవరైనా ప్రయాణికుల బంధువులు,వారి సంబంధీకుల నుంచి సమా చారం వస్తే వెంటనే స్పందించేలా ఈ ఎంక్వరీ విభాగాలు పనిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.దీంతో పాటు ఒడిషా సరిహద్దులకు సమీపంగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం , విశాఖపట్టణం తదితర జిల్లాల్లో అవసరమైన పక్షంలో అంబులెన్స్ పంపించడానికి సిద్ధంగా ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు.క్షతగాత్రులకు అవసరమైన పక్షంలో ఉత్తమ వైద్యం అందించడానికి విశాఖ సహా ఒడిశా సరిహద్దుల్లోని ఆస్పత్రులకు సన్నద్ధంగా ఉంచాలని కుడా సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనకు సంబంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలన్నారు.

**హెల్ప్‌లైన్ సేవలు**

ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌లోని వాల్తేర్ డివిజన్ పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం,శ్రీకాకుళంలో మూడు హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. విశాఖపట్టణం హెల్ప్‌లైన్‌కు 0891-2746330.081 2744619,విజయనగరం హెల్త్‌లైన్‌కు 0822-221202,08922 221206, శ్రీకాకుళం హెల్ప్‌లైన్‌కు 08942 286213 ఖీ 08942 286245 ఫోన్ నెంబర్లు కేటాయించారు.

**విజయవాడ మీదుగా వెళ్ళే 21 రైళ్ళు రద్దు**

ఒడిశా రైలు ప్రమాద నేపథ్యంలో విజయవాడ మీదుగా రెండు రోజుల పాటు నడిచే 21 రైళ్లను అధికారులు రద్దు చేసారు.మరో11 రైళ్లను దారి మళ్లించారు. దీంతో వచ్చి వెళ్లే ప్రయాణికులతో విజయవాడ రైల్వే స్టేషన్ రద్దీగా మారింది.రైళ్ల రద్దు,దారి మళ్లింపుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# దైవదర్శనానికి వెళ్తూ.. అనంతలోకాలకు..

≫లారీని తుఫాన్ వాహనం ఢీకొనడంతో వాహనంలో ఉన్న శివమ్మ(44) విమల(52) ప్రతాప్‌రెడ్డి(43) లక్ష్మీదేవి(58) లు అక్కడి కక్కడే మతిచెందారు. మిగిలిన 8 మందికి తీవ్రగాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న సీఐ ఆశీర్వాదం, ఎస్సై రవి ప్రకాష్‌రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీని తుఫాన్ వాహనం ఢీకొనడంతో వాహనం నుజ్జు నుజ్జుగా మారి మృతదేహాలు ఇరుక్కుపోయాయి. పోలీసులు జెసిబి సహాయంతో వాహనం వెలికి తీసి మతదేహాలను బయటకు తీశారు. ఈమార్గంలో ఘోర రోడ్డు ప్రమాదం జరగడం నలుగురు అక్కడికక్కడే మతిచెందడంతో పరిసరప్రాంతాల ప్రజలు వచ్చి కంటతడి పెట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐ ఆశీర్వాదం కేసునమోదుచేశారు. సంఘటనా స్థలాన్ని చిత్తూరు డీఎస్పీ సందర్శించి ప్రమాద ఘటనపై ఆరాతీశారు. మృతులలో విమల గృహిణి కాగా ఆమెకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.ప్రతాప్‌రెడ్డికి పాప , బాబు ఉన్నారు. లక్ష్మీదేవి గృహిణి ఈమెకు కుమార్తె,కుమారుడు ఉన్నారు. శివమ్మ గృహిణి ఈమెకు కుమార్తె ఉంది. వీరి మృతి ఆయా కుటుంబాలలోతీవ్ర విషాదాన్నినింపింది.

## వారం - వర్జ్యం

4-6-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
పూర్ణిమ ఉ.08-59; జ్యేష్ఠ తె.04-28
వర్జ్యం ఉ.10-36 ల 12-09
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలు నిర్వహిస్తారు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**వృషభం:** ఉద్యోగం లభిస్తుంది. వాహన యోగం. ప్రశాంతత ఏర్పడుతుంది.

**మిథునం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఉద్యోగ సౌఖ్యం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**కన్య:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు. వ్యాపారులకు లాభం.

**తుల:** అనుకోని ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** శ్రమ అధికం. ప్రముఖులను సందర్శిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** ప్రశాంతత లభిస్తుంది. వ్యాపారులకు అధిక లాభాలుంటాయి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ధార్మిక చింతన అలవడుతుంది.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభం.

**మీనం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 667179
2nd Prize Rs.7000/- 99880
3rd Prize Rs.3500/-
12413 12823 31233 32072 42995
53848 70444 78216 79545 92643
4th Prize Rs.200/-
1037 2723 2966 4390 5252 7193 8152
8519 9331 9843
5th Prize Rs.100/-
1624 2464 3735 4503 6752 8150 8470
8826 9239 9390
6th Prize Rs.50/-
0023 1900 4035 5314 6686 8427 9493
0148 1979 4108 5365 6818 8480 9512
0403 2157 4118 5739 6826 8561 9548
0418 2600 4158 5796 6995 8637 9562
0478 2845 4362 5847 7039 8644 9609
0514 2997 4387 5949 7389 8844 9679
0579 3048 4411 6050 7589 9017 9680
0640 3090 4425 6133 7610 9019 9785
0653 3122 4429 6234 7712 9030 9845
0754 3197 4474 6276 7943 9083 9992
0861 3241 4539 6282 8092 9266
1096 3315 4756 6600 8158 9344
1386 3380 4843 6601 8166 9346
1840 3600 5074 6649 8343 9363
1841 3633 5076 6652 8377 9386

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 126193
2nd Prize Rs.7000/- 91003
3rd Prize Rs.3500/-
23024 25035 28016 31371 38167
62931 73297 75816 85482 91765
4th Prize Rs.200/-
0382 3125 4216 5247 5395 5987 6031
6353 7332 7717
5th Prize Rs.100/-
3110 3262 4177 4381 4756 5088 5827
5882 8797 9638
6th Prize Rs.50/-
0068 1363 2825 4877 5828 7301 8731
0136 1368 2989 5051 6022 7428 8747
0146 1680 3040 5094 6034 7608 8828
0329 1865 3103 5126 6186 7714 9192
0417 2039 3124 5162 6299 7728 9543
0433 2185 3165 5166 6357 7838 9570
0561 2212 3174 5175 6687 7848 9722
0713 2237 3402 5335 6795 7899 9738
0907 2287 3513 5338 6860 7944 9761
0920 2314 3542 5353 6889 8219 9844
0926 2363 4274 5427 6949 8317
1033 2412 4276 5476 7234 8381
1084 2550 4382 5513 7249 8413
1193 2781 4696 5516 7264 8627
1228 2788 4828 5755 7280 8669

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:03/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 976946
2nd Prize Rs.7000/- 00792
3rd Prize Rs.3500/-
00076 04543 05347 45560 49610
49660 55236 73714 89361 95580
4th Prize Rs.200/-
0955 1552 1727 2432 5074 6403 6819
7547 7713 8504
5th Prize Rs.100/-
0369 0583 1406 2063 3520 4249 4876
6131 6692 6980
6th Prize Rs.50/-
0024 1287 2730 4153 6002 7905 8947
0056 1292 2742 4296 6700 7925 9044
0059 1298 2853 4297 6714 8010 9152
0074 1320 2993 4387 6767 8075 9383
0110 1392 3054 4506 7093 8190 9401
0401 1448 3083 4585 7186 8430 9690
0447 1593 3129 4770 7288 8461 9796
0643 1788 3296 4845 7323 8620 9876
0702 1837 3320 5081 7348 8629 9929
0709 1841 3627 5175 7413 8746 9949
0764 1919 3730 5435 7507 8799
1012 2220 3735 5600 7608 8824
1034 2263 3855 5606 7745 8839
1104 2282 3929 5776 7798 8844
1197 2436 4093 5999 7850 8885

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 724530
2nd Prize Rs.7000/- 70420
3rd Prize Rs.3500/-
15862 31419 37438 41944 43118
47745 68448 78398 88656 89334
4th Prize Rs.200/-
1655 4393 5050 6072 6195 6410 6657
8589 8856 9331
5th Prize Rs.100/-
0910 1169 1438 3432 3780 4109 5763
6116 6155 8899
6th Prize Rs.50/-
0078 2102 3303 4584 6093 7646 8829
0198 2183 3409 4693 6270 7650 9114
0294 2321 3576 4925 6511 7762 9289
0345 2329 3660 4929 6512 7878 9441
0474 2350 3733 5225 6542 7997 9558
0552 2375 3765 5282 6723 8007 9596
0986 2534 3876 5352 6883 8109 9635
1047 2582 4147 5408 7058 8293 9710
1050 2720 4166 5483 7165 8304 9850
1155 2737 4310 5547 7298 8375 9978
1357 2742 4428 5575 7301 8414
1615 2809 4489 5783 7363 8458
1810 3048 4495 5787 7444 8489
1892 3250 4538 6037 7503 8619
1934 3283 4564 6083 7520 8657

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 414484
2nd Prize Rs.7000/- 52263
3rd Prize Rs.3500/-
17333 36152 43021 57836 67957
68318 73010 74364 86113 91888
4th Prize Rs.200/-
0552 0699 0874 1361 2514 5911 7233
7656 8989 9296
5th Prize Rs.100/-
0446 1234 1739 2146 5782 6529 7127
7781 8302 9171
6th Prize Rs.50/-
0012 1082 2473 3525 5405 7013 8652
0288 1149 2612 3595 5530 7043 8700
0305 1164 2627 3633 5548 7073 8814
0416 1303 2701 3656 5701 7118 9266
0457 1458 2889 3686 5762 7372 9544
0463 1560 3041 3708 5867 7460 9546
0612 1779 3115 3806 5946 7663 9551
0666 1824 3117 4132 6082 7760 9698
0685 1875 3198 4248 6533 7876 9715
0751 1957 3246 4397 6686 7936 9933
0777 2034 3277 4481 6763 7961
0912 2075 3382 4498 6775 8115
0921 2197 3449 4564 6811 8273
0929 2318 3467 4952 6883 8380
1056 2359 3489 5075 6906 8485

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 376962
2nd Prize Rs.7000/- 31526
3rd Prize Rs.3500/-
02779 22499 27849 28119 28741
41547 56951 71323 93403 96529
4th Prize Rs.200/-
0020 0214 0340 2030 4736 5421 5429
5808 8121 9077
5th Prize Rs.100/-
0242 0383 1743 2556 3309 7155 7523
7794 8003 8166
6th Prize Rs.50/-
0117 1755 3700 5643 7011 7920 9149
0180 1795 3727 5653 7131 8067 9195
0297 2266 4015 6047 7142 8125 9338
0353 2405 4027 6071 7185 8179 9348
0367 2465 4348 6092 7268 8199 9408
0461 2636 4403 6115 7350 8240 9415
0560 2676 4537 6326 7487 8260 9560
0720 2763 4620 6344 7489 8267 9731
0934 2785 4657 6390 7544 8270 9893
0960 2905 4852 6400 7562 8313 9970
1119 3086 4990 6437 7570 8428
1200 3199 5084 6568 7580 8465
1267 3472 5147 6594 7610 8693
1346 3496 5150 6685 7818 9063
1730 3520 5478 6737 7875 9116

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 445742
2nd Prize Rs.7000/- 47212
3rd Prize Rs.3500/-
04844 08247 27711 28553 35230
64688 68267 71280 80456 83799
4th Prize Rs.200/-
0649 0967 2620 4299 5686 6890 7940
8770 9471 9754
5th Prize Rs.100/-
2255 2771 3086 3477 3591 4565 5550
5938 6237 8450
6th Prize Rs.50/-
0042 1466 2458 3520 5184 6931 9393
0075 1478 2460 3585 5315 7159 9459
0235 1502 2464 3664 5428 7304 9590
0304 1585 2606 3686 5458 7338 9615
0311 1679 2683 4018 5471 7532 9794
0524 1817 2737 4109 5567 7791 9802
0582 1823 2757 4139 5568 7835 9831
0683 1826 2896 4202 5570 8159 9840
0745 1845 2930 4233 5907 8300 9939
0812 1918 2960 4365 5931 8545 9991
0854 2125 3059 4426 6031 8614
0876 2236 3196 4678 6294 8824
1116 2321 3278 4766 6340 8954
1202 2342 3308 5062 6540 9140
1427 2356 3351 5113 6828 9248

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 699413
2nd Prize Rs.7000/- 99101
3rd Prize Rs.3500/-
02011 03286 20359 32106 39285
60202 63996 80073 86870 91612
4th Prize Rs.200/-
0182 0864 1352 1722 2345 3076 7462
8745 9027 9323
5th Prize Rs.100/-
1058 3009 3259 3424 5628 6910 7555
7608 7933 9607
6th Prize Rs.50/-
0064 1457 2417 3403 5424 6937 8846
0082 1708 2458 3604 5472 6993 8953
0093 1755 2488 3612 5529 7044 8959
0154 1794 2499 3668 5673 7063 9097
0191 1894 2606 3766 5753 7183 9206
0445 1907 2775 3803 5828 7838 9354
0526 1939 2784 4074 6251 7845 9427
0571 2056 2829 4193 6273 7940 9518
0617 2065 2945 4274 6314 8078 9679
0755 2172 3093 4290 6439 8084 9959
0997 2248 3182 4373 6513 8161
1308 2354 3248 4486 6538 8307
1360 2357 3308 4732 6600 8414
1412 2377 3380 5049 6714 8498
1448 2408 3382 5179 6805 8593

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 155712
2nd Prize Rs.7000/- 43903
3rd Prize Rs.3500/-
00596 07910 12665 16855 58535
60266 66788 79872 81571 84624
4th Prize Rs.200/-
0250 1909 2285 2541 5432 6341 6462
6814 7648 7978
5th Prize Rs.100/-
0007 0745 0821 0873 0902 5812 6678
7118 9141 9680
6th Prize Rs.50/-
0022 1144 2291 3692 5501 7479 9152
0126 1183 2312 3899 5670 7576 9207
0195 1246 2372 4224 5846 7668 9216
0326 1281 2374 4231 5984 7780 9390
0359 1327 2498 4270 6005 7791 9422
0421 1592 2607 4337 6120 7797 9710
0440 1628 2746 4711 6236 8096 9835
0457 1739 2799 4769 6484 8130 9852
0629 1788 2933 4795 6712 8302 9925
0632 1903 2999 4843 6761 8439 9995
0799 1992 3131 5064 6869 8569
0855 2005 3331 5079 7086 8597
0880 2065 3514 5295 7110 8684
1031 2127 3594 5378 7273 8873
1102 2157 3610 5473 7459 9116

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 176929
2nd Prize Rs.7000/- 67126
3rd Prize Rs.3500/-
01368 29320 29902 32077 39223
45171 62102 64331 71521 81945
4th Prize Rs.200/-
0130 1885 2320 2327 2415 3818 4008
6732 9093 9851
5th Prize Rs.100/-
0768 0990 1597 1675 2168 3353 3814
6201 6947 9847
6th Prize Rs.50/-
0100 1577 3282 4742 6881 8025 9512
0109 1616 3614 4877 6926 8195 9551
0117 1921 3617 4886 7045 8241 9601
0320 2093 3726 5366 7348 8286 9627
0389 2432 3741 5376 7352 8473 9837
0451 2478 3935 5494 7381 8492 9929
0453 2495 3991 5666 7432 8564 9940
0530 2511 4004 5825 7519 8570 9948
0536 2737 4017 6376 7626 8666 9962
0594 2775 4046 6389 7732 8691 9971
1036 2902 4168 6414 7771 8736
1043 2994 4393 6510 7834 8912
1196 3085 4603 6744 7847 9071
1356 3150 4728 6775 7886 9400
1529 3196 4731 6800 7924 9476

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 816514
2nd Prize Rs.7000/- 49906
3rd Prize Rs.3500/-
16239 27344 38442 49515 51740
62430 73544 73801 84997 95447
4th Prize Rs.200/-
1110 2181 2816 2872 3599 4671 6134
6890 8867 9608
5th Prize Rs.100/-
0837 1252 2411 2465 3418 5474 6430
7290 7531 9484
6th Prize Rs.50/-
0116 1974 3157 4741 6438 8050 9565
0125 2029 3293 4835 6571 8250 9624
0196 2309 3322 4860 6859 8257 9641
0302 2315 3403 4893 7058 8270 9650
0510 2343 3538 4946 7105 8295 9739
0585 2359 3619 5111 7149 8521 9741
0783 2382 3740 5238 7314 8988 9800
0821 2443 3890 5636 7410 8995 9843
0838 2452 4084 5726 7500 9005 9886
1085 2873 4186 5860 7506 9041 9888
1193 2910 4246 5975 7584 9090
1316 2915 4325 6031 7776 9107
1576 2961 4496 6328 7824 9111
1871 3086 4509 6366 7893 9300
1947 3153 4610 6404 7966 9544

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 315160
2nd Prize Rs.7000/- 37904
3rd Prize Rs.3500/-
15803 26316 37190 48615 59325
59942 61370 72419 83281 94537
4th Prize Rs.200/-
0006 3471 3573 3845 3906 5519 6884
7214 7501 8097
5th Prize Rs.100/-
0649 1434 1865 2500 2702 3521 6183
6665 9068 9448
6th Prize Rs.50/-
0198 1841 3589 4825 6126 7770 9430
0294 2027 3761 4877 6327 7878 9487
0455 2063 3867 4936 6668 8176 9626
0759 2209 3959 5003 6882 8495 9671
0972 2420 4046 5037 6917 8631 9754
1076 2437 4080 5106 6999 8680 9829
1190 2529 4184 5384 7019 8857 9854
1212 2588 4201 5444 7039 8867 9879
1221 2748 4218 5451 7053 9007 9915
1233 2801 4298 5597 7310 9060 9958
1315 2879 4365 5792 7371 9176
1515 3125 4547 5806 7390 9180
1618 3263 4548 5904 7544 9200
1625 3350 4757 5917 7666 9343
1688 3586 4793 6035 7763 9394

# ఒడిశా రైలు ప్రమాదంతో అధికార యంత్రాంగం అప్రమత్తం



**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూన్ 3 ప్రభాతవార్త:** ఒడిశా బాలాసోర్ సమీపంలో జరిగిన రైలు ప్రమాదంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాధ్ నేతృత్వంలో ఒక బృందాన్ని ఒడిశాకు పంపించారు. ఈ బృందంతో పాటు శ్రీకాకుళం జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ నవీన్ ఆధ్వర్యంలో రెవెన్యూ బృందం కూడా సహాయక చర్యలు చేసేందుకు వెళ్లింది. ఇచ్ఛాపురం నుంచి తహాశీల్దార్ గురుప్రసాద్ మరియు డిప్యూటీ తహాశీల్దార్ శ్రీహరిలు జెసితోపాటు వెళ్లారు. శుక్రవారం రాత్రి బాలాసోర్ సమీపంలో గూడ్సు రైలును హౌరా నుంచి చెన్నై వెళ్లే కోరమండల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో 12 బోగీలు బోల్తా పడ్డాయి. డౌన్‌లైన్‌లో యశ్వంత్‌పూర్ నుంచి హౌరా వైపు వెళ్తున్న మరో సూపర్‌ఫాస్ట్ రైలు పడి ఉన్న బోగీలను ఢీకొనడంతో మరో నాలుగు బోగీలు బోల్తా పడ్డాయి. రెండు ప్రమాద సంఘటనల్లో మూడు రైళ్లు ఢీకొనగా ఇప్పటి వరకు అందిన ప్రాథమిక సమాచారం మేరకు 293 మంది మృతి చెందినట్లు తెలిసింది. మరో 900 మంది గాయపడినట్లు సమాచారం.

ప్రయాణీకుల్లో 263 మంది వరకు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు రిజర్వేషన్ చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమై సహాయక చర్యలు చేసేందుకు సిద్ధపడింది. అంబులెన్స్‌లు, ఫైర్‌సర్వీసులను సిద్ధంగా ఉంచింది. జిల్లా కేంద్రంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసింది.

ఇప్పటికే ఆమదాలవలస రైల్వేస్టేషన్‌లో కంట్రోల్ రూం ఉండగా జిల్లా కేంద్రంలో కూడా కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి చికిత్స అందించేందుకు వైద్యబృందాన్ని కూడా తరలించారు. ప్రభుత్వం ఎంత ఖర్చయిన పెట్టేందుకు ముందుకు రావడంతో జిల్లా నుంచి 104, 108 వాహనాలను కూడా తరలించారు. 170మంది తెలుగు ప్రయాణీకులలో మృతి చెందినవారు, గాయపడిన వారు, తప్పిపోయిన వారి వివరాలు సేకరిస్తున్నారు. అవసరమైతే క్షతగాత్రులను తరలించేందుకు హెలికాప్టర్లను కూడా వినియోగించి వాయు మార్గంలో తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో సూపరింటెండెంట్ స్థాయి అధికారులతో షిఫ్టుల వారీగా కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. 08942240557/286213/286245 నెంబర్లను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే కొంత మంది ప్రయాణీకులతో శనివారం విశాఖపట్నం వరకు 263 మందిని తరలించారు. బూర్జ మండలం లంకాం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కుటుంబం రేణిగుంట నుంచి హౌరానకు రైలులో బయలుదేరారు. మార్గ మధ్యంలో స్వగ్రామానికి వెళ్లాలని ఆమదాలవలస స్టేషన్‌లో ప్రయాణం క్యాన్సిల్ చేసుకుని మనసు మార్చుకుని దిగిపోవడంతో అదే ట్రైనుకు ప్రమాదం జరిగిన సంఘటన తెలుసుకుని ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

హౌరా నుంచి వచ్చే హౌరా చెన్నై సూపర్‌ఫాస్ట్ మెయిల్, హౌరా సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లను మాత్రమే రద్దు చేశారు. మిగిలిన రైళ్లను టాటానగర్ మీదుగా మళ్లిస్తున్నారు. భువనేశ్వర్ నుంచి రైళ్ల రాకపోకలు యధావిధంగా సాగుతున్నాయి. ఇంత పెద్ద ఘోర ప్రమాదం సంభవించడంతో తెలుగు రాష్ట్రాల ప్రయాణీకులు అధికంగా ఉండడంతో వారి ఆచూకీ కోసం ఆందోళన చెందుతున్నారు.



## ముత్యపుకవచంలో మెరిసిన మలయప్ప

**తిరుమల, జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జ్యేష్టమాసంలో వేదోక్తంగా జరిపించే జ్యేష్టాభిషేకాల్లో రెండవరోజు శనివారం ఉదయం ఆలయంలోని సంపంగి ప్రాకారంలో శాస్త్రోక్తంగా వేదపారాయణదారులు మహాశాంతి హోమం నిర్వహించారు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు ఉభయ దేవేరులు, మలయప్పస్వామికి అభిదేయక అభిషేకం కన్నులపండుగా జరిపించారు. అభిషేకం అనంతరం మలయప్పస్వామి ఉత్సవర్లుకు ముత్యపు కవచం సమర్పణచేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో ఉత్సవర్లు ముత్యపు కవచంలోనే ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఆలయ మాఢవీధుల్లో గోవింద నామస్మరణల నడుమ ప్రదక్షణగా తీసుకువచ్చారు. ఆలయంలోనికి చేర్చి ఆస్థానం నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం
### ముగిసిన గోవిందరాజుని బ్రహ్మోత్సవం

**తిరుపతి, జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత వేడుకగా జరిగిన బ్రహ్మోత్సవాల్లో చివరగా శనివారం ఉదయం కపిలతీర్థంపుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు.

ఉదయం గోవిందరాజస్వామి ఆలయం నుండి ఊరేగింపుగా మంగళవాయిద్యా నడుమ బయలుదేరిన ఉత్సవర్లు, చక్రత్వాళ్వార్‌ను కపిలతీర్థం పుష్కరిణి వద్దకు వేంచేపుచేశారు. అక్కడ పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం భక్తులు కూడా స్వామివారి చక్రత్తాళ్వార్‌తో పుణ్య స్నానాలాచరించారు.

అనంతరం టిటిడి పరిపాలన భవనం ఎదురుగా ఉన్న పిఆర్ తోటకు వేంచేసి సాయంత్రం ఊరేగింపుగా బయలుదేరి స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.



## 10వ తేదీ మలివిడత 'స్వచ్ఛ శ్రమదానం'
### కార్యాచరణ సిద్ధంచేసుకుంటున్న టిటిడి

**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** "సుందర తిరుమల శుద్ధతిరుమల" కార్యక్రమంలో భాగంగా తిరుమల ఘాట్‌రోడ్లు పరిసరాలు, కాలినడక మార్గాలు పరిసరాల్లో ఏళ్ళుతరబడి పేరుకుపోయి నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా యంత్రాంగం సంయుక్తంగా చేపట్టే "స్వచ్ఛశ్రమదానం"కార్యక్రమానికి మలివిడత సిద్ధమవుతున్నారు. ప్రతినెలా రెండవశనివారం స్వచ్ఛశ్రమదానం చేపట్టాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పిరమేశ్వరరెడ్డి నిర్ణయించిన విషయం విదితమే. తొలిసారిగా తిరుమల రెండవ, మొదటి ఘాట్‌రోడ్లతోబాటు అలిపిరి,శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో సుమారుగా 2వేలమంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఐక్యంగా ముందుకు వచ్చి మే 13వతేదీ శ్రమదానం చేశారు. ఒక్కరోజే మొదటిఘాట్‌రోడ్డు(డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండోఘాట్‌రోడ్డు(అప్‌రోడ్డు) 686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మళ్ళీ రెండవ మలి విడత శ్రమదానం కోసం ఈనెల 10వతేదీ టిటిడి సిద్ధమవుతోంది. పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకొండలను పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో ఏళ్ల తరబడి పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా పేరుకుపోయింది. ప్లాస్టిక్ సీసాలు, నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను ఏరివేసేలా చూస్తారు.

## శ్రీవారి ఆలయం తరహాలోనే టిటిడి ఆలయాల్లో పరిశుభ్రత
### జెఇఒ వీరబ్రహ్మాం

**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పరిశుభ్రత పాటించే విధానాన్ని టిటిడి ఆలయాలన్నిటిలోనూ అమలుచేయాలని తిరుపతి జెఇఒ వీరబ్రహ్మాం అధికారులను ఆదేశించారు. టిటిడి అనుబంధ ఆలయాల్లో, సమాచార కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ మంచిగా ఉండాలన్నారు. శనివారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆలయాల అధికారులతో మాట్లాడారు. ఆలయాల్లో ప్లాస్టిక్ నీళ్ళసీసాలు, సంచులు, ప్రసాదం కప్పులు ఎప్పటి కప్పుడు తోలగించాలన్నారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఆలయంలో ఆలయ పనివేళలు, స్వామివారి ఉత్సవ విశేషాలు భక్తులకు తెలిసేలా సూచికబోర్డులు ఉంచాలన్నారు. అలాగే ఎండిన,మోడైన చెట్లను, శిధిలావస్థకు చేరుకున్న భవనాలను గుర్తించి వాటిని తొలగించ డానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయాల్లో విద్యుత్ వైర్లు ప్రమాదాలు జరగకుంట ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయాల్లో అన్నప్రసాదం దాతలను ప్రోత్సహించాలని కోరారు.

## మొదటి ఘాట్‌లో వేగ నియంత్రణకు 'స్పీడ్‌గన్'!




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల మధ్య వందసంవత్సరాల క్రిందట ఏడుకొండలకు నిర్మించిన తొలిఘాట్‌రోడ్డు(మొదటి ఘాట్)పై ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అనేక చోట్ల ఆటోమేటిక్ స్పీడ్‌గన్‌లు ఏర్పాటు దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమవుతున్న ప్రతిరోజూ వేలసంఖ్యలో యాత్రికుల వాహనాలు తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ప్రమాదాలకు గురవుతున్నాయి. కొందరు బయటి రాష్ట్రాలకు చెందిన యాత్రికుల వాహనాల డ్రైవర్లు ఘాట్‌లో అవగాహన లేకపోవడం, మలుపుల వద్ద వాహనాన్ని తిప్పే సమయంలో ఇంజిన్ ఆఫ్‌చేసుకుని న్యూట్రల్‌లో (వాహనం స్టార్టింగ్‌లో)దిగుతుండటం ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. ఇదే విషయాన్ని తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ రవాణా విభాగం సిబ్బంది కూడా ధృవీకరించారు. ఇటీవల వరుసగా వారంరోజుల్లో మూడు ప్రమాదాలు మొదటి ఘాట్‌లోనే జరగడంతో టిటిడి అధికారులు కూడా ఆందోళన చెందాల్సిన పరిస్థితి వచ్చింది. తిరుమల నుండి తిరుపతికి మొదటిఘాట్ సుమారు 18కిలోమీటర్లు దూరం. ఈ ఘాట్‌పై ఏ వాహనమైనా దాదాపు 40నిమిషాలు పాటు ప్రయాణించాల్సి ఉంది. అయితే కొందరు యాత్రికుల వాహనాల డ్రైవర్లు, తిరుపతి,తిరుమలకు చెందిన ట్యాక్సీల డ్రైవర్లు వేగంగా వాహనాలు నడుపుతున్నారు. సమయపాలన పాటించక పోతుండటంతో సుడులుతిరిగే మలుపుల వద్ద ప్రమాదాలకు గురవుతున్నాయి. మొదటిఘాట్‌లో ప్రధానంగా 1వ మలుపు, 7వ మైలువద్ద, 28వ మలుపు, 35వ మలుపు, 33వ మలుపు, గరుడ ఆకారం ఆర్చి,11వ మలుపు ప్రాంతాల్లో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇక్కడ ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా వాహనాలు అదుపుతప్పి పక్కన ఉన్న రైలింగ్‌లను, రక్షణ

### ప్రమాదాల నివారణే లక్ష్యంగా టిటిడి చర్యలు

గోడలను ఢీకొని బోల్తాపడుతున్నాయి. అయితే ఘాట్‌లో వాహనాలు ప్రయాణించాల్సిన స్పీడ్ లిమిట్‌పైగానీ, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ వాడటంపై జాగ్రత్తలు పాటించడంలేదు. ఘాట్‌రోడ్డులో ఇటీవల ప్రమాదాలు జరుగుతుండటంతో వేగనియంత్రణకు ఆటోమేటిక్ స్పీడ్‌గన్‌లు, మీటర్లు ఏర్పాటు చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి నిర్ణయించారు. ఈ ఆధునిక చర్యలు తీసుకుంటే తప్ప వాహనాల వేగనియంత్రణ అమలుచేయడంలో, ప్రమాదాలు జరగకుండా చూడటంలో ఇబ్బందులు ఉండవనేది రవాణాశాఖ అధికారుల అభిప్రాయం కూడా.

**40 కిలోమీటర్లు వేగం నియంత్రణ!:**

తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌ను బ్రిటీష్‌కాలంలోనే నిర్మించారు. ఈ ఘాట్‌లో 1984వ సంవత్సరం వరకు కొండకు రాకపోకలు సాగించేవి. అప్పట్లో ప్రమాదాలు పెద్దగా జరిగేవి. ఆ తరువాత ప్రమాదాలు జరగకుండా ఆర్టీసి తక్కువ సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సులను నడిపింది. తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో సుడులు తిరిగే మలుపులు...ప్రతి మలుపు ప్రమాదకరమే. దీనికి తోడు వాహనాల డ్రైవర్లు నియంత్రణ లేని వేగంతో నడుపుతుండటంతో అనుభవం లేని వాళ్లు మొదటి ఘాట్‌లో ప్రమాదాలకు కారణంగా మారుతున్నారు. ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌లను,రక్షణగోడలను ఢీ కొని అదుపుతప్పి బోల్తాపడటం, కాల్వల్లోకి ఒరిగిపోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వారంరోజుల క్రిందట కర్నాటకకు చెందిన టెంపో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడంతో ఘాట్‌లో అవగాహన లేక 28వ మలుపువద్ద వేగనియంత్రణ చేయలేక రైలింగ్‌ను ఢీ కొంది.

తిరుపతికి దిగే వాహనచోదకులు 40 కిలోమీటర్లు వేగంమించి వాహనాలను నడపరాదు. దిగే సమయం కూడా దాదాపు 40నిమిషాలు పాటు తిరుమల జిఎన్‌సి నుంచి అలిపిరి వరకు చేరుకోవాలి. అయితే చాలావరకు తిరుమలకు వస్తున్న యాత్రి కుల వాహనాల డ్రైవర్లు సాధారణరోడ్లపై వాహనాలను నడిపే రీతిలోనే ఘాట్‌లోనూ వేగంగా నడుపుతుండటం జరుగుతుంది. దీనివల్ల మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించలేక రైలింగ్‌లను, పిట్టగోడలను ఢీకొని కాల్వలోకి ఒరిగి పోతున్నాయి.ఈ పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి ,తిరుమల ట్రాఫిక్ పోలీసులు ఇప్పుడు దృష్టి సారించి స్పీడ్‌గన్‌లు ఏర్పాటుదిశగా చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఎవరైనా నిర్ణీత వేగందాటితే ఆ వాహనాలను తిరుమలకు నో ఎంట్రీ చేసేయాలనే నిర్ణయానికి వచ్చారు.

## ముక్కంటీశుని ఆలయం: శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి, జూన్ 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామ స్మరణతో పునీతమైంది. అంతేకాకశనివారం కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబుచేసారు. శనీశ్వరుని విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.

తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమేజనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం.

## ఉద్యోగ విరమణ చేసిన రైల్వే కార్మికులకు బకాయిల చెల్లింపు




ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను చెల్లిస్తున్న సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 3 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఈ ఏడాది మే మాసంలో సాధారణ/అసాధారణ కారణాల ద్వారా ఉద్యోగ విరమణ పొందిన వారిఇక సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్, రూ.30.95 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించారు. డిఆర్‌ఎం కె.వెంకట రమణారెడ్డి, ఎడిఆర్‌ఎంలు సూర్య నారాయణ, సుధాకర్‌ల ఆదేశాల మేరకు సీనియర్ డిపిఒ చౌహాన్, సీనియర్ డిఎఫ్‌ఎం కుందా ప్రదీప్ బాబుల స్వీయ పర్యవేక్షణలో పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది బకాయిల చెల్లింపు ప్రక్రియను కేవలం రెండే రెండు రోజుల కాల వ్యవధిలో పూర్తిగావించి శనివారం స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో అడంబరంగా జరిగిన కార్యక్రమంలో మేమాసంలో ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని పర్సనల్ బ్రాంచి ఘనంగా నిర్వహించింది.

ఈ సందర్భంగా సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్ మాట్లాడుతూ.. ప్రతి రైల్వే ఓద్యగి ఏదో ఒక రోజు తన సర్వీసును పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ గావించాల్సిందే అని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంలో తాము సర్వీసులో రేయింబవళ్లూ కష్టపడి అహర్నిశలు శ్రమించి సంపాదించు కున్న తమ స్వార్జిత కష్టఫలాన్ని అత్యాశకు పోకుండా, కేంద్ర ప్రభుత్వ బా ్యంకులలో భద్రపరుచుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలో మే మాసంలో సాధారణ ఉద్యోగ విరమణ గావించిన 58 మంది రైల్వే సిబ్బందికి రూ.27కోట్ల, 42 లక్షల, 67 వేల, 997లను, అలాగే అసాధారణ పద్దతుల ద్వారా ఉద్యోగ విరమణ గావించిన మరో 10 మందికి సంబంధించి మరో రూ.03 కోట్ల, 53 లక్షల, 14వేల, 582లను కలిపి మొత్తం 68 మందికి రూ.30 కోట్ల, 95 లక్షల, 82 వేల, 579 రూపాయల బకాయిలను చెల్లించారు. అలాగే ఉద్యోగ విరమణ అనంతరం రైల్వే శాఖ రిటైర్ అయిన వారికి క ల్పిస్తున్న సౌకర్యాలను, సదుపాయాలకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రత్యేక కిట్లను, మెమెంటో జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డిపిఒ సెల్వకుమార్, ఏపిఒ జి.వలీ, ఎడిఎఫ్‌ఎం రవికుమార్, పర్సనల్ అకౌంట్స్ విభాగాలకు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల
### నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని త్రిపుల్ ఐటీల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ శనివారం విడుదల చేసారు.విశ్వవిద్యాలయం చాన్సలర్ ఆచార్య కేసీరెడ్డి జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు త్రిపుల్ ఐటీల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 4 నుంచి ప్రారంభమవుతుంది. అప్లికేషన్ల స్వీకరణకు ఆఖరు తేది ఈ నెల 26వ తేదిగా నిర్ణయించారు.5వ తేది నుంచి 7వతేది వరకు వివిధ కేటగిరిలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలిస్తారు. ఎక్స్‌సర్వీస్‌మెన్, స్పోర్ట్సు, దివ్యాంగులు,బారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎన్‌సీసీ కేటగిరిల పరిధిలో విద్యార్దులను ప్రవేశాలకు ఎంపిక చేస్తారు.తాత్కాలిక ఫలితాలను జూలై13వ తేదిన ప్రకటిస్తారు.నూజీవీడు త్రిపుల్ ఐటీలో జూలై21,22 తేదీలల్లో, ఆర్కేవ్యాలీ (ఇడుపుల పాయ)లో జూలై 21,23 తేదీల్లో, ఒంగోలులో జూలై 24,25 తేదీల్లో ప్రాంగణంలో జూలై 24,25 తేదీల్లో ఇడుపులపాయ,శ్రీకాకుళం ప్రాంగణంలో జూలై 24,25 తేదీల్లో ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతులు ఆయా త్రిపుల్ ఐటీల్లో ప్రారంభమవుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివిన విద్యార్దులకు 4శాతం డిప్రివేషన్ స్కోర్‌ను జోడించి మెరిట్ ఆధారంగా విద్యార్దులను ఎంపిక చేస్తామని వివరించారు.

ఒక్కో క్యాంపస్‌లో ఉన్న 1000సీట్లుకు అదనంగా ఈడబ్ల్యుఎస్ కోటాలో మరో 100 సీట్లును భర్తీ చేస్తామన్నారు.నాలుగు క్యాంపస్‌ల్లో కలిపి 4,400ల సీట్లు భర్తీ చేస్తామని,ఇందులో 85శాతం సీట్లు ఎపి అభ్యర్దులకు,15శాతం సీట్లు తెలంగాణా, ఎపి విద్యార్దులకు ఓపెన్ మెరిట్ కింద కేటాయిస్తారు,వీటికి అదనంగా ఇతర రాష్ట్రాల విద్యార్దులకు 5శాతం సూపర్ న్యూమరరీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.ఈ కోటాలో చేరే వారు ఏడాదికి రూ.1.50లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.

## 62 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
### మూడు కేసుల్లో ఐదుగురు అరెస్టు



**రాజంపేట, జూన్ 3 ప్రభాతవార్త :** కడప జిల్లా సిద్దవటం, రాజంపేట, తంబళ్లపల్లి ప్రాంతాల్లో జరిగిన మూడు సంఘటనల్లోల 62 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు, 5గురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీలు మురళీధర్, చెంచురాజు ఆధ్వర్యంలో మూడు బృందాలు శుక్రవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్.ఐ. కృపానంద టీమ్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ మౌనికతో కలిపి సిద్దవటం రేంజ్, ముత్తుకూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం 4 గంటల సమయంలో దబ్బకోన ఫారెస్టు ఏరియా చేరుకునే సరికి కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళ్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టగా దుంగలను పడేసి చీకట్లో పారిపోయారు. అయితే 5గురిని పట్టుకోగలిగారు. పట్టుబడిన వారిని నెల్లూరు జిల్లా మర్రిపాడుకు చెందిన చిల్పం సాంబయ (44), యడమకంటి రమణయ్య (53) కడప జిల్లా కుంటగిరికి చెందిన ముద్దా నరసింహులు (46), ఖాజీపేటకు చెందిన నక్కా వెంకటేష్ (62), బందేవేల్ టౌన్‌కు చెందిన వనం చెన్నయ్య (70)లను అరెస్టు చేశారు. వీరి నుంచి 753 కిలోల బరువు గత 26 ఎర్రచందనందుంగలు, ఒకమోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ కె.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట తుమ్మలబైలు సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. కరుకుపేరు ప్రాంతం వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళ్తూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుట్టుముట్టే లోపు దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 8 ఎర్రచందనం దుంగలు లభించాయి. మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్ పోరుమామిళ్ల మండలం, తంబళ్లపల్లి సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. నాగలకుంట్ల పోస్టు, రామేశ్వరం గ్రామంలో రాచకొండ రామయ్య ఇల్లు గ్రామం చివర ఉండటంతో అనుమానం వచ్చి అక్కడకు చేరుకున్నారు. టాస్క్‌ఫోర్సు సిబ్బందిని చూసిన రామయ్య అక్కడ నుంచి పారిపోయాడు.అతను ఇది వరకు ఫారెస్టు వాచర్‌గా పనిచేసి నట్లు తెలుసు కున్నారు.

ఇంట్లో సోదా చేయగా 28 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 62 ఎర్రచందనం దుంగల విలువ రూ.60లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ మూడు కేసులను తిరుపతి టాస్క్ పోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేయగా, సిఐ బాలకృష్ణ, ఎస్.ఐ. మోహన్‌నాయక్ విచా రిస్తున్నారు. ఈ ఆపరేషన్లలో పాల్గొన్న బృందా లకు డిఐజి సెంథిల్‌కుమార్ రివార్డులు ప్రకటించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 22 వరకు 21 రోజుల పాటు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఒక్కోశాఖకు ఒక రోజును కేటాయించారు. విద్యాశాఖకు జూన్ 20నవిద్యా దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. బడిబాటలో భాగంగానే దశాబ్ది ఉత్సవాలను కూడా కొనసాగించనున్నారు. జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించే కవి సమ్మేళనంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. జూన్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే తెలంగాణరన్‌లో విద్యార్థులు,ఉపాధ్యాయులు విద్యాశాఖ కార్యక్రమాలకు సంబంధించిన ప్లకార్డ్స్‌ను ప్రదర్శించాలి.



జూన్ 13న నిర్వహించే మహిళా సదస్సులో మహిళా ఉపాధ్యాయులు పాల్గొనాలి. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని పేర్కొన్నారు. జూన్ 18న నిర్వహించే తెలంగాణ మంచినీళ్ల పండుగలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫిల్టర్ బెడ్స్, వాటరన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనాలి. జూన్ 19న నిర్వహించే తెలంగాణ హరితోత్సవంలో అన్నిపాఠశాలల్లో మొక్కలు నాటాలి. జూన్ 20న తెలంగాణ దినోత్సవం నిర్వహించాలి. 22న అమరుల సంస్మరణలో భాగంగా పాఠశాల ప్రార్థనా సమయంలో అమరుల స్మృతిలో 2నిమిషాలు మౌనం పాటించి.. వారి త్యాగాలను ప్రస్తుతించాలని పేర్కొంటూ మార్గదర్శకాలను జారీ చేశారు.

# సమస్యలతో ప్రారంభమైన విద్యా సంవత్సరం

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం అయింది. అయితే 10వ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం వేసవి సెలవులు కొనసాగుతున్నాయి. కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం నిన్నటి నుంచి బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ నెల 9 వరకు బడిబాట కార్యక్రమం కొనసాగనుంది. ఆ తరువాత 10వ తేది రెండో శనివారం, 11 ఆదివారం సెలవులు. జూన్ 12 నుంచి పాఠశాలలు కూడా పునః ప్రారంభం కానున్నాయి. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు సమస్యలతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాల్సి వస్తుంది. జూన్ 1నుంచి ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేకుండానే కాలేజీలు ప్రారంభించారు. ఇక ఈఏడాది జూన్ 1 నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులు ప్రారంభిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ ముందే ప్రకటించారు. అది సాధ్యం కాదని తెలిసి కూడా జూన్ 1 నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులు ప్రారంభిస్తామని అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మే 31 వరకు రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు కొనసాగాయి. 31 వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు సెలవులు ఉంటే.. అడ్మిషన్లు ఎవరు చేస్తారు,అడ్మిషన్ కావడానికి కాలేజీకి ఎవరు వస్తారు, కాలేజీలు ఓపెన్ చేసి అందులో అడ్మిషన్లు ఇవ్వడానికి సిబ్బంది ఉంటే అడ్మిషన్లు తీసుకోవడానికి విద్యార్థులు వస్తారు. కానీ కాలేజీలకు మే 31 వరకు సెలవులు ఇచ్చి.. జూన్ 1 నుంచి క్లాసులు ప్రారంభిస్తామంటే ఎలా సాధ్యం అవుతుంది. ఇప్పటి వరకు దాదాపు 20 రోజులపాటు రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాలు తమ కాలేజీల్లో అడ్మిషన్లు చేసుకున్నాయి మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను సైతం జూన్ 1 నుంచి చాలా చోట్ల ప్రారంభించాయి. కానీ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాత్రం మొదటి సంవత్సరం విద్యార్థులకే కాదు. పాఠ్యపుస్తకాలు లేకపోవడంతో కాలేజీకి వచ్చిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. గత ఏడాది వరకు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా కొనసాగిన వారు ఈ ఏడాది మే నెలలో రెగ్యులరైజ్ అయ్యారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 4200 మంది జూనియర్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి లెక్చరర్లు విద్యార్థులు కాలేజీకి వచ్చి ఖాళీగానే కూర్చుంటున్న పరిస్థితి నెలకొంది. అయితే ఈ ఏడాది ఇంటర్మీడియట్



విద్యార్థులకు ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాల ముద్రణ కొద్ది రోజుల క్రితమే ప్రారంభమైంది.ప్రింటింగ్ పూర్తయి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు చేరడానికి కనీసం నెల రోజులపైనే పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.పుస్తకాల ప్రింటింగ్ నెలాఖరువరకు పూర్తయితే జులై మొదటి, రెండోవారం వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తి స్థాయిలో అందే అవకాశం ఉంటుంది. ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు, సేల్ బుక్స్ కూడా ప్రింటింగ్ పూర్తి కావల్సి ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలతో పాటు ఎయిడెడ్ కాలేజీల్లో చదివే విద్యార్థులు సుమారు 1.80 లక్షల నుంచి 2 లక్షల వరకు ఉంటారు. వారికి ప్రతి ఒక్కరికీ 5 పుస్తకాల చొప్పున పాఠ్యపుస్తకాలను ఇవ్వాల్సి ఉంటుంది. ఇవి కాకుండా మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు కూడా ఉచితంగానే ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంటుంది. అంటే సుమారు 13 లక్షల పుస్తకాలు అవసరం ఉంటాయి. అలాగే సేల్ కంపోనెట్ బుక్స్ కూడా ప్రింటింగ్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో కలిసి సుమారు 6.50 లక్షల నుంచి 7లక్షల వరకు ఉంటారు. వారికి 30 లక్షల నుంచి 35లక్షల వరకు పుస్తకాలు అవసరంఅవుతాయి. ఇవన్నీ సేల్ కంపోనెంట్‌గా ప్రింటింగ్ చేస్తారు.ఇక రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 80 శాతం జూనియర్ కాలేజీల్లో బెల్ కొట్టేవారు లేరు.ఊడ్చేవారు లేరు. పారిశుధ్య సిబ్బంది లేరు.పర్మినెంట్ వాచ్‌మెన్‌లు లేరు. చాలా కాలేజీల్లో పూర్తిస్థాయి కనీస సౌకర్యాలు లేవు. ఇన్ని సమస్యలతో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు తమ 2023-24 విద్యా సంవత్సరాన్ని ప్రారంభించబోతున్నారు. రాష్ట్రంలో 1650 గెస్ట్ ఫ్యాకల్టీని ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేస్తున్నట్టు ప్రభుత్వం గానీ, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ గానీ ఉత్తర్వులు ఇవ్వలేదు. గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం జరగకపోతే కొన్ని సబ్జెక్టులకు లెక్చరర్లు ఉండని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ సుమారు 15వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల రేషనలైజేషన్ జరిగిన తరువాత ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి అప్పుడు ఉపాధ్యాయుల ఖాళీలను స్పష్టంగా తెలుసుకొని భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే పాఠశాలల రేషనలైజేషన్ ఎప్పటిలోగా పూర్తవుతుందో తెలియదు.గతంలో ఉపాధ్యాయుల కొరతమూలంగా విద్యా వాలంటీర్లను సుమారు రాష్ట్రవ్యాప్తంగా 15 వేలమంది ఉపాధ్యాయులు విద్యావలంటీర్లుగా కొనసాగారు. కానీ కరోనా వచ్చి 2020 నుంచి విద్యా వలంటీర్లను కూడా తీసుకోవడం లేదు.ఇక పాఠశాలల్లో పరిస్థితులు అయితే చెప్పనవసరంలేదు. 70 నుంచి 80 శాతం పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరాలి. అంటే ఎలా చేరుతారని విద్యార్థి సంఘాలు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.రాష్ట్రంలోనిప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పిస్తూ,మరమ్మత్తులు చేసి ప్రైవేటు స్కూల్స్‌కి ధీటుగా చేయడానికి మన ఊరు- మన బడి,మన బస్తీ- మన బడి పేరుతోపథకంప్రారంభించారు. మొదటి విడతలో సుమారు9213 స్కూల్స్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించారు. వాటిలో ఇప్పటి వరకు 40శాతం పాఠశాలల్లోనే పనులు పూర్తయ్యాయి. వాటిలో కూడా అన్నింటిని ఇంకా ప్రారంభించలేదు.తెలంగాణరాష్ట్రంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 3 నుంచి 17 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాలవిద్య జారీచేసింది. జూన్ 3 నుంచి 9 వరకు ప్రతి రోజు ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు ఇంటింటికి ఉపాధ్యాయులు వెళ్లాల్సి ఉంటుంది.గ్రామంలోనిప్రతి ఇంటికి వెళ్లి బడిఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారు. వారిలో బడిబయట ఎంతమంది ఉన్నారు. తదితర విషయాలను తెలుసుకోవాల్సి ఉంటుంది. బడిఈడూఉన్న పిల్లలను 1వ తరగతిలోచేర్చాలి. అలాగే అంగన్‌వాడీలో ఉన్న వారిలో1వ తరగతిలో చేర్చడానికి అవకాశం ఉన్నపిల్లలను కూడా స్కూల్‌లో చేర్పించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.ఇక 10వ తేది రెండవ శనివారం,11 ఆదివారం కావడంతో రెండు రోజులు సెలవులుంటాయి. జూన్12నుంచి రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.జూన్ 12న మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని అమలుచేయాలి. జూన్ 13న ఫౌండేషన్‌లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్) తొలిమెట్టును అమలుచేయాలి.జూన్ 14న సామూహిక అక్షరాభ్యసనం చేయించాలి.జూన్ 15న ప్రత్యేక అవసరాలున్న పిల్లలను బడిలో చేర్పించాలి.జూన్16న ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ప్రాధాన్యతపై అవగాహనను కల్పించాలి. జూన్ 17న బాలిక విద్య ప్రాముఖ్యతను అలాగే కేరీర్‌కు సంబంధించిన దిశానిర్దేశనం చేయాలని బడిబాటకు సంబంధించిన మార్గ దర్శకాలను జారీ చేశారు.ప్రతి ఏడాది బడిబాట కార్యక్రమంలో సుమారు లక్ష నుంచి 1.70లక్షలమంది విద్యార్థులు 1వ తరగతిలో చేరుతున్నారు.రెండు,మూడునెలలు గడిచిన తరువాత వారిలో సుమారు 20వేలనుంచి30వేలవిద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వదిలిపెట్టి ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారు. దీంతో ప్రతి ఏడాది బడిబాటఅనంతరం సుమారు1.50లక్షల నుంచి 1.60 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వపాఠశాలల్లో చేరుతున్నారు.●

# కలిసినట్లేనా?

రాజస్థాన్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలు దగ్గరకొస్తున్న రాజస్థాన్‌లో వ్యూహాలు మారుతున్నాయి. కర్ణాటక తినిపించిన 'స్వీటు' రాజస్థాన్‌లో చేదెక్కకూడదనే భావన కాంగ్రెస్ అధిష్ఠానంలో బాగా కనిపిస్తోంది. అటు బిజెపిలోను అదే పరిస్థితి. జారిపోయిన కర్ణాటకను రాజస్థాన్ రూపంలో తిరిగి చేజిక్కించుకుంటే 'నంబర్' మారకుండా ఉంటుందనేది బిజెపి అభిప్రాయంగా వినిపిస్తోంది. కానీ రెండు పార్టీలలోను 'వర్గపోరు' అధికంగా ఉండడంతో, ఎవరు ముందుకు వెళ్తారన్నది ప్రస్తుతం మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య కొన్ని నెలలుగా పెరిగిపోయిన విభేదాలను చూస్తే ఆపార్టీ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే అనిపిస్తుంది. అయితే అందరి అంచనాలను తారుమారు చేస్తూ వారిద్దరు చేతులు కలిపినట్లు గత వారం వచ్చిన వార్తలు బిజెపిని దిగ్భ్రాంతికి గురిచేశాయి. నిజానికి వారిద్దరు ఒక ఒరలో ఇమడని రెండు కత్తులే. పార్టీలో ఆధిపత్యం కోసం ఇద్దరూ యధాశక్తి ప్రయత్నిస్తున్నవారే. ఇద్దరూ కాంగ్రెస్ అధిష్ఠానానికి దగ్గరి వారు కావడంతో, వారిని సముదాయించడం చాలా కష్టమవుతున్నదని అగ్రనాయకత్వం భావిస్తోంది. కర్ణాటకలో సిద్దరామయ్య, శివకుమార్ మధ్య సయోధ్యకు ప్రయత్నించి సఫలీకృతుడైన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అదే ప్రయోగం రాజస్థాన్‌లో కూడా చేయడానికి ప్రయత్నించి దాదాపు సఫలీకృతుడైనట్లే కనిపిస్తోంది. గెహ్లాట్, పైలట్ గతవారం ఖర్గేతో భేటీ అయిన తరువాత ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కలిసి పనిచేస్తామంటూ చేతులు కలపడం తొలుత అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తినా, తర్వాత అందరి ఆనందానికి కారణమైంది. గత సోమవారం (29,మే) గెహ్లాట్, పైలట్ విడివిడిగా ఖర్గేనివాసానికి వచ్చి, కలిసి బయటకు రావడంతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ గెలుపు ఇక సునాయాసమే అని పార్టీ వర్గాల్లో అనిపించింది. అయితే 'సయోధ్య'కు దారితీసిన అంశాలేమిటనే విషయంపై ఇంకా స్పష్టత రావలసి ఉంది. గెహ్లాట్‌పై యుద్ధం ప్రకటించిన పైలట్‌ను శాంతింప చేయడానికి కాంగ్రెస్ ఇప్పటికి నాలుగుసార్లు గట్టి ప్రయత్నాలే చేసింది. ఇంతకుముందు చేసిన మూడు ప్రయత్నాలు విఫలం కాగా, పైలట్ మరింత విజృంభించడానికి కారణమయ్యాయి. దీక్షలు జరపడం, అల్టిమేటమ్‌లు జారీ చేయడం వరకు వెళ్లింది. గెహ్లాట్‌ను అధికారం నుంచి తొలగించి, ఆ కుర్చీ తాను ఆక్రమించాలన్నది పైలట్ వ్యూహం. కానీ కాంగ్రెస్‌కు అత్యంత విధేయుడైన గెహ్లాట్‌ను దూరం చేసుకోవడం అధిష్ఠానానికి ఇష్టం లేకపోవడంతో పైలట్ ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. వారిద్దరు పార్టీని చెరో పక్కకు లాగుతూంటే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన అధిష్ఠానం వారి మధ్య సయోధ్య కుదిర్చే బాధ్యతను కూడా ఖర్గేకే అప్పగించింది.



సచిన్ పైలట్

మూడు ప్రధాన డిమాండ్లపై నెలాఖరులోగా చర్యలు తీసుకొనకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతానని పైలట్ చేసిన హెచ్చరిక అధిష్ఠానంలో కదలిక తెచ్చిందనవచ్చు. రాహుల్‌గాంధీ కూడా పైలట్‌కు నచ్చజెప్పడంతో ఆయన కొంత మెత్తబడినట్లు కనిపిస్తుంది. ఏదిఏమైనా వారిద్దరు దూసిన కత్తులను పక్కనపెట్టి, ఒకే ఒరలోకి చేరడం హర్షించవలసిన అంశం.అయితే ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడగలవా? అన్నది ఆ తర్వాత అందరిలోను కలుగుతున్న సందేహం. ఎన్నికలలో కీలక పాత్రను అధిష్ఠానం తన నాయకునికి ఇవ్వడానికి అంగీకరించిందనీ, పార్టీ అధ్యక్షత లేదా ప్రచార కమిటీ చీఫ్ బాధ్యత ఇస్తుందనీ పైలట్ అభిమానులు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల తర్వాత కూడా మళ్లీ సిఎం తమ నాయకుడేనంటూ గెహ్లాట్ అభిమానులు చెబుతున్నారు. కానీ ముఖ్యమంత్రి పదవి ఆశిస్తున్న పైలట్, ఎన్నికల తర్వాత జరిగే పరిణామాలు చూడండంటూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. గెహ్లాట్ మాత్రం ఎటువంటి స్పందన లేకుండా నిశ్శబ్దంగానే ఉన్నారు. దీనిని బట్టి చూస్తే గెహ్లాట్ కంటె పైలట్‌కే ఎక్కువ హామీలు లభించి ఉంటాయనే అభిప్రాయం వినిపిస్తోంది.బిజెపిహయాంలో వసుంధరా రాజెపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని పైలట్ ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే గెహ్లాట్ వసుంధర విషయంలో తక్షణ చర్యలు తీసుకొనకుండా కాలయాపన చేయడం వివాదాన్ని మరింత పెంచింది. స్వర్గీయ రాజేష్ పైలట్ తనయుడుగా రాహుల్‌గాంధీతో చాలా సన్నిహితంగా ఉంటున్న సచిన్ పైలట్ పార్టీపగ్గాలు తన చేతుల్లోకి తీసుకోవాలని చాలాకాలం నుండే ప్రయత్నిస్తున్నారు. కానీ ఇందిరాగాంధీ హయాం నుంచి పార్టీకి అత్యంత విధేయుడుగా ఉన్న గెహ్లాట్‌ను దాటి ముందుకు వెళ్లడం పైలట్‌కు సాధ్యంకాకపోవడంతో వారిద్దరి మధ్య విభేదాలకు అదే ప్రధాన కారణమవుతోంది.ఖర్గే, రాహుల్ తాజాగా చేసిన రాజీ ప్రయత్నం వల్ల సయోధ్య తాత్కాలికంగా కుదిరినా, తరువాత మళ్లీ బలప్రదర్శనకు దారి తీయవచ్చనే అనుమానం కూడా అందరిలో కలుగుతోంది. కర్ణాటక తరహా ఫలితం కాంగ్రెస్‌కు రావాలంటే వారిద్దరు కలిసి పనిచేయడం ఒక్కటే మార్గం. పైలట్‌పై బిజెపి వల విసురుతున్నదనే అనుమానం కూడా కొందరిలో ఉంది.తాజా రాజీ ప్రకారం వారిద్దరు చేతులు కలిపి పనిచేస్తే సరే, లేకుంటే దానివల్ల బిజెపి లాభపడుతుంది. అందువల్ల గెహ్లాట్, పైలట్ కలిపిన చేతులు విడిపోకుండా ఉండడానికి పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకొంటుందో చూడాలి. ఇక మూడు, నాలుగు నెలల్లో ఎన్నికల పర్వం ఉన్నది గనుక, పైలట్ జారిపోకుండా ఉండేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తుంది. ముందు ముందు ఇంకెన్ని పరిణామాలు జరుగుతాయో చూడాలి. ●

# కోర్టు మెట్లెక్కిన యువరాజు

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్ రాజవంశం చరిత్రలో మొదటి సారిగా ఒక రాకుమారుడు అందులోనూ రాజరిక జీవితాన్ని త్యజించి ప్రవాస జీవితం గడుపుతున్న రాకుమారుడు మొదటిసారి పరువు నష్టం కేసులో సాక్ష్యం ఇస్తున్నాడు. ఇందుకోసం ఆయన ఈ వారంలోనే లండన్ కోర్టుకు హాజరై సాక్ష్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రిన్స్ హ్యారీ రాజరిక హోదాను వదులుకుని తన భార్య మేఘన్ మర్కెల్‌తో కలిసి అమెరికాలో నివసిస్తున్న సంగతి తెలిసిందే. లండన్‌లోప్రముఖంగా ఉన్న దినపత్రిక గ్రూప్ మిర్రర్‌గ్రూప్ న్యూస్‌పేపర్స్ (ఎంజిఎన్) ఆధ్వర్యంలో డైలీ మిర్రర్ అన్న పత్రిక వెలువడుతున్న సంగతి తెలిసిందే. మరో రెండు పత్రికలు సండే మిర్రర్, సండే పీపుల్ అన్న పత్రికలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. రాయల్ కుటుంబంనుంచి కోర్టులో సాక్ష్యం చెపుతున్న సందర్భాలు గతంలో రెండుసార్లు మాత్రమే జరిగాయి. అయితే ఆ కేసులు రాజు కాక ముందు జరిగాయి. 1870లో ఆనాడు ఎడ్వర్డ్7 ఒక విడాకుల కేసుకు సంబంధించి సాక్ష్యం ఇచ్చారు. ఆ తర్వాత మరో 20 ఏళ్లకు కార్డ్‌గేమ్‌పై దాఖలుచేసిన కేసులో కూడా ఎడ్వర్డ్ సాక్ష్యంచెప్పారు. అయితే ఈ రెండూ కూడా ఆయన రాజుకాకముందే జరగడంతో అవి అంతగా ప్రాచుర్యానికి నోచుకోలేదు. ఇపుడు ప్రిన్స్ హ్యారీ 130ఏళ్ల రాజరికవ్యవస్థలో మొదటి వ్యక్తిగా ఆయన లండన్ కోర్టులో సాక్షిగా హాజరవుతున్నారు. ప్రిన్స్ హ్యారీతోపాటు మరో వందమంది ప్రముఖులు మిర్రర్‌గ్రూప్ దినపత్రికలపై పరువునష్టం కేసును దాఖలు చేసారు. తన భార్యకోసం రెండేళ్ల క్రితమే రాజ కుటుంబం నుంచి విడిపోయిన ప్రిన్స్ హ్యారీ ప్రస్తుతం అమెరికాలోనే నివసిస్తున్నారు. బ్రిటన్‌లో జరిగిన తండ్రి పట్టాభిషేకానికి కూడా హ్యారీ ఒక్కరే హాజరయ్యారు. ఆ వేడుకలో ఒక సాధారణ అతిథిలా వెనుక వరుసలో ఆయనకు సీటును కేటాయించినా హ్యారీ అదేమీ పట్టించుకోకుండా హాజరై అదే వరుసలో కూర్చున్నారు. రాజకుటుంబం నుంచి విడిపోయిన తర్వాత తన భార్యకు అంతఃపురంలో ఎదురైన చేదు అనుభవాలను ప్రముఖ ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లో భాగాలుగా విడుదలచేసారు. రాజకుటుంబంలో హ్యారీకి ఇతర కుటుంబీకులమధ్య ఈ సిరీస్ మరింత చిచ్చురేపింది. రాజకుటుంబంలోని తనకంటే సీనియర్లపై ఇపుడు తనపై తప్పుడు కథనాలు ప్రచురించి తన ప్రతిష్ఠకు భంగం కలిగించారని బ్రిటన్‌పత్రిక గ్రూప్‌పై ప్రిన్స్ హ్యారీ దావావేసారు.వచ్చేవారం లండన్ హైకోర్టులో విచారణకు రానున్నది. చాలాకాలంగా కోర్టు వివాదాలను నివారించుకోవాలని రాజకుటుంబంభావిస్తున్నా హ్యారీ, మెఘన్ మార్కెల్‌ల అంతఃపుర కాలం నాటి స్థితిగతులనుసైతం రాబట్టేందుకు మొత్తం ఫోన్లసైతం హ్యాకింగ్‌కు పాల్పడ్డారన్న వివాదాలు వెల్లువెత్తాయి. ప్రిన్స్ హ్యారీతోపాటు సుమారు 100 మందికిపైగా ప్రముఖ రంగాలకు చెందిన వ్యక్తుల వ్యక్తిగత జీవిత అంశాలకు సంబంధించి పత్రికలు విశేషకథనాలు,



ప్రిన్స్ హ్యారీ

పరిశోధనాత్మక కథనాలుగా ప్రచురించడం వల్ల వారి పరువుకు, ప్రపంచంలో ఉన్నవారి ప్రతిష్ఠకు భంగం కలుగుతున్నదన్న భావన వారిలో కలవరంకలిగిస్తోంది. అంతేకాకుండా ఆ కుటుంబాలు గడచిన కొంతకాలంగా ప్రముఖ దినపత్రికలు చేస్తున్న నిర్వాకంపై ఆరా తీయడం పతాకశీర్షికల్లో కథనాలను ప్రచురించడంపై ఎంతో మానసిక వ్యాకులత చెందుతున్నాయి. వీటిని ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టాలన్న లక్ష్యం చిరకాలంగాచర్చ సాగుతోంది.ఇపుడు ప్రిన్స్ హ్యారీ దాఖలు చేసినపరువు నష్టం కేసుతో ఈప్రముఖ కుటుంబాలన్నీ కూడా వెలుగులోకి వచ్చాయి. వారుసైతం ఎంజిఎన్‌గ్రూప్‌పై పరువు నష్టం కేసులు దాఖలుచేసారు. డైలీ మిర్రర్ జర్నలిస్టులు వారి ప్రైవేటు పరిశోధకులు క్షేత్రస్థాయిలో తమ ఫోన్ల హ్యాకింగ్‌కు పాల్పడ్డారని, యువరాజు ప్రిన్స్ హ్యారీతో సహాఇతర ప్రముఖుల సమాచారం రాబట్టేందుకు శతవిధాలా ప్రయత్నించారని ఆరోపణలున్నాయి.సీనియర్ ఎడిటర్లు, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్లు వంటి ఉన్నతస్థాయి వారి ఆమోదంతోనే ఇది జరిగిందని కేసు దాఖలు చేసిన ప్రముఖుల తరపు న్యాయవాది డేవిడ్‌షెర్బోర్న్ సైతంవాదిస్తున్నారు. ఈ ఆరోపణలను యధావిధిగా మిర్రర్‌గ్రూప్ తోసిపుచ్చింది. ఈ హ్యాకింగ్ గురించితెలిసినవారిలో మాజీఎడిటర్‌పియర్స్ మోర్గాన్ ఒకరనిప్రిన్స్ హ్యారీ బయోగ్రఫీ రాసిన జర్నలిస్టుకూడా కోర్టుకు వివరించాడు.యువరాజు హ్యారీతోపాటు ఆయనభార్య మేఘన్ మర్కెల్‌ను బహిరంగంగా విమర్శించారని,ఇతరుల ప్రైవేటు జీవితం బహిర్గతంచేసేహక్కు వీరికి ఎవరిచ్చారని ఆయనవాదించారు. అప్పటివరకూ పియర్స్ మోర్గాన్ లాంటిదేమీ లేదని చెపుతూవచ్చారు. యువరాజుమాత్రం మోర్గాన్ తన కుటుంబగోప్యతను అతిక్రమించి మేఘన్‌పై బహిరంగ వ్యాఖ్యలుచేసాడని ఆరోపించారు.ప్రపంచవ్యాప్తంగా ఈ పరువునష్టంకేసు ఇపుడు సంచలనంగాను, విస్తృత చర్చనీయాంశంగాను మారింది. సాక్షాత్తూ రాజకుటుంబానికి చెందినవ్యక్తి నేరుగా కోర్టులో పరువునష్టం కేసు దాఖలుచేయడం వాటివివరాలపై ఆరాతీసేందుకువిదేశీ జర్నలిస్టులుసైతం ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రిన్స్ హ్యారీ కుటుంబం వారిసహాయకులు తమసొంత కీర్తిని కాపాడుకోవడానికిగానీ లేదా పెంచుకోడానికిగానీ ప్రతికూల కథనాలను లీక్‌చేసారని, కొన్నింటిని లీక్ చేసేందుకు సహకరించారని రాజకుటుంబీకుల పనేనని ఎంజిఎన్ చెపుతూ వచ్చింది. ఈ కేసులో ప్రిన్స్ హ్యారీ లండన్ హైకోర్టుకు హాజరుకావడం ఈ సంవత్సరం రెండోసారి. గత మార్చిలో గాయకుడు ఎల్టన్‌జాన్ ఇతరులు దాఖలుచేసిన కేసులో ఆనాడుసాక్ష్యం చెప్పేందుకు కూడా హ్యారీ ఒకపర్యాయం వచ్చారు. ఏది ఏమైనా 130 సంవత్సరాల రాజకుటుంబ చరిత్రలో అరుదైన ఘట్టాన్ని ప్రిన్స్ హ్యారీ ఆవిష్కరించారు.ఇపుడు ఈ పరువునష్టం కేసు ఎన్ని మలుపులు తిరుగుతుందో, రాజకుటుంబంలో ఎంతమందిని కోర్టుకు లాగుతుందోనన్న కలవరపాటు కూడా కనిపిస్తోంది. ●

# పోడు రైతులకు జీవించే హక్కులేదా?

**డాక్టర్ నీలం సంపత్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భాలను పురస్కరించుకొని పోడు రైతులకు హక్కుల పత్రాల పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం చేసిన ఒక్రపకటన పోడు సేద్యం చేస్తున్న గొత్తికోయలు తెలంగాణ బిడ్డలుకాదు. వారు పొరుగు రాష్ట్రం వారే. వారు వారి స్వరాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కి తిరిగి వెళ్లాల్సిందే. వారికిపోడు హక్కుల పత్రాలు ఇచ్చే ప్రసక్తే లేదనే ఈ ప్రకటన సారాంశాన్ని పరిశీలించినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో పొందుపరిచిన జీవించే హక్కు గొత్తికోయలకు వర్తించదేమోనన్న సందేహాలు తలెత్తుతున్నాయని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. ఓ రెండు దశాబ్దాల క్రితం పొరుగునే ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు, సల్వాజుడుం దళాల మధ్య జరిగిన అంతర్యుద్ధంలో అనేకమంది అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయిన వైనాన్ని కళ్లారా చూసిన తర్వాత ఆ భయానక పరిస్థితుల్లో అక్కడ బతకడం అసాధ్యమనే నిశ్చితాభిప్రాయానికి వచ్చిన తర్వాత ప్రాణాలను అరచేత పట్టుకొని బతుకు జీవుడా అంటూ వారి స్వరాష్ట్రాన్ని వదలి గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని ఆనాటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రాల సరిహద్దుల్లోని ఏజెన్సీ అడవుల బాట పట్టిన అభాగ్యులే ఈ గొత్తికోయలు. నిజానికి వీరంతా బస్తర్ ప్రాంతంలోని మరియా తెగకు చెందిన గోండు బిడ్డలే. పదహారణాల భారతీయులే. కాందిశీకులు కానేకాదు.తాము పుట్టి పెరిగిన రాష్ట్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల వల్ల క్షీణించిన శాంతి భద్రతల నేపథ్యంలో బతుకు భారమై పుట్టెడుదుఃఖంతో ఊరికి దూరంగా వెళ్లాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత కక్షలూ, కార్పణ్యాలూ, స్వార్థం, దోపిడీతో కూడిన జనావాసాల కన్నా స్వాభావికంగా తమ ఆకలిని తీర్చుకోవడానికి తప్ప మరెట్టి పరిస్థితులలోనూ తోటి జీవులకు హాని తలపెట్టని క్రూరమృగాలకు నెలవైన కీకారణ్యాలే మేలనుకున్నారేమో. అందుకే బతుకు మీద ఆశతో అడవినే తమకు ఆదరువుగా భావించారు. అందుకే మనుషుల ఆనవాళ్లు సైతం కనపడని కీకారణ్యాలే తమ ఆవాసాలుగా మార్చుకొని తేనె,బంక, ఇప్పపువ్వు, జీలుగు, కల్లు, చీపురు నార, చాపనార, ఆయుర్వేద బెరడు లాంటి అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనాన్ని ప్రారంభించారు. అటవీ ఉత్పత్తులు వారి ఆకలిని తీర్చలేని సందర్భాల్లో మాత్రం అడవి మధ్యలో ఉండే ఖాళీ ప్రదేశాల్లో అడవి విధ్వంసానికి పాల్పడకుండా జొన్నలు, రాగులు, కొర్రలు, సజ్జల్లాంటి తృణధాన్యాలను పండిస్తూ బతుకువెళ్లదీయడం ప్రారంభించారు. ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు నేటి తెలంగాణయే కాదు భారత యూనియన్‌లోని అన్ని రాష్ట్రాలకు వర్తించే ఈ చట్టం 2005 కన్నా ముందు ఏజెన్సీ అడవుల్లో పోడు సేద్యం చేస్తున్న వారంతా గిరిజనులేనని, కాట్టి వారందరికీ పోడుహక్కుల పత్రాలు పొందే అర్హత ఉంటుందని తేల్చి చెప్పింది. తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ లెక్కల ప్రకారం ఈరోజు రాష్ట్రంలో 1272 గొత్తికోయల ఆవాసాలున్నాయి. అందులో నుండి 329 ఆవాసాలను గ్రామాలుగా గుర్తించినట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. మొత్తం ఆవాసాల్లో 1,25,699 గొత్తి కోయలు నివాసముంటూ 83,711 ఎకరాల విస్తీర్ణంలో పోడు సేద్యం చేస్తున్నారని ప్రభుత్వ అంచనా. వీటిలో అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెంలో 304, మహబూబాబాద్‌లో 195, జయశంకర్ భూపాలపల్లి 140, నిర్మల్‌లో 111 ఆవాసాలు ఏర్పాటైన వైనాన్ని అటవీశాఖ అధికారులే ధృవీకరించడం గమనార్హం. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం కన్న ముందు రాష్ట్రంలోని వివిధ ఏజెన్సీఅటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గొత్తికోయలలో కొంత మందికి ఆధార్‌కార్డులతోపాటు, రేషన్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డులను కూడా జారీ చేసి ఈ దేశపౌరులుగా, రాష్ట్ర ఏజెన్సీ ప్రాంత ఓటర్లుగా వారిని గుర్తించిన వైనం బహిరంగ రహస్యమే. పీసా చట్టం ఎన్నికల్లోనూ పాల్గొనే అవకాశాన్ని పొందడంతోపాటు గ్రామసభల్లోనూ సభ్యులుగా చేరడం గమనార్హం. అయినప్పటికీ నేటివరకూ వారికి గిరిజనులుగా కుల ధృవీకరణ పత్రాలను జారీచేయకపోవడం వారి అభివృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిలేమికి నిదర్శనంగా భావించకతప్పదు. ఫలితంగా విద్య, వైద్యసదుపాయాలు లేక గొత్తికోయల జీవితాలు అడవుల్లో అడవి జంతువుల జీవితాల్లాగే కొనసాగుతున్న వైనం బాధాకరం. విల్లంబులూ, ఈటెలూ, బరిసెల లాంటి సాంప్రదాయ



ఆయుధాలతో కీకారణ్యాల్లో క్రూరమృగాల మధ్య జీవనాన్ని కొనసాగిస్తున్న వీరి జీవితాలను అధ్యయనం చేస్తున్న కొన్ని యన్.జి.ఓలు ప్రభుత్వేతర సంస్థలు గొత్తికోయల ఆవాసాలకు విద్య, వైద్యసదుపాయాలతోపాటు సోలార్ లైట్లను సమకూరుస్తుండడంతో గుడ్డిలోమెల్లగా భావించకతప్పదు. అయితే గొత్తికోయలలో కొంత మందిని తమ బినామీలుగా మార్చుకొని కొంతమంది రాజకీయ పెద్దలు అడవుల విధ్వంసానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఇటీవల ప్రచారంలోకి రావడం గమనార్హం. ఒక వేళ సదరు ఆరోపణలే నిజమైతే వాటినిగ్గుతేల్చే క్రమంలో ఆ నెక్సస్‌ని ఛేదించి విధ్వంసానికి పాల్పడుతున్న వారెవరో తేల్చి వారితోపాటు వారిని ప్రేరేపిస్తున్న సదరు రాజకీయ పెద్దలను గుర్తించి శిక్షించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఇవేవీ చేయకుండా గొత్తికోయలందరినీ ఒకే గాటనగట్టి వారిని అడవిని విచక్షణారహితంగా నరుకుతున్నవారిగా, పర్యావరణ విధ్వంసకులుగా చిత్రీకరిస్తుండడం సబబుకాదనే జరిగిన సంఘాలు, మేధావులు, హక్కుల కార్యకర్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంగా హరితహారంకార్యక్రమం ప్రారంభమైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 33శాతానికి పెంచాలనే ఏకైక లక్ష్యంతో మైదాన ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేపట్టే కార్యక్రమం ఊపందుకుంది. అందులో భాగంగానే అటవీశాఖ అధికారులు హరితహారంలో భాగంగా ప్లాంటేషన్ కోసం అసలు భూములే లేవన్నట్లు పోడు భూములను ఎంపికచేయడమే వివాదానికి ఆజ్యంపోసింది. సదరు భూముల్లో దశాబ్దాలుగా పోడు చేసుకుంటున్న రైతుల నుండి బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నించే క్రమంలోనే మేడారం ప్రాంతంలో జలగలంచ ఏజెన్సీ అడవుల్లో ఐదేళ్ల క్రితం ఓ యుద్ధమే జరిగింది. వందలాది మంది అటవీశాఖ అధికారులు గొత్తికోయల ఆవాసాలపై ట్రాక్టర్లూ, జేసిబిలతో దాడి చేసి వారి గుడిసెలను నేలమట్టం చేయడంతోపాటు ఆంగ్లేయులను మించి స్త్రీలు, పిల్లలు, వృద్ధులనే తేడా లేకుండా అందరినీ జంతువుల్లాగా చెట్లకు కట్టి చిత్రహింసలకు గురిచేసిన వైనాన్ని ప్రపంచ మీడియా ద్వారా తెలుసుకున్న అంతర్జాతీయ సమాజం దీని పట్ల తమ నిరసననూ తీవ్రమైన ఆందోళనను తెలియచేసింది.ఈ దాష్టీకాన్ని ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నిరసించడమే కాకుండా అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి సైతం సదరుఅమానవీయ ఘటనను ఖండించక తప్పలేదు. దీనికి కొనసాగింపుగా గతేడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రబోడు అటవీ ప్రాంతంలో గొత్తికోయలు పోడు చేస్తున్న భూముల్లో అటవీశాఖ అధికారులు ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం మరోసారి రెండు వర్గాల మధ్య అగ్గి రగిలించింది. ఈ దుర్ఘటనతో అసహనానికి గురైన ప్రభుత్వం అటవీహక్కుల చట్ట స్ఫూర్తికి భంగం కలిగిస్తూ వారికి పోడు హక్కుల పత్రాలను ఇవ్వలేమని వాదిస్తోంది. దీనికితోడు కేంద్రప్రభుత్వం గొత్తికోయలను గిరిజనులుగానే గుర్తించలేదనే మరో వాదనకు తెరదీస్తోంది. అంతేకాకుండా ఈ దేశ పౌరులు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఏ ప్రాంతంలోనైనా స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కుకు భంగం కలిగిస్తూ వారిని తమ స్వరాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కు తిరిగి వెళ్లాల్సిందేనని ఒత్తిళ్లకు గురిచేస్తోందనే వార్తలు వెల్లువెత్తున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు మాత్రం అది నిజం కాదని వాదిస్తున్నారు. ఈ అమానవీయ రాజ్యాంగ విరుద్ధమైన ఒత్తిళ్ల నేపథ్యంలో గొత్తికోయల ఫిర్యాదులపై స్పందించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తదనంతరం 500మంది గుత్తికోయల లేఖపై స్పందించిన ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ గారు సైతం గొత్తికోయలను బలవంతంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి తిరిగిపంపే ప్రయత్నం చేయరాదని విస్పష్టమైన ఆదేశాలనిచ్చినా కేంద్రస్థాయిలో వాటిని అమలుపరిచేనాథుడే లేడు.ఎవరెంత బలవంతం చేసినా గొత్తికోయలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి తిరిగి వెళ్లడానికి సిద్ధంగా లేరు. ఈ దేశంలో కేంద్రప్రభుత్వం రూపొందించిన అటవీహక్కుల చట్టాన్ని రాష్ట్రం బేఖాతర్‌చేస్తోంది. మొన్నటివరకు ఆధార్ కార్డులు,రేషన్ కార్డులూ,ఓటర్ ఐ.డి కార్డులూ జారీ చేసి గొత్తికోయలను ఈ రాష్ట్రప్రజలుగా అంగీకరించి ఆదరించిన ప్రభుత్వంగతేడాది ఎర్రబోడు అటవీ ప్రాంతంలో గొత్తికోయలచేతుల్లో జరిగిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అమానవీయహత్య సాకుతో గతంలో పోడుభూముల్లో ప్లాంటేషన్ చేయనిస్తే చాలు. వారిక్కడ ఉండవచ్చున్నట్లు వ్యవహరించిన ప్రభుత్వం ఆసంఘటన తర్వాత వారికి పోడుహక్కుల పత్రాల జారీ ప్రసక్తే లేదు. వారు ఖచ్చితంగా పరాయివాళ్లే. వారిక్కడ ఉండడాన్ని సహించమంటూ హుకుంజారీ చేయడం సరైందికాదు. ఏ ప్రభుత్వమైనా కోట్లాది మంది ప్రజల హితం కోసం రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను ఎంతో సహనంతో సమన్యాయంతో నిర్వర్తించాల్సిందే. ●

# సమస్యల కొండ చింతల తండా

**విజయపురిసౌత్, జూన్ 3 ప్రభాతవార్త :**
విజయపురిసౌత్ చింతలతండాకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, యస్.టి.కమిషన్ సభ్యులు వడితే శంకర్‌నాయక్‌లకు గ్రామ ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. డొంక రోడ్లు,



గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ శివశంకర్, యస్.టి.కమిషన్ సభ్యులు శంకర్‌నాయక్

త్రాగునీరు, బోర్లు వంటి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారు. వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఒకటిన్నర కిలో మీటర్లు నడిచి గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలోని మురికిగుంటల వలన పిల్లలు జ్వరాల భారిన పడుతున్నారని, వీధి లైట్లు లేవన్నారు. త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ శివశంకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ వరలక్ష్మి, ఆర్డీవో అద్దెయ్య, ప్రత్యేక అధికారి గఱ్రునాయక్, తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ కోటేశ్వరరావు, ఎంఈఓ వేముల నాగయ్య, ఏఈ సురేంద్ర, ఆలిండియా బంజారా సేవ సంఘ్ అధ్యక్షులు భీమ నాయక్, ఉపాధ్యక్షులు వెంకటేష్‌నాయక్, సర్పంచ్ శ్రీను నాయక్, ఎంపిటిసి సీత, బుజ్జినాయక్, పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిమాన్విత మోక్ష క్షేత్రం మంగళాద్రి నరసింహా క్షేత్రం

**మంగళగిరి, జూన్ 3, ప్రభాతవార్త :**
భారతదేశంలోనే అత్యంత మహిమాన్విత మోక్ష క్షేత్రం మంగళాద్రి నరసింహా క్షేత్రం అని విశాఖ పీఠాధిపతులు శ్రీస్వరూపానంద స్వామి పేర్కొన్నారు.శనివారం మంగళగిరి పట్టణంలో



పెదకోనేరు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న విశాఖ పీఠాధిపతి శ్రీస్వరూపానంద స్వామి తదితరులు

వేంచేసి యున్న శ్రీలక్ష్మీ నరసింహాస్వామిని ఆయన స్వాత్మానందేంద్ర స్వాములు దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వాహక అధికారి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మంగళగిరి పెదకోనేరు నిరా ్మణ పనులను పరిశీలించి పెదకోనేరు విశిష్టతను వివరించారు.నవ నరసింహా క్షేత్రాల్లో ఎక్కడాలేని విధంగా మంగళగిరిలో అత్యంత పెద్దకోనేరు మన పూర్వీకులు నిర్మించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.పెదకోనేరు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.అవసరమైన తమ విశాఖ పీఠం సహాయ సహకారాలను అందించడంలో ఎప్పుడూ సిద్దంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.అనంతరం పెదకోనేరులో ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి,కార్పొరేషన్ కమీషనర్ శారదాదేవి,తహసీల్దార్ జి.వి.రాంప్రసాద్,అడిషనల్ కమీషనర్ హేమామాలిని ఆలయ కార్యనిర్వాహక అధికారి రామ్‌కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతే సమస్యలకు పరిష్కారం

-8న ప్రాంతీయ సదస్సును జయప్రదం చేద్దాం

**గుంటూరు విద్య, జూన్ 3, ప్రభాతవార్త** : ఉద్యోగుల ఐక్యత ద్వారానే ప్రతి సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని,దీనికి గుంటూరులో నిర్వహించే ప్రాంతీయ సదస్సు వేదిక కావాలని



నాయకులు పిలుపునిచ్చారు.ఏపి జేఏసి అమరావతి ఆధ్వర్యంలో ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల, కార్మిక, కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ఈనెల 8వ తేదిన నిర్వహించే గుంటూరు ప్రాంతీయ సదస్సుకు సన్నాహక సమావేశాన్ని గుంటూరులోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించారు.ఏపి జేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వంపై సమర శంఖారావాన్ని పూరించారు.ప్రస్తుత ప్రభుత్వంలో మన హక్కులను కూడా పోరాటం ద్వారానే సాధించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,దీనికి ప్రతి ఉద్యోగి సిద్దంగా ఉండాలని ప్రతిజ్ఞచేశారు.కార్యక్రమానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరై సంఘాలు వేరైనప్పటికీ ఉద్యోగులంతా ఒకే కుటుంబం అని,ఆ కుటుంబంలో ఎవరికి సమస్య వచ్చినా అందరం కలసి ముందుకు నడవాలని ప్రకటించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపి జేఏసి అమరావతి జిల్లా చైర్మన్ కనపర్తి సంగీతరావు,ప్రధాన కార్యదర్శి పిఏ కిరణ్‌కుమార్,కో-చైర్మన్ ఫారెస్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్,క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశ్వరరావు,ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కృష్ణారావు,పిఆర్ ఇంజనీరింగ్ అధ్యక్షుడు అసోసియేషన్ శ్రీధర్,విఆర్‌ఓ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అయూబ్,వీఆర్‌ఓ రాష్ట్ర మహిళా కార్యదర్శి అనుపమ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు,లేబర్ ఆఫీసర్ అసోసియేషన్ కిషోర్,వెటర్నరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రామ్మోహనరావు,గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ రమేష్,మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పోలేశ్వరరావు,క్లాస్‌ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండయ్య,కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ జిల్లా ఉద్యోగస్తుల అధ్యక్షుడు అబ్దుల్ రషీద్,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు,సిపిఎస్ యూఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి,వార్డు ప్లానింగ్ ఉద్యోగులు,డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

# ఈ సెల్ టవర్ ఏర్పాటు మాకొద్దు బాబోయ్..

**ఎ కొండూరు, జూన్ 3, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో రామాలయం బజార్ సిమెంట్‌రోడ్డు పక్కన ఎయిర్‌టెల్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్ మాకొద్దు బాబోయ్ అంటూ అక్కడి గిరిజన లంబాడాలు అధికారుల ముందు పెద్ద ఎత్తున నినాదిస్తూ శనివారం నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సెల్‌టవర్ ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేయడం వల్ల తమ ఆరోగ్యానికి హాని కల్గించే ప్రమాదం ఉందని దీనివల్ల ఈ సెల్ టవర్‌ను వేరేచోట గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని గిరిజన లంబాడాలు ఎయిటెల్ కంపెనీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లో సెల్ టవర్ ఏర్పాటుకు అంగీకరించబోమని ఈ నిర్ణయాన్ని కంపెనీ అధికారులు ఉపసంహరించుకొని తమ ప్రాణానికి రక్షణ కల్పించాలని గిరిజన లంబాడాలు విజ్ఞప్తి చేశారు. ఈ సెల్ టవర్ ఏర్పాటు విషయమై నిలిపివేయాలని తిరువూరు ఎమ్మెల్యే ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్లి తమకు న్యాయం చేయాలని విన్నవించుకుంటున్నామని గిరిజన లంబాడాలు తెలిపారు.

# గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జెసి


**గుంటూరు. జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 సర్వీసులకు సంబంధించి స్థానిక పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్‌నిరులా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్‌లో పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రానిన జెసి జి.రాజకుమారి శనివారం పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులపై చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.. పరీక్షలకు 692మంది అభ్యర్థులు హాజరుకావల్సి ఉండగా, 545 మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. 147 మంది అభ్యర్థులకు పరీక్షలకు గైర్హాజరయ్యారన్నారు. ఈ కేంద్రంలో గ్రూప్ 1పరీక్షలు జూన్ 3 నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నందున పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.రాధికకు సూచించారు. ఎపిపిఎస్సీ నుంచి పరీక్షా నిర్వాహకులు అసిస్టెంట్ సెక్రటరీ వెంకటలక్ష్మి, సెక్షన్ అధికారులు రమణ, గిరిజ, పరీక్షల సమన్వయ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.



ఎపిపిఎస్సీ గ్రూప్-1 పరీక్షలు జరుగుతున్న విజ్ఞాన నిరులా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ పరీక్షా కేంద్రాన్ని శనివారం పరిశీలించిన జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి

## వైజంక్షన్ హైవేపై
# తగలబడ్డ లారీ

**గుంటూరు, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:**
స్థానిక మిర్చియార్డు వైజంక్షన్ సమీపంలో హైవే మార్గంలో శనివారం



రాత్రి ఐరన్ లోడ్‌తో తమిళనాడుకు వెళ్తున్న లారీ అకస్మాత్తుగా అగ్నికి ఆహుతైంది.. దీంతో లారీ మొత్తం పూర్తిగా తగలపబడిపోయింది.. దీనికి కారణం ఎండ వేడిమి కారణంగా లారీ టైర్లు హీటెక్కి అగ్నిరాజు కూంటూ లారీడీజిల్ ట్యాంక్‌కు అంటుకున్నాయి. దీంతోఒక్కసారిగా లారీ మొత్తం క్షణాల్లో బుగ్గిపా లైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్‌లతోమంటలను అదుపుచే శారు.ఈ కారణంగా ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా హైవేపోలీసులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు.

# పరీక్షా కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

...ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 3, ప్రభాతవార్త :**
నల్లపాడు పోలీస్టేషన పరిధిలోని గ్రూప్ 1 మెయిన్ పరీక్ష జరుగుతున్న విజా ్న నిరూల్లా కాలేజిలో పరీక్షా కేంద్రాన్ని శనివారం గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అక్కడి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.జూన్ 3నుంచి



10వరకు జరిగే ఈ పరీక్షలకు ఎట్టి పరిస్థితుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.గ్రూప్ 1 మెయిన్ పరీక్షా ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారిచేశారు.పరీక్షా కేంద్రానికి 100మీటర్ల దూరం వరకు నిషిద్ధ ప్రదేశంగా భావించి 144 సెక్షన్ అమల్లో ఉందని ఆయన అన్నారు.అదేవిధంగా దూరప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్‌తో పాటు సౌత్ సబ్ డివిజన్ డిఎస్పీ మహబూబ్ భాషా,సె ్పషల్ బ్రాంచ్ డిఎస్పీ సుభాష్,స్పెషల్ బ్రాంచ్ సిఐ నరసింహారావు,నల్లపాడు సిఐ బత్తుల శ్రీనివాసరావు,ట్రాఫిక్ సిఐ అక్కేశ్వరరావు,ఎస్సై లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఒడిస్సా రైలు దుర్ఘటనకు సంబంధించి సహాయం కోసం
# గుంటూరులో కంట్రోల్ రూమ్

**గుంటూరు, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒడిస్సా రైలుప్రమాద దుర్ఘటనకు సంబంధించి తక్షణ సహాయం కోసం జిల్లా వాసులు గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 0863-2234014కు ఫోన్‌చేసి సహాయం పొందగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దళితుల భూమి ఆక్రమణ

**విజయవాడ, జూన్ 3, ప్రభాత'వార్త' :**
పోలీస్ అధికారి అండతో దళితుల భూమి ఆక్రమణకు గురైందని బాధితులు తమ బాధను వెల్లడించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు గుణదలలో తమకు కేటాయించి, సాగు చేసుకొనుచున్న తమ రెండెకరాల భూమిని, తాము ఎవరికి అమ్మకం చేయలేదని, ప్రస్తుతం పిన్నమనేని రతీష్, బాబ్జీలు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని సాతులూరి పరశురాం కుమార్తెలు ఎస్తేరు రాణి సునీతలు కుటుంబంతో సహా ఆరోపించారు. ఈ కబ్జాదారులకు గుణదల సిఐ కృష్ణమోహన్ సహకరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తమకు ఎన్‌వోసి జారీ చేసినప్పటికి, తమ భూమిలోకి తామువెళ్లకుండా పోలీసులు, రెవిన్యూ వారు అడ్డుకుంటూ పిన్నమేనేని రితీష్, బాబ్జీలకు సహకరిస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో వీరితో సిద్దిరాజు అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయుకేటి కి నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

-జూలై 13న సెలక్షన్ లిస్ట్ -21నుంచి 25వరకు కౌన్సిలింగ్

**గుంటూరు విద్య, జూన్ 3, ప్రభాతవార్త :**
రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటి) పరిధిలో రాష్ట్రంలో ఉన్న నాలుగు ట్రిపుల్ ఐటిల్లో ఇంటిగ్రెటెడ్ ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రవేశాలకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు.దీనికి సంబంధించి నూజివీడు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో ఆర్జీయుకేటి చాన్సలర్ కేసి రెడ్డి ఆయా వివరాలు వెల్లడించారు.నూజివీడు,ఆర్కేవ్యాలీ(ఇడుపులపాయ),ఒంగోలు,శ్రీకాకుళ ం ట్రిపుల్ ఐటి క్యాంపస్‌ల్లో 4,400సీట్లకు ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ 4వ తేది నుంచి ప్రారంభమై 26వ తేదితో ముగుస్తుంది.దరఖాస్తులను ఏపి ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా చేసుకోవచ్చు,ప్రత్యేక కేటగిరి వారికి జూలై 5నుంచి సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరుగుతుంది.ఈ విద్యాసంవత్సరంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారి రిజర్వేషన్‌ను మూడు నుంచి ఐదు శాతానికి పెంచారు.40శాతం అంగవైకల్యం ఉన్నవారు మాత్రమే ఈ కేటగిరిలకు అర్హులు,జనరల్ కేటగిరి ఎంపిక జాబితాను జూలై 13న ఆన్‌లైన్‌లో ఉంచుతారు.జూలై 21,22తేదీల్లో నూజివీడు,ఇడుపులపాయ,24,25తేదీల్లో ఒంగోలు,శ్రీకాకుళం క్యాంపస్‌లకు కౌన్సిలింగ్ జరుగుతుంది.ఒంగోలు క్యాంపస్ విద్యార్థులు ఇడుపులపాయ క్యాంపస్,శ్రీకాకుళం విద్యార్థులు ఎచ్చర్లకు హాజరుకావాల్సి ఉంటుంది.ఆగస్టు 10వ తేదిలోపు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించే అవకాశం ఉంది.రెగు ్యలర్ అప్‌డెట్ల కోసం విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను చూడాలని కేసి రెడ్డి వివరించారు.

# నకిలీ నోట్లు చలామణి చేసే ముద్దాయిలు అరెస్టు

**గుంటూరు క్రైం,జూన్ 3 ప్రభాతవార్త:** నకిలీ నోట్లు చలామణి చేసే ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.49,300 నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి ఆరిప్ హపీజ్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడుజిల్లా దాచేపల్లి మండలం నడికూడి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి సాగర్‌బాబు,పల్నాడుజిల్లా రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన సంకురాత్రి యలమందలు గుంటూరు పట్టణంలోని గుంటగ్రౌండ్స్ నాజ్‌సెంటర్ వద్ద టాయ్స్ షాపు నందు నకిలీ నోట్లు మార్చుటకు ప్రయత్నించగా పట్టుబడ్డారు.ఈ కేసులో ముద్దాయిలను పట్టు కోవటంలో ప్రతిభ కనపర్చిన పోలీసు ఉన్నతాధికారులను,అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్‌పి ఆరిప్ హపీజ్ అభినందించారు.


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client is intending to purchase and get the registered sale deed from **1. Talla Vani Devi** W/o. Late Talla Satyanarayana Vara Prasad Aged: 62 Years **2. Talla Mohana Raghavendra Kumar** S/o. Late Talla Satyanarayana Vara Prasad Aged: 42 Years and **3. Yedavalli Jaya Kalyani** D/o. Late Talla Satyanarayana Vara Prasad Aged: 44 Years R/o. # 5-55-2, 4/18, Bordipeta, Fourth Line, Ward-27, Guntur West, Gunter, A.P. in respect of their inherited property from Talla Satyanarayana Vara Prasad i.e., All that Peace and Parcel of Open Land of Plot Bearing No.19, in Survey No.186,189,192 and 195, admeasuring 189 Square Yards equivalent to 158.02 Square Meters Situated at Brundavan Enclave, Jalpally, Village, Saroornagar Mandal, Jalpally Gram Panchayat, Ranga Reddy District and bounded by: North: Plot No.18, South : Plot No.20, East: Plot No.14 and West: 30 Wide Road. If any Individual or Persons, Banks, Institutions, Government Authority etc. having any kind of claim, right, title and interest in the above said property may contact the undersigned with all relevant original documents within Seven (7) days from the Date of publication of this Notice, failing which the transactions will be completed as per schedule and thereafter no claims and objection will be entertained in any manner whatsoever.

**SRI. PAVAN KUMAR SANCHETI**
**Advocate**
**M/s. Sancheti & Associates**
Having Law Office at #109, First Floor, No.4-1-898, "Oasis Plaza" Tilak Road, Abids, Hyderabad, Telangana State-500001
**Mobile: 09247242996/08919902702**
**Email-id: legalguru.pavan@gmail.com**


# దర్బార్‌లో భక్తులకు అన్నదానం

**ఎ కొండూరు, జూన్ 3, ప్రభాత'వార్త' :**
ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె బొగ్దాద్ షరీఫ్ దర్గా అండ్ దర్బార్ షరీఫ్‌లో హుజూర్ హజరత్ ఒవైస్ ఖర్నీ (ర.జి) అల్లావుద్దీన్ అలీ అహ్మద్ మగ్దూం సాబిర్‌కలియర్ అండ్ నఖీబుల్ ఔలియా సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ (ర.జి) వారి చాంద్‌కె తేర్‌వి షరీఫ్‌ను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కులమత వర్గ విచక్షణ లేకుండా దర్గా అండ్ దర్బార్‌కు వచ్చిన అతావుల్లా బాబా వారి భక్తులకు రెండో పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్‌షా తాజ్ ఖాదరీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తుశిల్పి దైవజ్ఞ జాఫర్ సాదిక్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు పాల్గొన్నారు.

# రైతుభరోసా పేరిట ప్రభుత్వం రైతులను దగా చేస్తోంది

**చిలకలూరిపేట,జూన్3,ప్రభాతవార్త:**
రైతు భరోసా పేరిట ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌కు నాలుగేళ్ల తరువాత రైతులు గుర్తుకువచ్చారని, గడచిన నాలుగేళ్లలో ఎక్కడా రైతు భరోసా పథకం ద్వారా రైతులకు యంత్ర పరికరాలు ఇచ్చిన దాఖలాలు లేవని ప్రత్తిపాటి అన్నారు. ప్రకాశం, కృష్ణ, జిల్లాల నుంచి పాత ట్రాక్టర్లు తీసుకువచ్చి నిన్న గుంటూరులో షో చేశారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. రూ 361 కోట్లు యంత్ర పరికరాలు రైతులకు ఇచ్చినట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, రూ 185 కోట్లు రాయితీ విడుదల చేశామంటున్నారని అందులో కేంద్ర ప్రభుత్వం వాటా ఏంతో చెప్పాలని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. మంత్రి విడదల రజిని పంట నష్టమంటూ నవంబర్‌లో హడావుడి చేశారని కానీ ఇంతవరకు పంట నష్టపరిహారం నమోదు చేయలేదన్నారు. రైతులకు గతంలో ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని అన్నారు. పంటలకు సకాలంలో భీమా చేయాలని చంద్రబాబు అసెంబ్లీలో నిరసనకూడా వ్యక్తం చేశారని ఇంతవరకు అతీగతి లేదన్నారు. శనగలు, మొక్కజొన్నలు వైకాపా నేతలు రైతుల వద్దనుంచి తక్కువ ధరకు కొను క్కొని అధికధరకు అమ్ముకుంటున్నార న్నారు. ప్రభుత్వం ఎక్కడా కొనుగోలు చేయలేదని ప్రత్తిపాటి అన్నారు. సకాలంలో రైతులకు టార్పాలు పట్టలు కూడా ఇవ్వకపోవడం వల్ల అపారమైన పంట నష్టం జరిగిందన్నారు.

**నేడు చిలకలూరిపేటలో టిడిపి ఆధ్వర్యలో ఏరువాక కార్య క్రమం : మాజీమంత్రి ప్రత్తిపాటి**
చిలకలూరిపేట నియోజకవర్గంలో ఆదివారం ఏరువాక కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీమంత్రి ప్రత్తిపాటి అనా ్నరు. భవిష్యత గ్యారెంటీకి రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వస్తున్నాయని ప్రజలకు ఉన్నత భవిష్యత్ ఇచ్చే ఉద్దేశ్యంతో మంచి మేనిఫెస్టో తీసుకువచ్చామని, ఏరువాక కార్య క్రమంలో రైతుల సమక్షంతో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తుందని, పాదయాత్ర పెను ఉప్పెనలా మారుతుందన్నారు. లోకేష్ జోలికి వస్తే రాష్ట్రంలో ఏక్కడా జగన్ తిరిగే పరిస్థితి ఉండదని ప్రత్తిపాటి హెచ్చరించారు.

**ఓడిశా రైలు ప్రమాద మృతులకు ప్రత్తిపాటి సంతాసం.....** శుక్రవారం జరిగిన ఓడిశా రైలు ప్రమాదం అత్యంత దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి సంతాపం తెలిపారు. మృతుల, క్షతగాత్రుల కుటుంబాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీలో వివాదాలకు తావులేదని, అధినేత నిర్ణయానికి ఏవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. పేదలు, పెత్తందార్లు, అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారని ఏడు ప్యాలెస్‌లు ఉన్న జగన్ పేదవాడు ఏలా అవుతాడని, దేశంలో అత ్యంత ధనికుడు జగన్‌రెడ్డి అని ప్రత్తిపాటి విమర్శించారు.


**ఇండియన్ బ్యాంక్** | **విశాఖపట్నం శాఖ**
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 6(2) & 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై **ది.26-06-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు** బకాయి మొత్తం **ది.30-05-2023 నాటికి రూ.59,33,207/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) తేది.31.05.2023** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత: శ్రీ పెంటకోట వేద,** తండ్రి : అప్పారావు, డి.నెం.53-23-26, చైతన్య నగర్, ఆర్‌టిసి డిపో దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం. **హామీదారు: శ్రీమతి ఎమ్.అమలేందు,** భర్త : జె. రమేష్, ఎమ్ఐజి - 161, నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం.

రిజర్వుధర మరియు ధరావత్తు ఈ క్రింద ఇవ్వబడినది : **అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి**

| తనఖావుంచబడిన / తనఖా చేయబడిన ఆస్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది సమయం & ఆవరణ | పూర్వపు ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేద, తండ్రి : అప్పారావు గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 200 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1000 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.201 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 11.70 లక్షలు (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.70 లక్షలు (అక్షరాల ఒక లక్షా డెబ్బై వేల రూపాయలు మాత్రమే) | **26-06-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG30 | | | | |
| ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేద, తండ్రి : అప్పారావు గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 875 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 218.75 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1093.75 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 12.41 లక్షలు (అక్షరాల పన్నెండు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.24 లక్షలు (అక్షరాల ఒక లక్షా ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | **26-06-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG31 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.25.06.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. **033-22901004** మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 03-06-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ, విశాఖపట్నం

# అరుదైన శస్త్ర చికిత్స జయప్రదం చేసిన బాపట్ల ఏరియావైద్యశాల వైద్యులు



**బాపట్ల.జూన్ 3,ప్రభాతవార్త :** బాపట్ల ఏరియా వైద్యశాల చరిత్రలో ఎంతో గొప్పదిగా నిలిచిపోయే శస్త్ర చికిత్స ను ఏరియా వైద్యశాల సూపర్నిడెంట్ సిద్దార్ధ అధ్వర్యంలో జయప్రదం చేశారు. అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా చేయడంతో సిద్దార్దను బాపట్ల నియోజకవర్గ ప్రజలు అభినందల వెల్లులు కురిపించారు.బాపట్ల ఎరియావైద్యశాల సూపర్నిడెంట్ సిద్దార్ధ,సహాచర వైద్యులకు శనివారం వివిధ రంగాల్లో ప్రముఖులు,జర్నలిస్టులు,బిసిజాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు,తదితరులు పూల గుచ్చాలు,దుశ్శాలువాలతో ఘనంగా సనా ్మనించారు. ఈ సందర్భంగా వైద్యులు సిద్దార్ధ మాట్లాడుతూ అరుదుగా ఏర్పడే కంజనేటల్ పెరికాక్ జియేల్ ఎక్సో ప్లెటిక్ గ్రోత్‌తో పవన్ అనే వ్యక్తి గత 16 సంవత్స రాలనుంచి బాధపడుతున్నాడని ఆయన తెలిపారు. పవన్ పడుతున్న బాధను గమనించి తమ వైద్యులు సుబ్రహ్మణ్యం,ప్రకాష్,డాక్టర్ కృష్ణారావు,లతో కలిసి సుమారు 3 గంటల పాటు శ్రమించి బాదనుంచి విముక్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో కూడా మెరుగైన వైద్య సేవలు అందించడానికి తాము సిద్దంగా ఉంటామన్నారు.ఈ సందర్భంగా గొర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మేధా కళాశాల సమన్వయంతో శాస్త్ర చికిత్స జయప్రదం చేసిన వైద్య బృందానికి పూలదండలు,స్వీట్‌లు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విధమైన శస్త్రచికిత్స లు,మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం ద్వారా ప్రభుత్వ అసుపత్రుల స్ధాయిని పెంపొందించి ప్రజల విశ్వాసాన్ని చూరగోనాలన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల రెడ్‌క్రాస్ కార్యదర్శి నారాయణభట్టు,భావపురి విద్యాసంస్ధల ప్రిన్సి పల్ ఆవుల వెంకటేశ్వర్లు,దర్శి భాస్కరరావు,బీసి నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు,కోమ్మనబోయిన ఫణి,పత్రికా విలేకరులు, పాల్గొన్నారు.

# విద్యార్ధుల్లో ప్రతిభను గుర్తించడానికే జన్‌భాగీదారి



**బాపట్ల.జూన్3,ప్రభాతవార్త :** విద్యార్ధుల్లోని ప్రతిభను గుర్తించేందుకు ఈనెల 3వ తేది నుంచి 6వ తేది వరకు నిపుణ్ భారత్ లో భాగంగా జన్ భాగీదారి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పివిజే రామారావు తెలిపారు. స్ధానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలోని పాఠశాలలో చదువుత్నున ఫ్రీ ప్రైమరీ నుంచి మూడో తరగతి చదువుతున్న విద్యార్ధులకు సమ్మర్ క్యాంపు,ఫౌండేషన్ లిటరసి అండ్ న్యూమరసకు సంబందింఇచన కథలు చెప్పడం,పద్య పఠనం,రంగోలి,డిబేట్, పెయింటింగ్,ప్రదర్శన ర్యాలీలు టిఎల్ఎంల ప్రదర్శన పిఎంసి మీటింగ్‌లు నిర్వహించటం జరుగుతుందన్నారు. వీటన్నింటిపై విద్యార్ధుల తల్లిదండ్రులకు అవగాహన కలి ్పంచటం జరుగుతుందన్నారు. ఈమేరకు జిల్లాలో ని అన్ని పాఠశాలల్లో జూన్ 5వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని నిర్వహించి పర్యావరణానికి సంబందించిన వివిధ పోటీలు నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారులను కోరామని ఆయన తెలిపారు.

# వ్యవసాయంలో అధునాతన విధానంతో అధిక దిగుబడి



**కర్లపాలెం,జూన్3,ప్రభాతవార్త :** వ్యవసాయాన్ని అధునా తన పద్దతిలో చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని వ్యవసాయ శాఖ ఏడిఏ లక్ష్మి తెలిపారు.కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో డ్రోన్ వినియోగించి పంటలపై ఎరువు లు మరి యు పురుగుమందులు ఎవిద ంగా పిచికారి చేయాలి అనే విధానం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కూలీల కొరతను అధిగమించడానికి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి వ్యవసాయ యాంత్రీకరణలో బాగంగా ప్రభుత్వం 40 శాతం రాయితీ పై రైతులకు కిసాన్ డ్రోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముందుగా దీనికి 4 గురు రైతులు కలిసి గ్రూప్ ఏర్పడాలన్నారు. వారిలో ఒకరు ఇంటర్,డిప్లమా,అగ్రికల్చర్,ఆగ్రి ఇంజనీరింగ్ చదివి ఉండాలన్నారు. గ్రూపులో పై అర్హత కల్గిన ఒకరికి డ్రోన్ వినియోగం పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆగ్రీ గ్రాడ్యూఏట్స్ అయితే డ్రోన్‌పై 50 శాతం వరకు రాయితీ వర్తిస్తుందన్నారు. అందువలన అసక్తి ఉన్న రైతులు వ్యవసాయశాఖ వారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుమంత్,గ్రామ వ్యవసాయ సహాయకులు గోపి,బాజి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు నగదు పారితోషకాలు అందజేత



**తాడేపల్లి, జూన్ 3, ప్రభాతవార్త :** చినకాకాని ఫైన్ ఆనాధ శరణాలయంలో ఫైన్ ఫౌండేషన్ ఆధ్వర య్యంలో ప్రతిభ కనబరిచిన 10వ తరగతి విద్యార్ధులకు రూ.4వేల నుండి రూ.5వేల వరకు 22మంది విద్యార్ధులకు నగదు పారితోషకాలు అందజేశారు.ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి హాజరై అందజేశారు.కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీనివాసరావు,ఏడుకొండలు ఫైన్ ఫౌండేషన్ చైర్మన్ డి.జి.నాయక్,నిర్వాహకురాలు సంధ్యారాణి నవులూరు పుట్ట వంశపారంపర్య ధర్మకర్త కాసు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాజలో ఏరువాక ఉత్సవం

**మంగళగిరి, జూన్ 3, ప్రభాతవార్త :** నగర పరిధిలోని కాజలో ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 4వ తేదిన రత్నగర్భ గణపతి ఆలయం వద్ద ఏరువాక ఉత్స వం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఉత్స వ పెదకాపులు సింహాద్రి వెంకట రామారెడ్డి,కుక్కల కోటేశ్వరరావు,చెన్నం శ్రీనివాసరావు,బొమ్ము పిచ్చిరెడ్డి తెలిపారు.ప్రతియేటా జ్యేష్టపౌర్ణమి రోజున రైతులు అరకలు కట్టి గ్రామ నడిబొడ్డున గల గణపతి ఆలయం వద్దకు చేరుకొని పూజలు జరపడం పూర్వం నుంచి వస్తున్న ఆనవాయితీ.పెదకాపులు ఉత్స వాన్ని జరిపిస్తారు.పూజానంతరం ఆలయ నలువైపుల గల స్థంబాలపై నిలబడి భక్తులకు ఉండ్రాళ్ళను పెదకాపులు స్వహస్తాలతో పంచిపెడతారు.ఏరువాక ఉత్స వంలో రైతులు,ప్రజలు ఆనందోత్స హాలతో పాల్గొనాలని పెదకాపులు కోరారు.ఏరువాక సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.

# బాప్టిస్టు ఘాట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి

**మంగళగిరి, జూన్ 3, ప్రభాతవార్త :** మంగళగిరి కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు చానల్ వద్ద నిర్మించ తలపెట్టిన బాప్టిస్ట్ ఘాట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ మంగళగిరి పట్టణ బిజేపి పార్టీ ఆధ్వర్యంలో వివిధ అధికారులకు శనివారం వినతిపత్రాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న మంగళగిరిలో ప్రజల మధ్య అలజడులు రేగే ప్రమాదం ఉందని మతసామరస్యాన్ని కాపాడాల్సి న ఎమ్మెల్యే ఈ విధమైన చర్యలు చేపట్టడం సరైన విధానం కాదన్నారు.అధికారులు ప్రజల శాంతిభద్రతలు కాపాడాల్సి న బాధ్యత తమపై ఉందని తక్షణం ఆ సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్ళి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ మంగళగిరి మండల తహసీల్దార్ రామ్‌ప్రసాద్ అందుబాటులో లేనందున డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు.అలాగే ఎంటిఎంసీ కమీషనర్ అందుబాటులో లేనందున డిప్యూటీ కమీషనర్ హేమామాలిని రెడ్డికి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.ప్రభుత్వం ప్రజాప్రతినిధులు కలసి మతమార్పిడులను ప్రోత్స హిస్తున్నారని అధికారుల తీరు ఎమ్మెల్యే తీరు మార్చుకోని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టంచేశారు.కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్,పట్టణ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం,జగ్గారపు శ్రీనివాసరావు,గుంటూరు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# నీటి తీరువా చెల్లించండి...ప్రభుత్వానికి సహకరించండి

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**



**పొన్నూరు,జూన్ 3,ప్రభాతవార్త:** రైతులు నీటి తీరువా చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎకరానికి ఒక పంటకు రూ.100మాత్రమే వసూలు చేస్తుందన్నారు. రైతులు చెల్లించిన నీటితీరువా పన్నును రైతుల ప్రయోనానికే ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కాలువల మరమ్మత్తులకు, నూతన కాలువల నిర్మాణం తదితరాలకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 29గ్రామాలకు సంబంధించి రూ.1,49,43,596 వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.45,0,187మాత్రమే వసూలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన రూ.1.04,37,409 వసూలు చేయాల్సి ఉందన్నారు. రైతులు సకాలంలో చెల్లించాలని కోరారు. విఆర్వోలు ఏ రైతు ఎంత చెల్లించాలనే విషయాన్ని తెలియజేస్తారని, ఆ విధంగా చెల్లించాలన్నారు. విఆర్వోలు కూడా రైతులను చైతన్య పరచి పన్ను చెల్లించే విధంగా చూడాలన్నారు. రైతులు సకాలంలో చెల్లించని పక్షంలో వడ్డీ కూడా అసలుకు కలపడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని రైతులు గుర్తించి సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు.

# రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు,జూన్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తెచ్చే సత్తా ఒక్క టిడిపికి మాత్రమే ఉందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో శనివారం జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక రాజధాని అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందన్నారు. టిడిపి హయాంలో 80శాతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, ఈ ప్రభుత్వం వచ్చాక 20శాతం పనులు పూర్తి చేయలేక చేతులెత్తేశారన్నారు. ఎపి ప్రజల జీవనాడిని కూడా నిర్లక్ష్యం చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. చంద్రబాబునాయుడు ఇటీవల ప్రకటించిన మేనిపెస్టోతో రాష్ట్ర ప్రజానీకం జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. సుపరిపాలన అందించడంలో వైకాపా పూర్తిగా విఫలమైందన్నారు. రాజధాని ప్రాంతంలో సెంటు స్థలం మాత్రమే ఇచ్చి తామే గొప్పగా పేదవాడికి చేశామని ప్రచారం చేసుకొంటున్నారన్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకు మూడు సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మేలు చేయలేని ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని, రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, మాజీ సర్పంచి రామినేని శ్రీనివాస్, సొపాటి వెంకట్రావు, రాంబాబు, సర్పంచి అశోక్, పార్టీ అధ్యక్షుడు మంగపతి, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో ఖాళీల భర్తీకి నోటిపికేషన్



**పొన్నూరు,జూన్ 3,ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని పొన్నూరు, పెదకాకాని మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు సిడిపిఓ ఎస్.వెంకటరమణ చెప్పారు. అందుకు సంబంధించిన వివరాలను శనివారం ఆమె విలేకర్లకు తెలిపారు. మునిసిపల్ పరిధిలోని భావనారాయణస్వామి పేటలో అంగన్‌వాడీ కార్యకర్త నియామకానికి, పెదకాకాని నగరపాలెంలోని అంగన్‌వాడీ కార్యకర్త నియామకానికి దరఖాస్తులను కోరుతున్నట్లు చెప్పారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల ఏడవ తేదీ సాయంత్రం 5లోపు దరఖాస్తులను కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అభ్యర్థులు దరఖాస్తుతోపాటు పుట్టితేదీ,కుల, నివాస, విద్యార్హతల సర్టిఫికెట్లు తదితరాలను అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కమిషనర్ రాధకు ఘనంగా వీడ్కోలు



**పొన్నూరు,జూన్ 3,ప్రభాతవార్త:** పొన్నూరు మునిసిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నలమలపు రాధ ఏలూరు మునిసిపల్ డిప్యూటీ కమీషనర్‌గా బదిలీ అయ్యారు. శనివారం ఇక్కడి నుండి రిలీవ్ అయ్యారు. గుంటూరు మెడికల్ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాధను తొలుత పొన్నూరు మునిసిపల్ కమిషనర్‌గా ఒక సంవత్స రం పాటు బదిలీ చేశారు. ఇక్కడ సంవత్స రం పూర్తయిన రాధకు మరో సంవత్స రం ఇక్కడే కొనసాగే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇటీవల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, పలు ఆరోపణలు వినిపిస్తుండడంతో డాక్టర్ రాధను ఏలూరు డిప్యూటీ కమీషనర్‌గా బదిలీ చేశారు. రిలీవ్ అయిన డాక్టర్ రాధకు మునిసిపల్ కార్యాలయ సిబ్బంది శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

# ఒడిశా రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు,జూన్ 3,ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. సుమారు 278మంది ప్రయాణీకులు ఈ దుర్ఘటనలో మృత్యువాత పడడం దురదృష్టకరం, విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైలు దుర్ఘటన జరిగిన వెంటనే అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైల్వే శాఖ చూడాలన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు దేశ ప్రజానీకం మొత్తం ముందుకు రావాలని కోరారు.

# మట్టిని దోచుకొంటున్న వైకాపా నాయకులు



**పొన్నూరు,జూన్ 3,ప్రభాతవార్త:** వైకాపా నాయకులు అధికారం చేతులో ఉంది కదా అని గ్రామంలోని మట్టిని కూడా దోచుకొంటున్నారని, వైకాపా నాయకులు అక్రమాలకు అంతులేకుండా పోయిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని నండూరు గ్రామంలోని దేవాదా యధర్మాదా యశాఖకు చెందిన చెరువులో వైకాపా నాయకులు మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సి న అధికారులు అధికారపార్టీ నాయకులు చేస్తున్న దోపిడీని అరికట్టలేక చోద్యం చూస్తున్నారని దుయ్యబట్టారు. ఎలాంటి అనుమతులు లేకండా మట్టి తరలించుకొని వెళ్ళిన నాయకులపై కేసులు నమోదు చేయాలని, వారి వద్ద నుంచి పెనాల్టీ వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, మాజీ సర్పంచి బుడ్డా బీరయ్య, మాజీ ఎంపీటిసి వేణు,మున్నంగి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

# జగన్ ఆశయసిద్ది కోసం ప్రత్యేక పూజలు




**పొన్నూరు,జూన్ 3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయ సిద్ది కోసం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు శ్రీకాకుళం శ్రీకూర్మదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయ సిద్ధిని నెరవేర్చే విధంగా భగవంతుడు దయచూపాలని ఆకాంక్షించారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందన్నారు. పేదల అభ్యున్నతికి జగన్ కృషి చేస్తున్నారన్నారు. 80శాతం ఉన్న పేదల అభ్యున్నతికి నవరత్నాలు అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు సంపన్నుల కోసం పనిచేస్తే జగన్మోహనరెడ్డి మాత్రం పేదల పక్షా పనిచేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి నష్టం కలిగించాలని పార్టీలు అన్నీ ఏకం అవుతున్నాయని, అయితే జగన్ మాత్రం పేదల పక్షాన పోరాడుతున్నాడని, పేద ప్రజలందరూ జగన్మోహనరెడ్డి వైపు వున్నారని, భగవంతుడి ఆశీస్సులు, ప్రజల దీవెనలతో 2024లో కూడా జగన్మోహనరెడ్డి అధికారంలోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్ సువారి సువర్ణ, సువారి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి శంకరరావు, పొన్నాడ రిషి, పొన్నాడ ఉగ్రసేన, పాల్గొన్నారు.

# బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి



ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీలో అన్ని కేడర్ల వారికి ఉన్న అన్ని ఖాళీలను చూపించాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బసవలింగారావు డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో పొన్నూరుశాఖ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బసవలింగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించి ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలన్నారు. వీలైనంత త్వరగా సీనియారిటీ జాబితాను విడుదల చేయాలన్నారు. జాబితాలో ఉన్న అసంబద్దాలను సరిచేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులను ఉంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.ఖాలీద్, రాష్ట్ర కౌన్సి లర్ ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సి లర్ జి.శివరామకృష్ణ, మురళి, నాయకులు అన్వర్‌బేగ్, కోటేశ్వరరావు, తమీజ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**రేపల్లెరూరల్, జూన్ 3, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక మంచి కంపెనీని ప్రారంభించి చేయూతనందిం చాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం మండలంలోని వడ్డివారిపాలెం గ్రామానికి చెందిన యుయస్‌లో నివాస ముంటున్న బోస్టన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ యండి కోటా సుబ్రమణ్యం మోపిదేవిని మర్యాదపూర్వకంగా కలవటంతో మోపిదేవి కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ కోటా సుబ్రమణ్యం వారి గ్రూప్‌ని కలసి ఈ ప్రాంతంలో ఒక మంచి కంపెనీని ఏర్పాటు చేస్తే తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కంపెనీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన యండి కోటా సుబ్రమణ్యం ఈ ప్రాంతంలో త్వరలో నిరుద్యోగ యువతకు చేయూతనందించేందుకు కృషి చేస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "సైకిల్‌తో ఆరోగ్యం"

**మండల వైద్యాధికారి లక్ష్మీసుధ**



**కొల్లిపర,జూన్ 3 ప్రభాతవార్త:** ప్రపంచ సైకిల్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని దావులూరు ఆయుష్మాన్ భారత్ కేంద్రం నందు సైకిల్ ర్యాలీని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ సైకిల్ తొక్కి ప్రారంభించారు.శారీరక శ్రమ లేని కారణంగా చనిపోతున్న వారిలో 63 శాతం మంది అసంక్రమిత వ్యాధులతో చనిపోతు న్నారని గణాంకాలు తెలిజేస్తున్నాయన్నారు.సైకిల్ తొక్కటం వలన శారీరక,మానసిక ఆరోగ్యం,ఊబకాయం,మతిమరుపు వంటి రుగ్మతలను నివారించుకోవచ్చున్నారు.ప్రజలు పోషకాహార విలువలు కలిగిన ఆకుకూరలు,కాయగూరలు ఆహారం మితముగా భుజించుట వలన ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు.వేసవికాలంలో నీటిని ఎక్కువుగా త్రాగటం వలన శరీర ఉష్ణోగ్రతను క్రమబద్దీకరించుకోవచ్చని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి,హెచ్.వి.పి.భాగ్యలక్ష్మీ,యంఎల్‌హెచ్‌పి.చిలకాభారతి తదితరులు పాల్గొన్నారు.

# చండీహోమం

**గుంటూరు కల్చరల్, జూన్ 3, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ధార్మిక ప్రాంగణంలోని యాగశాలలో శనివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో గణపతి,చండీ రుద్రహోమాలు జరిగాయి.రుత్విక్కులు భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ విశేషంగా నిర్వహించారు.తొలుత ప్రాంగణంలోని విఘే ్నశ్వరునికి,శివలింగానికి అభిషేకార ్చనలు నిర్వహించారు.పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ పాలకమండలి భక్తులు విశేషంగా పాల్గొన్నారు.అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.

# అలరించిన తోలుబొమ్మలాట



**గుంటూరు కల్చరల్, జూన్ 3, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నమయ్య కళావేదికపై శనివారం సాయంత్రం శ్రీషిర్డి సాయిబాబు వారి ఆధ్వర్యంలో ఆర్గనైజర్ నరసరావుపేట వాస్తవ్యులు వనపర్తి దుర్గారావు బృందం నిర్వహణలో రామాయణంలోని లక్ష్మణ మూర్ఛ అనే అంశంతో తోలుబొమ్మలాట నిర్వహించారు.గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ కన్వీనర్ రాఘవేంద్రరావు కళాకారులను సత్కరించారు.తొలుత కార్యక్రమం శ్రావ్య ప్రార ్థనాగీతంతో ప్రారంభించారు.కార్యక్రమాలను ఆలయ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,నూతలపాటి తిరుపతయ్య జ్యోతిప్రకాశనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మస్తానయ్య మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ కళలను ప్రోత్స హిస్తున్న గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ వారిని అభినందించారు.

# కొనసాగుతున్న కలియుగ దైవం బ్రహ్మోత్సవాలు



**గుంటూరు కల్చరల్, జూన్ 3, ప్రభాతవార్త :** స్థానిక లాలాపేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వామివారికి శనివారం నిత్యపూజలు,నిత్యహోమాలు,బలిహరణ కార్యక్రమాల అనంతరం ముత్తైదువులచే లక్ష కుంకుమ పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి ఈవో శ్రీనివాసరావులు మాట్లాడుతూ సాయంత్రం శ్రీస్వామివారిని గజవాహనంపై నగర ప్రధాన వీధుల్లో గ్రామోత్స వం, 8గంటలకు ఎదుర్కొల ఉత్ స వం,రాత్రి 9గంటలకు తిరు కళ్యాణం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# పేద మహిళలకు నిత్యావసరాల పంపిణీ

**సత్తెనపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** పట్టణంలోని పిక్కిలి రత్తయ్య కుమార్తె అలేఖ్య పుష్పాలంకరణను పురస్కరించుకొని పేద మహిళలకు శనివారం కుటుంబసభ్యులు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అమ్మ చేయూత ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమాన్ని గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ చేయూత ఛారిటబుల్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి, పిక్కిలి రత్తయ్య, వారి కుటుంబసభ్యులు, పిక్కిలి శివ, గుంటూరు గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ కళాశాలకు లెక్చరర్ల నియామకం పూర్తి

**పెదకూరపాడు, జూన్ 3 ప్రభాతవార్త :** బాలికా విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా 75 తాళ్ళూరు జెడ్పీ పాఠశాలకు హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంటర్మీడియట్ విద్యను బోధించేందుకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్స్‌ను ఉద్యోగోన్నతిపై నియమించారు. మే 22న జాయినింగ్ రిపోర్ట్ చేసి విద్యార్థుల చేరికలపై పరిసర గ్రామాల్లో క్యాంపెయిన్ నిర్వహించారు. బాలికల జూనియర్ కళాశాలలో ఎంపిసి, సిఈసీ గ్రూపులకు అడ్మిషన్లు ఇస్తున్నారు. టి.దత్తేశ్వరరావు (తెలుగు), కె.మేరీరత్న హెబ్సినా (ఇంగ్లీష్), కే.వి.రమణమూర్తి (మాథ్స్), బాజీఖాన్ (ఫిజిక్స్), జి.ఏసుబాబు (ఎకనామిక్స్), కే.అజిత (సివిక్స్)లు పి.జీ.టిలుగా నియామకమయ్యారు. పరిసర గ్రామాల విద్యార్థినులు ప్రభుత్వం కల్పించే ఉచిత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం అంకాళ్ళ శాంత భూలక్ష్మి తెలిపారు. ఇక్కడ ఇంటర్మీడియట్‌లో చేరిన వారికి దాతలచే ఐదు సంవత్సరాల పాటు స్కాలర్‌షిప్ ఇవ్వనున్నట్లు హెచ్ఎం తెలిపారు.



# దారా చెన్నయ్య చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జూన్ 3, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు దారా చెన్నయ్య ఇటీవల మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి చెన్నయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పేదల పొట్టకొట్టటమే వైకాపా సంస్కృతి

**: పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్**

**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** పట్టణంలో నిరుపేదల కడుపునింపే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన మొబైల్ అన్న క్యాంటిన్ అన్నదానం 6వ రోజుకు చేరుకుంది. 6వ రోజు అన్నదాన నిర్వహణ ఖర్చును యడ్లపాడు టిడిపి మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు విరాళంగా ఇచ్చారు. శుక్రవారం 400మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి అన్న క్యాంటిన్లను నిర్లక్ష్యంగా రద్దు చేశారని విమర్శించారు. మాజీమ ం త్రి ప్రత్తిపాటి మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా పేదల కడుపునింపి టిడిపి సంస్కృతిని రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో వివిధ హోదాలలో ఉన్న పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన పి ఏసోబుకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా శనివారం రూ10వేలు ఆర్థిక సహాయాన్నిటిడిపి సీనియర్ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, గ్రామ పార్టీ నాయకులు కట్టా వేణు, చెల్లి ప్రభుదాస్ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న టిడిపి నాయకులకి, కార్యకర్తలకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎప్పుడూ అండదండగా ఉంటూ వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తుందని ఈ సందర్భంగా వివరించారు. అదేవిధంగా పట్టణంలోని 10 వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు షేక్ సర్దార్ కుమార్తె వివాహ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులకు ప్రత్తిపాటి ఫౌండేషన్ తరుపున రూ20వేలు ఆర్థిక సహాయాన్ని వార్డు అధ్యక్షుడు షేక్ అజారుద్దిన్, ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, మహ్మద్ మాలిక్, షేక్ మస్తాన్‌వలి తదితరులు అందచేశారు.



# నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 38మందికి రూ3.80లక్షలు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణమహల్ సెంటర్ వద్దనున్న ట్రస్ట్ కార్యాలయంలో శనివారం 38మందికి విద్యా,వైద్యం ఖర్చులనిమిత ం ఒక్కొక్కరికి రూ10వేలు వంతున రూ 3,80 లక్షలును ట్రస్ట్ సిఈఓ గోనుగుంట్ల శివ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంజి మోహన్, షేక్ అబ్దుల్ మజీద్, గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, మాలెంపాటి శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ రఫీ, అందెల శౌరి, దార్ల రాజేష్, పావులూరి శ్రీనివాసరావు, కుర్రా అప్పారావు, కె శ్రీనివాసరావు, రవి, రాజీవ్, దగ్గుమల్లి కోటేశ్వరరావు, కాటా శ్రీధర్, శ్రీరామ్మూర్తి, శివశంకర్, పి రామాంజనేయులు, సునీల్, కల్లూరి చిన్నా, శ్రీరాములు, పోపూరి రాఘవయ్య, పారా హరిబాబు, గోనుగుంట్ల శ్రీనివాసరావు, పావులూరి చినశ్రీను, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, వెంకట సురేష్‌కుమార్, వసంత్, వెంకటరాయుడు, శ్యాం, వేణు, వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసరావు, సాయిబాబు, బొలినేని హనుమంతురావు, బొలినేని శ్రీనివాసరావు, ఎం కృష్ణ, ఎస్ రంగారావు, ఎస్ రమేష్, ఎం రాజులు పాల్గొన్నారు.




# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలర్‌కు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:**

పట్టణంలోని 14వ వార్డు మద్దినగర్‌లో నివాసం ఉంటున్న టైలర్ షేక్ షఫీ కుమార్తె వివాహం సందర్భంగా వారి నివాసానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా శనివారం వెళ్లి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార ్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, ఈదర కోటయ్యస్వామి, కూరపాటి ఆంజనేయులు, మస్తాన్, ఆషిక్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అల్లూరివారిపాలెంలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. వైకాపా ప్రభుత్వం ఒక్క సంక్షేమమే కాదని అభివృద్ధికి పెద్దపీఠ వేస్తుందని తెలియజేశారు. దీనిలో భాగంగానే గ్రామంలో శనివారం ఎం.పి.నిధులతో రూ.15 లక్షల వ్యయంతో బిసి కమ్యూనిటీహాలును నిర్మించేందుకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఎస్.టి.కమ్యూనిటీ హాలు నిర్మాణంలో ఉందన్నారు. అదే విధంగా ముస్లిం కబరస్తాన్ నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. రైతు భరోసా, సచివాలయం, విలేజ్ క్లినిక్ భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్‌ను ఇదే గ్రామంలో గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. వీటితో పాటు సి.సి.రోడ్లు, సైడ్ కాలువలు, రోడ్లు పెద్ద ఎత్తున గ్రామంలో చేపట్టామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుతో పాటు ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ, వైకాపా గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి అండగా నిలిచేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి పేదరికంలో ఉండి శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారు ఎటువంటి ఆర్థిక ఇబ్బంది పడకుండా ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఇటీవల శస్త్ర చికిత్సలు చేయించుకున్న 26 మందికి రూ.24 లక్షలను అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. మరికొంత మందికి సహాయనిధి నుండి నిధులు రావాల్సి ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే 3500 రకాల జబ్బులను చేర్చడం జరిగిందన్నారు. ఇంకా ఆరోగ్యశ్రీ పరిధిలోకి రానటువంటి జబ్బులను గుర్తించి వారికి అండగా నిలిచేందుకు సిఎం రిలీఫ్‌ఫండ్‌ను అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో చిన్నారులు మంచి ప్రతిభ చూపి మెడల్స్ గెలుచుకున్నారు. వివరాలను కోచ్ ముప్పాళ్ళ రవిశంకర్ శనివారం తెలియజేశారు. విజయనగరం జిల్లా కొత్తవలసలో 3వ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో సబ్ జూనియర్, ఇంటర్ డిస్ట్రిక్ ఛాంపియన్‌షిప్ -2023 రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. పల్నాడు జిల్లా నుండి కోచ్ ముప్పాళ్ళ రవిశంకర్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. తొమ్మిది గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్, నాలుగు కాంస్య పథకాలను తమ విద్యార్థులు సాధించినట్లు కోచ్ రవిశంకర్ తెలిపారు. అదే విధంగా తమకు సహకారం అందించిన జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విజేతలైన విద్యార్థులను జిల్లా అధికారులు అభినందించారు.



# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు

**నరసరావుపేట టౌన్, జూన్ 3 ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏప మధుకుమార్ శనివారం తెలియజేశారు. విద్యాశాఖ, ఏపి కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారిచే విద్యార్థుల అవగాహన కొరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. జూన్ 5వతేదీన పల్నాడురోడ్డులోని శాఖా గ్రంథాలయంలో ప్లాస్టిక్ కాలుషా ్యనికి పరిష్కారములు, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై చిత్రలేఖనం పోటీలు ఉంటాయన్నారు. విద్యార్థులు గ్రంథాలయంలో, 9032871234 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఏప మధుకుమార్ కోరారు.

# శారదా పీఠాధిపతిని కలిసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామిని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు స్వాత్మానందేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని పెదకాకాని మండలం గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం మహాకుంభాభిషేకానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. కుంభాభిషేక మహోత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తారని తెలియజేశారు. తమతో పాటు ప్రభుత్వ చీఫ్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. స్వామివారి ఆశీస్సులను తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.



# మలేరియా మాసోత్సవాల ర్యాలీ

**రాజుపాలెం, జూన్ 3 ప్రభాతవార్త :** మండలంలోని నెమలిపురం గ్రామంలో మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకట కృష్ణకుమార్ మాట్లాడుతూ మలేరియా నిర్మూలనతో ఆరోగ్య సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. వచ్చే నెల నుంచి వర్షాకాలం కనుక దోమలు వృద్ధి చెందకుండా మీ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, బోధకాలు, చికెన్ గున్యా, పిల్లలకు మెదడువాపు వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వెంకటకృష్ణకుమార్ తెలియజేశారు. ఈ ర్యాలీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, దోమలు పుట్టకుండా అదుపు చేయాలన్నారు. ఇంటి పరిసరాల్లో పనికిరాని, పగిలిపోయిన, వాడని వస్తువులను, తాగేసిన కొబ్బరి బొండాలు, టీ కప్పులు, పాత టైర్లు లేకుండా చేయడం వల్ల వర్షపునీరు నిల్వ లేకుండా చూసుకోవచ్చని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ లక్ష్మిదుర్గా, తేజశ్వని, ఏఎన్ఎంలు నాగమణి, మేరీ, హెల్త్ అసిస్టెంట్ రాజు, సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# తండాల్లో ఏఐబిఎస్ఎస్ గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు

**ఈపూరు, జూన్3, ప్రభాతవార్త:** ప్రతి తండా గ్రామాల్లోని బంజారా జాతి ప్రజలు ఎదురొ ్కంటున్న సమస్యలు తెలుసుకొని వాటిని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడమే లక్ష్యంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అహర్నిశలు శ్రమిస్తుందని అందులో భాగంగా ప్రతి తండాలో పెద్దలు, యువకులతో గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రా ష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు (ఏఐబిఎస్ఎస్) జటావతు రాంబాబునాయక్ తెలిపారు. రాంబాబునాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రగొండతండాలో ఏఐబిఎస్ఎస్ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం శనివారం జరిగింది. ప్రెసిడెంట్‌గా గోవిందునాయక్, వైస్ ప్రెసిడెంట్‌లుగా వి. ఆంజనేయులునాయక్, ఆర్. సోమ్లానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామవతు జీవాల నాయక్, జాయింట్ సెక్రటరీలుగా బి. రమేష్‌నాయక్, వి. కొండనాయక్, ఆర్. రమేష్‌నాయక్‌లు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జటావతు రాంబాబునాయక్ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. బంజారా జాతి ప్రజలు చైతన్యవంతులై ప్రతి తండా గ్రామాల్లో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యలు పరిష్కరించుకునే దిశగా కమిటీ సభ్యులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వినుకొండ నియోజకవర్గ ప్రెసిడెంట్ ఎ. కోటేశ్వరరావునాయక్, ప్రధాన కార ్యదర్శి శ్రీనునాయక్ మాస్టర్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాముడునాయక్, ట్రెజరర్ ఏడుకొండలు మాస్టర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బాబుమంజులాబాయి, శివాజీ మాస్టర్, గోవిందు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాగారపు యల్లమ్మతల్లి కొలుపులు

**నూజెండ్ల, జూన్3, ప్రభాతవార్త:**

నూజెండ్ల, జూన్3, ప్రభాతవార్త: మండలంలోని పాతచెర్వుకొమ్ము పాలెం గ్రామంలో నాగారపు యల్లమ్మతల్లి కొలుపులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. భక్తులు, ప్రజలు యల్లమ్మతల్లికి పొంగళ ్ళ చేసి మొక్కులు తీర్చుకున్నారు. నర్సరావుపేట ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు, గ్రామస్తులు వారిని శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి, సన్మానించారు.



# చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

**సత్తెనపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** పట్టణంలోని రఘురాంనగర్ కాలనీలో తెలుగు మహిళలు ఆధ్వర్యంలో శనివారం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, తెలుగు మహిళలు పాలడుగు వాణి, నర్రా సుజాత, కోనంకి సాహిత్య, వై.విజయ,, చుక్కపల్లి శాంతకుమారి, సుమతి, కోమటినేని శ్రీనివాసరావు, కట్టా రమేష్, కోయ లక్ష్మయ్య, వై.విజయ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



# కొనసాగుతున్న అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ భవన్ వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ శనివారం 231వ రోజుకు చేరుకుంది. అన్న క్యాంటీన్ వద్ద నిరుపేదలతో పాటు పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు నాణ్యమైన భోజనం ఉచితంగా అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ ఏర్పాటుతో పేదల ఆకలి తీరుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కన్నాకు అభినందనల వెల్లువ

**సత్తెనపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన కన్నా లక్ష్మీనారాయణకు పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీకి చెందిన పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కన్నాను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. దుశ్శాలువాలను కప్పి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో కన్నా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీని గెలిపించేందుకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఆయనకు హామీ ఇస్తున్నారు.



# నిరుపేదలకు భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా పట్టణానికి చెందిన భక్తురాలు శనివారం పలువురు నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు భోజన ప్యాకెట్లను అందజేసింది. ఈ సందర్భంగా భరతమాత పథకం రూపశిల్పి దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతల యొక్క దాతృత్వంతో 534 రోజులుగా అన్నప్రసాద వితరణ విర్విఘ్నంగా జరుగుతుందన్నారు. దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**సత్తెనపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ గుంటూరు, పల్నాడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. మండలంలోని భట్లూరు గ్రామంలో ఐసిడిఎస్, దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నప్ప మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను అంగన్‌వాడీ సెంటర్‌లో చేర్పించి ప్రాథమిక విద్య నేర్పించేందుకు కృషి చేయాలన్నారు. 6వ తరగతిలో తల్లిదండ్రులు తమ పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న విద్యాకానుక, అమ్మఒడి, వసతి దీవెన, విదేశీ విద్యను పొందాలంటే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎం.రమాదేవి, ఎన్.మేరీ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# కౌలు దారులు 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**క్రోసూరు, జూన్ 3 ప్రభాతవార్త :**

పొలాలను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్న కౌలు రైతులు కౌలు కార్డుల కోసం ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఎవరైనా రైతులు 2023-2024 సంవత్సరానికి గాను పొలాలను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారో సొంత పొలం ఉన్నవారు వేరే వారి పొలం చేయుచున్నా, పొలం లేని రైతులు కౌలుకు చేయుచున్నా కార్డులు పొందేందుకు అర్హులని తెలిపారు. కౌలు కార్డు పొందుటకు దరఖాస్తు తీసుకొని రైతు భరోసా కేంద్రంలో గాని, పంచాయితీ కార్యాలయంలో గాని ఈ నెల 30లోగా అందజేయాలన్నారు.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూన్ 3 ప్రభాతవార్త:** అనారోగ్య కారణాలతో ఎవరూ అధైర్య పడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఐదుగురు సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా రూ. 5.90 లక్షల విలువైన చెక్కులు మంజూరయ్యాయి. వీటిని శనివారం ఎమ్మెల్యే పీఆర్కే పట్టణంలోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పేదలను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### మాచర్ల రూరల్ ఎస్ఐ రాజశేఖర్

**మాచర్ల, జూన్ 3 ప్రభాతవార్త:** మద్యం సేవించి ఎవరూ వాహనాలు నడపవద్దని మాచర్ల రూరల్ ఎస్ఐ రాజశేఖర్ సూచించారు. శనివారం రూరల్ స్టేషన్ పరిధిలో రోడ్ల వెంట మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇటీవల కాలంలో ఓపెన్ డ్రింగ్, డ్రంకెన్ డ్రైవ్ కింద 19 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. రోడ్ల పక్కన మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీజేపీ చేతగానితనం వలనే రైలు ప్రమాదం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి

**కారంపూడి, జూన్ 3 ప్రభాతవార్త:** బీజేపీ చేతగానితనం వలనే ఒరిస్సా రైలు ప్రమాదం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కారంపూడిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైలు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖా మంత్రి తక్షణమే పదవికి రాజీనామా చేయాలన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలన్నారు. రైలు ప్రమాదంలో 300 మంది దాకా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదానికి ప్రధాని మోదీ సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జీవీ సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాజారావు, సాగర్‌బాబు తదితరులు ఉన్నారు.



# అనిల్ యాదవ్ మృతి బాధాకరం

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, జూన్ 3 ప్రభాతవార్త:** మండలంలోని భట్టువారిపల్లెకు చెందిన దంతం అనిల్ యాదవ్ మృతి బాధాకరమని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం అనిల్‌యాదవ్ కుటుంబసభ్యులను బ్రహ్మారెడ్డి పరామర్శించారు. మొరుబోయిన బ్రహ్మయ్య సహకారంతో రూ. 20 వేలను బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబసభ్యులకు అందించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలందరికీ ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. వారికి ఎటువంటి సమస్య ఎదురైనా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



# పారదర్శకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, జూన్ 3 ప్రభాతవార్త:** కులం, మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పాదర్శకంగా అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన కారంపూడిలో నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెలేనయ పీఆర్కే పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నవరత్నాలు అందిరికీ అందించాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షక్ షఫి, కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ యేసోబు, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, వేముల పద్మ లింగయ్య, చీతిరాల వెంకటకోటేశ్వరరావు, మిత్తింటి సాంబశివరావు, గుండా శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, చల్లా వీర్ల వరప్రసాద్, పంగులూరి రామకృష్ణయ్య, ఒగూరి రామయ్య, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, డీటీ కీర్తి సుధాస్రవంతి, సీఐ దార్ల జయకుమార్, ఎస్ఐ రామాంజినేయులు, పంచాయతీ కార్యదర్శి కసిన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ కమీషనర్లు క్షేత్ర స్థాయిలో పారిశుధ్య నిర్వహణ తీరును పర్యవేక్షించాలి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 3, ప్రభాతవార్త**

జోనల్ కమీషనర్లు ప్రతి రోజు ఉదయం క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ తీరును పర్యవేక్షించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పశ్చిమ నియోజక వర్గం, 53వ డివిజన్ పరిధి లోని జెండా చెట్టు సెంటర్, డ్రైన్ వేణి, గణపతి రావు రోడ్డు పలు ప్రాంతాల్లో ఆయన శనివారం ఉదయం అధికారులతో కలిసి పర్యటించారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ నందలి మురుగునీటి పారుదల విధానం, పారిశుధ్య నిర్వహణ తీరును పర్యవేక్షించిన అధికారులను వివరాలడిగి తెలుసోకిన, స్థానిక ప్రజలకు ఎదరవుతున్న ఇబ్బందులను స్థానిక కార్పొరేటర్ కమీషనర్ దృష్టికి తీసుకునాగా వాటిని పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డివిజన్ పరిధి ప్రాంతాల్లో సైడ్ డ్రెయిన్స్ నందు మురుగు నీటి పారుదల విధానాన్ని పరిశీలించి వర్షపు నీటి ప్రవాహానికి డ్రెయిన్ నందు అడ్డంగా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి మురునీరు, వర్షపు నీటి ప్రవాహం సక్రమంగా పారే విధంగా చూడాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. డివిజన్ అభివృద్ధి పర్చడంలో భాగంగా అధికారుల సమన్వయంతో ప్రజలకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని దానిలో భాగంగా నేటి ఈ పర్యటన ద్వారా ప్రజలు పేర్కొన్న ప్రధాన సమస్యలైన డ్రైనేజీలు, వర్షపునీరు రావడం వలన జెండా చెట్టు సెంటర్, డ్రైన్ వేణి, గణపతిరావు రోడ్డు ఏరియాల్లో సైడ్ డ్రెయినేజీలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నీరు లాగకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పరిసర ప్రాంతాల్లోని సైడ్ డ్రెయిన్ ద్వారా మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, పాడైన డ్రెయిన్లకు మరమ్మత్తులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ, ఎఇ నారాయణమూర్తి, ప్రజారోగ్య అధికారులు, శానిటరీ ఇనస్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ శివశంకర్

**విజయపురిసౌత్, జూన్ 3 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ మాచర్ల మండలంలోని చింతలతండా గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, రాష్ట్ర యస్.టి.కమిషన్ సభ్యులు వడితే శంకర్‌నాయక్‌లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా యస్.టి.కమిషన్ సభ్యులు వడితే శంకర్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని అభివృద్ధి చేసేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. విద్య ప్రధాన ఆయుధమని తెలిపారు. ఎస్టీలు వెనుకబడిన ప్రతి ఒక్కరిని అభివృద్ధి పరిచేందుకు ముందుకు వెళ్ళేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ సమస్యలను సచివాలయంలో తెలియజేయాలన్నారు. ఆశ వర్కర్ రమావత్ లీలావతి మృతిచెందగా వారి కుటుంబానికి మూడు సెంట్ల స్థలాన్ని, రెండు ఎకరాల భూమిని, ఒకరికి ఉద్యోగాన్ని అందజేశారు. మార్చి 3వతేదీన పిడుగుపాటుకు గురైన సైదా నాయక్‌కు రూ.లక్ష చెక్కును అందించారు. గ్రామానికి చెందిన నగేష్‌కు పదవ తరగతిలో 555 మార్కులు రాగా ఆ విద్యార్థికి చదువు నిమిత్తం రూ.50 వేలు అందిస్తానని కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి డాక్టర్ లేదా కలెక్టర్‌ల ఉన్నల స్థానాలలో ఉండాలని ఆకాంక్షించారు. మున్ముందు చదువుల్లో ఎవరైతే ఉత్తీర్ణత సాధిస్తారో వారికి తనవంతు సహాయం ఎప్పుడు ఉంటుందన్నారు. ఇది విన్న తండా గ్రామ ప్రజలు, విద్యార్థులు తమ కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా విచ్చేసిన వారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ వరలక్ష్మి, ఆర్డీవో అద్దెయ్య, ప్రత్యేక అధికారి గభ్రునాయక్, తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ కోటేశ్వరరావు, ఎంఈఓ వేముల నాగయ్య, ఏఈ సురేంద్ర, ఆలిండియా బంజారా సేవ సంఘ్ అధ్యక్షులు భీమ నాయక్, ఉపాధ్యక్షులు వెంకటేష్‌నాయక్, సర్పంచ్ శ్రీను నాయక్, ఎంపిటిసి సీత, బుజ్జినాయక్, పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ధర్మవరంలో వైద్యశిబిరం

**దుర్గి, జూన్ 3, ప్రభాతవార్త :** దుర్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం ధర్మవరంలో వైద్యశిబిరం జరిగింది. పిహెచ్‌సి వైదా ్యధికారి డాక్టర్ సతీష్ 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. 13 మంది గర్భిణీ స్త్రీలకు ప్రతే ్యక వైద్యపరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రస్తుత వేసవిని తట్టుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికంగా నీటిని త్రాగాలని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్త పడాలన్నారు. శిబిరంలో రెహమాన్, ఎయన్‌యం, ఆశాలు పాల్గొన్నారు.



# సచివాలయాన్ని సందర్శించిన పల్నాడు జిల్లా కలెక్టర్

**విజయపురిసౌత్, జూన్ 3 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ చింతలతండా గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, యస్.టి.కమిషన్ సభ్యులు వడితే శంకర్‌నాయక్‌లు శనివారం సందర్శించారు. ముందుగా సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులందరిని పరిచయం చేసుకున్నారు. వారి పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. డ్రస్ కోడ్ ఉపయోగించాలని సూచించారు. అనంతరం జనన, మరణ, వివాహ రికార్డులను పరిశీలించారు. బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నారా అని, ఏరోజుకారోజు ప్రతి ఒక్క విషయాన్ని రికార్డులో నమోదు చేయాలన్నారు. వర్మీ కంపోస్టును త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అద్దెయ్య, ఎంపిడిఓ కోటేశ్వరరావు, ప్రత్యేక అధికారి గభ్రునాయక్, తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ కోటేశ్వరరావు, ఎంఈఓ వేముల నాగయ్య, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.



# పసుమర్రు హైస్కూల్‌కు ప్రయోగశాలకు కావలసిన పరికరాలు అందచేత

**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** మండలంలోని పసుమర్రు మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌కు గ్రామానికి చెందిన యార్లగడ్డ దంపతులైన వెంకటేశ్వరరావు, కల్పనలు పాఠశాల ప్రయోగశాలకు ఉపయోగపడే అనేక రసాయనిక పదార్ధాలు, పరికరాలను శనివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ యాసిన్, పాఠశాల పూర్వవిద్యార్థి సంఘనాయకులు గద్దె హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబుచే కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు సర్టిఫికేట్లు పంపిణీ

**సంతనూతలపాడు, జూన్ 3, ప్రభాతవార్త**

సంతనూతలపాడులో ఆర్యవైశ్య కళ్యాణ మండపం సమీపంలో గత నెల రోజుల పాటు నూతలపాటి లక్ష్మయ్య, సుబ్బాయమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఈనెల 4న ఆదివారం ఉదయం 10.30గంటలకు సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు సర్టిఫికేట్లను పంపిణీ చేయనున్నట్లు ఎన్ఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నూతలపాటి నాగేశ్వరరావు తెలిపారు.

# పోలీసు శాఖచే వివాదాల ఫ్లెక్సీలు తొలగింపు



**సంతనూతలపాడు, జూన్ 3, ప్రభాతవార్త**

సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో వైసీపీ, టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివాదాల ఫ్లెక్సీలకు శనివారం సంతనూతలపాడు ఎమ్మెల్యే వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో వాటిని తొలగించి ఫుల్‌స్టాప్ పెట్టించారు. మొదట సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పర్యవేక్షణలో పేదలకు, పెత్తం దారులకు మధ్య జరిగే యుద్ధంపై సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ తరుపున ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీనిపై మండల జనసేన అధ్యక్షులు కుమార్ ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎస్సై ఆంజనేయులకు దానిని తొలగించాలని ఫిర్యాదును అందజేశారు. కాగా ఎస్సై దీనిపై చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. కాగా శనివారం నాడు ఆయా వైసీపీ ఫ్లెక్సీని తొలగించకపోవడంతో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బి.విజయకుమార్ ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర, బాబాయి గొడ్డలికి బంగారు భవిష్యత్తుకు యుద్ధం అనే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీనిపై టీడీపీ, వైసీపీ మధ్య వివాదాలు నెలకొంది. ఎస్సై ఆంజనేయులు రెండు పార్టీల వారితో మాట్లాడి ఆయా ఫ్లెక్సీలను తొలగించారు. దీంతో వివాదాల ఫ్లెక్సీలకు పోలీసు శాఖ ఫుల్‌స్టాప్ పెట్టించారు.

# సీపీఐ నేత రామారావుకు పలువురు ఘననివాళి

**సంతనూతలపాడు, జూన్ 3, ప్రభాతవార్త**

మండలంలోని పేర్నమిట్టలో గల శాంతినగర్‌లో సీపీఐ నాయకులు, ఆదర్శ కమ్యూనిస్టు దాసరి రామారావుకు పలువురు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ప్రజానాట్య మండలి కళాకారుడిగా శాంతినగర్ శాఖ కార్యదర్శిగా నిరంతరం పేద ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి సీపీఐ నేత రామారావు అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆర్.వెంకటరావు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆర్.రామకృష్ణ, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ కార్యదర్శి ఎన్.మురళీ, మండల కార్యదర్శి ఎం.అంజయ్య, సీపీఎం నాయకులు రాయుడు, మోహన్, వెంకటేశ్వర్లు, పెద్దబాబు తదితరులు పాల్గొన రామారావుకు నివాళ్ళులర్పించిన వారిలో ఉన్నారు.



# ఒరిస్సా రైలు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### --బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు కలెక్టరేట్, జూన్ 3, ప్రభాతవార్త :**

ఒరిసా ్సలో జరిగిన ఘోరరైలు ప్రమాద దుర్ఘటన అత్యంత బాధాకరమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. మూడు రైళ్ళు డికొన్న ఘటనలో 278మంది ప్రయాణీకులు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాద ఘటనలో ఇప్పటివరకు గాయపడిన 1100మంది క్షతగాత్రులకు మెరుగైనా వైద్యసేవలు అందించేలా ప్రభుత్వాలు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైలు ప్రమాద ఘటనలో చేపడుతున్న సహాయక చర్యలను ముమ్మరం చేసి ప్రాణ నష్టాన్ని నివారించేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. దేశ చరిత్రలోనే ఒరిసా ్స రైలు ప్రమాద ఘటన అతిపెద్ద దుర్ఘటనగా అభివర్ణి ంచారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10లక్షల ఆర్థికసాయాన్ని రూ.25లక్షలకు పెంచి వారి కుటుంబ సభ్యులో ఒకరికి ప్రభుత్వ ఉదో ్యగం ప్రకటించాలని తోట డిమాండ్ చేశారు. రైలు ప్రమాద ఘటనపై కేంద్ర సమగ్ర విచారణ చేపట్టి ఇది మానవ తప్పిదమా లేక తీవ్రవాద చర్య అన్న కోణంలో దర్యాప్తు చేపట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత ్స పొందుతున్న ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలిచి సహాయక చర్యల్లో పాల్గొనాలని బిఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. బాలాసోర్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన యువత మానవత్వాన్ని చాటి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యం చిరుధాన్యాలతో సాధ్యం

### -మేడికొండూరు సిఐ వాసు

**మేడికొండూరు, జూన్ 3, ప్రభాతవార్త :** సంపూర ్ణ ఆరోగ్యం చిరు ధాన్యాలతో సాధ్యమని మేడికొండూరు సిఐ వాసు అన్నారు. యాంత్రిక జీవితం గత రెండు వారాలుగా జరుపుతున్న వివిధ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా చిరుధాన్యాలపై ప్రదర్శన భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కమ్యూనిటి సైన్సెస్, లామ్ మరియు ఫేస్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో




ఎనా ్నరై ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంలో మేడికొండూరు పరిధిలోని విశదల ఎన్నారై కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ చిరుధాన్యాలు, చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్ధాలపై నిర్వహించిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అతిథులుగా మేడికొండూరు మండలం సిఐ వాసు మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణం, ప్రకృతి పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాలని అదేవిధంగా చిరుధాన్యాలు యొక్క ప్రాముఖ్యతను గురించి వాటియొక్క ఆవశ్యకతను గురించి అలాగే శారీరక శక్తిని అందించడంలో బాగా తోడ్పాటు అందిస్తామని విద్యార్థులకు సిఐ వాసు క్షుణ్ణంగా వివరించారు. కాలేజ్ ఆఫ్ కమ్యూనిటి సైన్సెస్ అధ్యాపకులు అనురాధ చిరుధాన్యాలను మన జీవన విధానంలో ఎలా వినియోగించుకోవాలని అవి అందించే తక్కువ కార్బొహైడ్రెట్స్, పైబర్, పీచు పదార్థం చాలా ఎక్కువగా ఉండటం వల్ల అత్యధిక రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నెహ్రూ యువకేంద్ర గుంటూరు జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ గత మిషన్ లైఫ్‌లో భాగంగా పర్యావరణ రక్షణపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునా ్నమని తెలిపారు. ఫేస్ సొసైటీ అధ్యక్షులు శిరీష మిషన్ లైఫ్ పర్యావరణానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించగా అతిథులందరూ ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేట్ ది సొసైటీ అధ్యక్షులు ఎస్కెబిఎస్ అనా ్సరి, పేస్ సొసైటీ సెక్రటరీ పారుపల్లి రమేష్, ఎన్నారై కాలేజీ ప్రిన్సిపాల్ కోట శ్రీనివాసు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.రవికుమార్, యాజమాన్యం, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు వీణా విజయరామరాజు

**గుంటూరు విద్య, జూన్ 3, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మాజి ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు వీణా విజయరామరాజు శతజయంతి సందర్భంగా ఎస్టీయు భవన్, గుంటూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా ఎస్టీయు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు, అవిశ్రాంత పోరాట యోధుడు, ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు వీణా విజయరామరాజు అని కొనియాడారు. విజయరామరాజు ఉపాధ్యాయ వాణి సంపాదకుడిగా పోస్టుకార్డు తప్ప ఏ సమాచార వ్యవస్థలేని రోజుల్లో వాణి సహకారంతో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి ఈనాటి ఉద్యమాలకు దిశానిర్దేశం చేశారన్నారు. ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, సెలవులు, మంచి జీతభతా ్యలు, పదవి విరమణ తర్వాత పెన్షన్ వంటివన్నీ గతంలో పనిచేసిన నాయకులు మనకు వరంగా ఇస్తే కడుపు నిండిన మనం ఉద్యమాలను అలసత్వం చేసి వాటిని ఒక్కొక్కటిగా కోల్పోతున్నామని, కోల్పోతున్న వాటిని తిరిగి దక్కించుకోవడానికి మనం వీణా విజయరామరాజును ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలకు పునరంకితం కావాలని కోరారు. ఈ సందర్భంగా వీణా విజయరామరాజు చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్లు డిఏ జోసఫ్, ఏంపి సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు పేరేచర్ల శ్రీనివాసరావు, కెవి రమణ, బి.విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.




# ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్మాణ పనులు జరగాలి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 3, ప్రభాతవార్త**

స్వరాజ్య మైదానంలో చేపట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల్లో గ్రానైట్ మార్బుల్స్ డిజైన్లను శనివారం మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుoడ్కర్ పరిశీలించి, ఎక్కడ ఎటువ oటి పొరపాట్లు జరుగకుండా నిర్మాణ పనులు కొనసాగించాలని డిజైనర్స్‌ను ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్‌పాత్, ల్యాండ్‌స్కేప్, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని ఆదేశించారు. పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా విగ్రహ నిర్మాణ పనులు జరగాలని ఆయన సిబ్బందికి, కాంట్రాక్టర్లకు సూచించారు.





# పట్టాలపై మరణమృదంగం



# భద్రతా రాహిత్యంలోకి రైలుప్రయాణం?

## రక్షిత వ్యవస్థలున్నా.. కరవవుతున్న భద్రత

## మానవ తప్పిదాలకు తోడు గాడితప్పుతున్న సిగ్నలింగ్ వ్యవస్థ

## వరుస ఘటనలు జరుగుతున్నా వీడని నిర్లక్ష్యం!



**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** సామాన్యులకు చవకైన. మెరుగైన రవాణా సౌకర్యం అందిస్తున్న రైల్వే వ్యవస్థ ముందు వరుసలో వుందనడంలో ఎలాంటి సం దేహం లేదు. బ్రిటీష్ కాలం నాటి నుంచి నేటి వరకు రవాణా రంగంలో ఎన్నో మార్పులు, మరెన్నో ఆవిష్కరణలు వచ్చినా రైలు సర్వీసులపై ప్రజల మమకారం నేటికీ చెక్కు చెదరలేదంటే అందుకు అనేక కారణాలు వున్నాయి. కానీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరువాత కూడా రైల్వేలో మానవ తప్పిదాలతో పాటు సిగ్నలింగ్ వ్యవస్థ గాడితప్పుతుండడం వల్ల వరుసగా ప్రమాదాలు జరుగుతుండడం శోచనీయమైన అంశంగా చెప్పాలి. ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యం వల్ల హోరా నుంచి చైన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొని పట్టాలు తప్పడం, ఇదే సమయంలో ఎదురుగా బెంగళూరు నుంచి హౌరా వస్తున్న మరో రైలు పట్టాలు తప్పిన కోరమండల్ రైలును ఢీకొనడంతో 300 మంది వరకు ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. రైల్వే చరిత్రలో ఇటీవల కాలంలో ఇంతటి ఘోర ప్రమాదం జరగలేదని చెప్పాలి. అయితే రైలు ప్రమాదాలను నివారించేందుకు కొత్తగా అందుబాటులో తీసుకువచ్చిన కవచ్ అనే వ్యవస్థ కోల్‌కతా వైజాగ్ మార్గంలో ఇంకా అమల్లోకి రాలేదని రైల్వే అధికారులు చెబుతున్నారు. కవచ్ అందుబాటులోలేని ప్రాంతం అలావుంచితే హైదరాబాద్ వంటి సురక్షిత ప్రాంతంలో 2019 నవంబర్ నెలలో కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఓ ఎక్స్‌ప్రెస్ రైలును ఎంఎంటిఎస్ రైలు ఢీకొనడం ఈ ఘటనలో ఎంఎంటిఎస్ లోకో ఫైలట్ మరణించడం అప్పట్లో ఈ దుర్ఘటనకు ఎంఎంటిఎస్ రైలును నడిపిన డ్రైవర్ చంద్రశేఖర్ తప్పిదం కారణమని ప్రాథమికంగా తేలింది. కాచిగూడలో రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనకు ముందు తెలంగాణలోని అనేక చోట్ల పలు రైళ్లు ఎదురెదురుగా వచ్చి చివరి నిమిషంలో ఆగిపోయిన ఉదంతాలు, డ్రైవర్ లేకుండానే కొన్ని రైళ్లు పరుగులు పెట్టిన ఘట నలు అనేకం వున్నాయి. ఇదే సమయంలో రైల్వే సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అనేక రైలు ప్రమాదాలు జరిగిన ఘటనలూ వున్నాయి. ఇలా వరుసగా రైలు ప్రమాదాలు జరుగుతున్నా రైల్వే శాఖ మొద్దు నిద్ర వీడడం లేదని ప్రయాణీకుల నుంచి విమర్శలు వస్తున్నాయి.

పద్నాలుగేళ్ల క్రితం జరిగిన ఘటన ఇది. గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు వరంగల్ స్టేషన్‌లో ఆగాల్సి వుండగా ఆగకుండా వేగంగా ముందుకు దూసుకుపోయింది. ఈ ఘటనతో రైలు ప్రయాణీకులు ఒక్కసారిగా షాక్‌కు గురై తేరుకునేలోపే ఈ రైలు ముందుకు వెళ్లి డెడ్ ఎండ్‌ను దాటి అక్కడే వున్న బ్రిడ్జికిందకు పడింది. ఈ ఘటనలో రైలు ఇంజన్ మాత్రమే కింద పడగా ఈ సమయంలో రోడ్డుపై చేపలు అమ్ముకుంటున్న ఆరుగురు మత్స్యకారులు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. అయితే అదృష్టవశాత్తూ రైలు ప్రయాణీకులకు ఏమీ కాలేదు. దీనిపై విచారించగా తేలిన నిజం ఏమిటంటే శాతవాహన రైలును నడిపిన డ్రైవర్ సరైన సమయంలో బ్రేకులు వేయలేదు. ఇలా చేయక పోవడానికి క్యాబిన్‌లో అతనితో పాటు మరో నలుగురు స్నేహితులు వుండడం, వారంతా విజయవాడ నుంచి కబుర్లు చెబుతూ వస్తుండడం వల్ల డ్రైవర్ మాటల్లో బ్రేకులు వేయడం మరచిపోయాడు. డ్రైవర్ తప్పిదం కారణంగా రైలు ప్రమాదానికి గురి కాగా ఆరుగురు మత్స్యకారులు అన్యాయంగా మృత్యువాతపడ్డారు. ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. వరంగల్ ఘటన అలా వుంచితే అంతకు ముందు ఉమ్మడి మెదక్ జిల్లా జహీరాబాద్‌లో మహారాష్ట్ర, కర్నాటకల నుంచి రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎదురెదురుగా వచ్చాయి. రెండు రైళ్లలో రెండు వేల మందికి పైగా ప్రయాణీకులు వున్నారు. అయితే రెండు రైళ్ల డ్రైవర్లు దూరం నుంచే ప్రమాదాన్ని పసిగట్టి బ్రేకులు వేస్తూ రావడంతో 20 మీటర్ల దూరంలో రెండు రైళ్లు ఎదురెదురుగా వచ్చి ఆగిపోయాయి. ఒక వేళ డ్రైవర్లు అప్రమత్తం కాకుండా వుంటే దేశ చరిత్రలోనే అతి పెద్ద రైలు ప్రమాదం జరిగి వుండేది. అంతకు ముందు శంకర్‌పల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదంలో 20 మంది మరణించగా మానవ తప్పిదం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని తేలింది. దీనికి ముందు అనంతపురం జిల్లాలో ఆగివున్న హుబ్లీ ఎక్స్ ప్రెస్‌ను వెనుక నుంచి వచ్చిన గూడ్స్ రైలు ఢీ కొనడంతో 20మంది ప్రయాణీకులు మరణిం చారు. ఈ దుర్ఘటనకు కాచిగూడ లోకో ఫైలట్ తరహాలో గూడ్స్‌రైలు డ్రైవర్ తప్పిదమని తేలింది. ఇకనాలుగేళ్ల క్రితం ఒడిషాలో విద్యుత్ లైన్‌ను మరమ్మత్తులు చేస్తున్న ఓ రైలును అదే లైన్‌లో వచ్చిన మరో ఎక్స్‌ప్రెస్ రైలు ఢీ కొంది. ఈ ఘటనలో ఆరుగురు కార్మికులు దుర్మరణం చెందారు. దీనికి కూడా మానవ తప్పిదం కారణంగా తేలింది. ఇక హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల పరిధుల్లో పలుమార్లు ఎక్స్‌ప్రెస్ రైళ్లు, గూడ్స్ రైళ్లు,ఎంఎంటిఎస్ రైళ్లు పట్టాలు తప్పిన ఉదంతాలు అనేకం వున్నాయి. ఇదే సమయంలో రైళ్లుపరస్పరం ఢీకొన్న ఘటనలు, డెడ్ ఎండ్‌ను దాటి కిందకు దూసుకుపోయిన ఉదంతాలూ వున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందనే దానిపై రైల్వే అధికారులు విచారణచేస్తున్నా ఈ తరహా ఘటనలు మరో సారి పున రావృత్తం కాకుండా చూడలేక పోతుండడం గమనార్హం.

ఇక తాజా ఘటన వరకు వస్తే ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ వద్ద శుక్రవారం రాత్రి 20 నిమిషాల వ్యవధిలో మూడు రైళ్లు ఢీకొనడం దేశ వ్యాప్తంగా సం చలనం రేపింది. ఈ ఘటనలో రెండు రైళ్లు ప్యాసింజర్లవి కాగా ఒకటి గూడ్స్ రైలు. ఈ దుర్ఘటన ఎలా జరిగిందనేదానిపై శనివారం మధ్యాహ్నం వరకు రైల్వే అధికారులు మీడియాకు స్పష్టత ఇవ్వలేకపోయారు. చివరగా స్థానిక అధికారులు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలంతో హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఈ స్టే షన్‌లో మెయిన్ లైన్‌కు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొందని తేలింది. దీంతో ఈ రైలు బోగీలు పట్టాలు తప్పి పక్కనే వున్న మరో లైన్ పై పడిపోయాయి. ఇదే సమయంలో ఎదురుగా బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న మరో రైలు ఈ బోగీలను ఢీకొని ఆ రైలు బోగీలు కూడా కొన్ని పట్టాలు తప్పాయి. దీంతో ప్రాణ నష్టం అధికంగా జరిగింది. బహనాగ్‌లో జరిగిన ప్రమాదానికి సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యానికి తోడు మానవ తప్పిదం వున్నట్లు రైల్వే శాఖ ప్రాథమిక విచారణలో తేలిందని సమాచారం. కోరమండల్ రైలు మెయిన్ లైన్‌కు బదులు లూప్ లైన్‌లో ఎలా వెళ్లిందనే దానిపై స్పష్టత లేదు.

సిగ్నలింగ్‌లో మెయిన్ లైన్ వున్నా ఆ రైలు లూప్‌లైన్‌లో ఎలా వెళ్లిందనేది మిస్టరీగా వుంది. ఇక ఈ రైలు ప్రమాదానికి గురైన వెంటనే దీనిపై అధికారులు అప్రమత్తం అయి వుంటే బెంగళూరు నుంచి వస్తున్న రైలును బహనాగ్ స్టేషన్‌కు రాక ముందే నిలువరించే వీలుండేది. ఈ విషయంలో రైల్వే అధికారులు విఫలమయ్యారు. ఆఖరుకు కోరమండల్ రైలు దుర్ఘటనలో సురక్షితం గా బయటపడ్డ వారు కూడా దీనిపై కనీసం పోలీసులకు కానీ రైల్వే అధికారులకు కానీ సమాచారం ఇచ్చివున్నా ప్రమాద తీవ్రత ఇంతగా వుండివుండేది కాదని నిపుణులు అంటున్నారు. మొత్తం మీద బహనాగ్ దుర్ఘటనలో సిగ్నలింగ్ వ్యవస్థ లోపాలతో పాటు మానవ తప్పిదం వుందని తేలింది.

# కోరమాండల్‌కు ప్రమాదం 20యేళ్లలో మూడుసార్లు

## రెండు ఒడిశాలోనే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్3:** ఒడిశాలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. దేశంలో జరిగిన అతిపెద్ద రైలు ప్రమాద ఘటనల్లో ఒకటిగా నిలిచింది. శుక్రవవారం నాటి ఘటనతో కలిపి ఇదే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గడిచిన 20 ఏళ్లలో మూడు సార్లు ప్రమాదానికి గురైంది. హవ్‌డా-చెన్నై మధ్య నడిచే ఈ రైలు.... మూడుసార్లూ చెన్నై వెళ్లే క్రమంలోనే ప్రమాదం చోటుచేసుకుంది. అదీ మూడుసార్లూ శుక్రవారం రోజే ప్రమాదం జరిగింది. ఇందులో రెండుసార్లు ఒడిశాలో, ఒకసారి ఏపీలో జరిగింది. 2022 మార్చి 15న చెన్నై వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఏపీలోని నెల్లూరు వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 8 బోగీలు పట్టాలు తప్పాయి. అప్పట్లో ఎవరూ మరణించనప్పటికీ...100 మంది వరకు గాయపడ్డారు. నెల్లూరు వద్ద రైలు పట్టాలు సరిగా లేకపోవడం ప్రమాదానికి కారణమైంది. 2009ఫిబ్రవరి 13న ఒడిశాలోని జైపూర్ జిల్లాలో ఇదే రైలు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 13 బోగీలు పట్టాలు తప్పాయి. 16 మంది మృతి చెందగా.. 200 మంది గాయపడ్డారు.

మళ్లీ 14ఏళ్ల తర్వాత 2023 జూన్ 2న ఒడిశాలోలని బహానగా బజార్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో ప్రమాదానికి గురైంది. 11కోచ్‌లు పట్టాలుతప్పగా..దాదాపు 282మరణించారు. దాదాపుగా 1000మంది పైగా గాయపడ్డారు.

# రైలుప్రమాదాలకు నైతికబాధ్యత వహించి రాజీనామా చేసిన రైల్వే మంత్రులు వీరే!



**భువనేశ్వర్, జూన్ 3:** ఒడిశాలో ఘోర రైలు ప్రమాదంలో 288 మంది మృతిచెంది మరో 900 మందికిపైగా తీవ్రగాయాలపాలయి వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ రాజీనామా చేయాలని ప్రధాన ప్రతిపక్షాలన్నీ డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయాలకు ఇది సమయం కాదని విపత్తులో ఆపన్నసాయం అందించాలని అధికార బిజెపి వీరికి హితవచనం చేస్తున్నా రాజీనామా చేయాలన్న డిమాండ్ మరింతగా పెరుగుతోంది. గతంలో కూడా పలువు రురైల్వే మంత్రులు ఘోరప్రమాదాలుజరిగిన సమయంలో నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామాచేసిన సందర్భాలున్నాయి. లాల్‌బహుదూర్ శాస్త్రి, జవహర్‌లాల్‌నెహ్రూ కేబినెట్‌లో రైల్వే మంత్రిగా పనిచేసారు. 1956లో ఆయన హయాంలో రెండు రైలుప్రమాద ఘటనలు జరిగాయి. ఆగస్టులో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ప్రమాదంలో 112మంది మరణించగా లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామా చేయగా నాటి ప్రధాని నెహ్రూ ఆమోదించలేదు. ఆ తర్వాత నవంబరులో తమిళనాడులో జరిగిన రైలు ప్రమాదంలో 144మంది మరణించారు. ఆఘటనతో లాల్‌బహదూర్‌శాస్త్రి రాజీనామాచేయగా ఈసారి నెహ్రూ ఆ రాజీనామాను ఆమోదించారు. ఆ తర్వాత 1999ఆగస్టులో అసోంలో జరిగిన రైలు ప్రమాదంలో 290మంది కన్నుమూసారు ఆసమయంలో నితీష్‌కుమార్‌రైల్వేమంత్రిగా ఉన్నారు. ఆయన అసోం రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ సీఎంగా ఉన్న మమతా బెనర్జీ గతంలో ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో రైల్వేమంత్రిగా పనిచేసారు. 2000వ సంవత్సరంలో రెండు రైలుప్రమాదాలు జరిగితే మమతా నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయగా అప్పటి ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి ఆమె రాజీనామాను ఆమోదించలేదు. 2016లో జరిగిన రైతు ప్రమాదాలకు అప్పటి సురేష్‌ప్రభు నైతికబాధ్యతలను స్వీకరించారు. కొంతసమయంవేచిచూడాలని ప్రధాని మోడీ కోరినా ఆ తర్వాత నెల రోజులకే సురేష్‌ప్రభు మంత్రిపదవి నుంచి వైదొలిగారు.

# రైళ్లకు అదే రక్షా 'కవచం'

## ఆలైన్‌లో 'కవచ్' లేనందువల్లనే కోరమాండల్‌కు ప్రమాదం




**హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త:** రైళ్లలో భద్రత, వాటి సామర్థ్యం పెంపునకు ఉద్దేశించిన స్వదేశీ ప్రపంచస్థాయి సాంకేతికతతో రూపొందించిన రైలు రక్షణ వ్యవస్థ' కవచ్'.ఈ సాంకేతికతో కవచ్' ప్రమాదం జరిగిన మార్గంలో అందుబాటులో లేకపోవడం వల్లే ఘటన జరిగిందని అనుమానిస్తున్నారు. 'కవచ్' అందుబాటులో ఉంటే ప్రమాదం తప్పి ఉండేదని, లేదా నష్టం తప్పేదన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఈ మార్గంలో కవచ్ వ్యవస్థ అందుబాటులో లేదని రైల్వే ఖాఖ ప్రతినిధి అమితాబ్ శర్మ తెలిపారు. 'కవచ్ వ్యవస్థ రైళ్లు ఎదురుగా లేదా వెనుక నుంచి ఢీకొనకుండా చూస్తుంది. రైళ్లు సమీపానికి వచ్చినప్పుడు కవచ్ ఆ రైళ్లను గుర్తించి ప్రమాదం జరగకుండా నివారిస్తుంది. రెడ్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా.. లోకో ఫైలట్ అలాగే రైలును తీసుకెళుతుంటే ఈ కవచ్ వ్యవస్థతో ఆటోమెటిగ్గా బ్రేకులు పడుతాయి. పట్టాలు బాగా లేనప్పుడు ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు ఎదురెదురుగా రైళ్లు వచ్చినప్పుడు కవచ్ వ్యవస్థ వెంటనే గుర్తించి ఆపుతుంది. వంతెనలు, మలుపులు ఉన్నచోట పరిమితికి మించిన వేగంతో రైలును నడుపుతుంటే కవచ్‌లోని రక్షణ వ్యవస్థ స్పందిస్తుంది. రైలు వేగాన్ని నిర్దేశిత వేగానికి తగ్గిస్తుంది. కవచ్ వ్యవస్థతో రైల్వే ఇంజిన్‌లోని క్యాబ్‌లో అమర్చిన స్క్రీన్‌పై ప్రతి సిగ్నల్ కనిపిస్తుంది. రైలు ఎంత వేగంగా కదులుతుంటే లోకో ఫైలట్లు తమ స్క్రీన్‌పై చూడవచ్చు. దట్టమైన పొగ మంచు, వర్షం, క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లో రైళ్ల వేగం నెమ్మదిస్తుంది. వంతెనలు, మలుపులు ఉన్నచోట కవచ్..రైలు వేగాన్ని 10 కిలో మీటర్లకు మించకుండా ఆటోమేటిక్‌గా కంట్రోల్ చేస్తుంది. కవచ్ సాంకేతికతతో 10వేల ఏళ్లలో ఒక తప్పిదం మాత్రమే జరిగే అవకాశముందని, సున్నా ప్రమాదాలే లక్ష్యంగా 'కవచ్'ను అభివృద్ధి చేసినట్లు రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ గతంలో ప్రకటించారు. కవచ్ సాంకేతికతను ఏర్పాటు చేసేందుకు 2021-22 ఏడాది రూ.133కోట్లు, 2022-2023లో రూ.272.30కోట్లు విడుదలయ్యాయి.కాగా దేశవ్యాప్తంగా కొన్ని మార్గాల్లో కవచ్ సిస్టమ్స్‌ను రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. శుక్రవారం జరిగిన ప్రమాద ఘటన మార్గంలో ఈ కవచ్ వ్యవస్థ లేదు. అందుకే ప్రమాద తీవ్రత పెరిగిందనే వాదన.

# లూప్‌లైన్‌లోకి కోరమాండల్

## ప్రమాదానికి ఇదే ప్రధాన కారణం

**ప్రభాతవార్త / న్యూస్‌నెట్‌వర్క్**




రైల్వే నెట్‌వర్క్‌లో రైలుపట్టాలు డౌన్, అప్‌తో పాటు కొన్ని రైల్వే స్టేషన్ల వద్ద లూప్‌లైన్లు ఉంటాయి. అతివేగంతో వెళ్లే సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌ప్యాసింజర్ రైళ్లు అప్, డౌన్ పట్టాల మీదుగా దూసుకు వెళుతుంటాయి. ఇవి చాలా స్టేషన్లలో ఆగకుండా గమ్యం వైపు పరుగులు తీస్తుంటాయి. అయితే ఇదే పట్టాలపై ప్రతి స్టేషన్‌లోను, ఎక్కువ స్టేషన్లలో ఆగుతూ వెళ్లే రైళ్లు, సమీపంలోని నగరాలను కలుపుతూ వెళ్లే ఎంఎంటిఎస్, మెమో రైళ్లు కూడా వెళుతుంటాయి. వీటితో పాటు సరుకు రవాణాకు చెందిన గూడ్స్ రైళ్లు కూడా ప్రయాణం చేస్తూ ఉంటాయి. సూపర్‌ఫాస్ట్, మెయిల్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు వీటిని దాటుకుంటూ వెళతాయి. అప్, డౌన్ రెండు పట్టాలు మాత్రమే ఉంటే నెమ్మదిగా వెళ్లే రైళ్లను, గూడ్స్ రైళ్లను దాటే అవకాశం ఉండదు. ఈ కారణంతో పలు రైల్వేస్టేషన్ల వద్ద లూప్ లైన్లను ఏర్పాటుచేస్తారు. ఆయా మార్గాల్లో ప్రయాణిస్తున్న రైళ్ల సంఖ్యను బట్టి ఒకటి కంటే ఎక్కువ లూప్‌లైన్లు ఉంటాయి. వెనుక నుంచి వచ్చే సూపర్‌ఫాస్ట్ రైలుకు లైన్ క్లియర్ చేయడానికి నెమ్మదిగా వెళ్లే రైళ్లను కొద్దిసేపు లూప్‌లైన్‌లో నిలుపుతారు. స్టేషన్ వద్ద ప్లాట్‌ఫాంకు కలుపుతూ లూప్‌లైన్లు ఉంటాయి. అతివేగంతో వెళ్లే రైళ్లు ఈ స్టేషన్‌లలో ఆగవు కాబట్టి అప్, డౌన్ మెయిన్ లైన్లు ప్లాట్‌ఫాంతో సంబంధం లేకుండా మధ్య నుంచి వెళుతుంటాయి. లూప్‌లైన్‌లో ఒక ప్యాసింజర్ రైలు గాని, సరుకు రవాణా గూడ్స్ గాని ఉన్నప్పుడు స్టేషన్ ఇరువైపులా ఉండే కేబిన్‌లో సిబ్బంది అతివేగంతో వెళ్లే రైలును అప్ గాని, డౌన్ గాని పట్టాలపై నుంచి వెళ్లేవిధంగా పట్టాలను మారుస్తుంటారు. రైలు వెళ్లిపోయిన తరువాత లూప్‌లైన్‌లో ఉన్న రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి మెయిన్ లైన్‌కు వెళ్లి ఆ రైలు గమ్యం చేరుకోవడానికి అవకాశం కల్పిస్తారు. ఈ వ్యవహారంలో రైల్వే సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. సుమారు వంద నుంచి 130 కిలోమీటర్ల వేగంతో సూపర్‌ఫాస్ట్ రైళ్లు పరిగెడుతుంటాయి. ఆ వేగంలో బ్రేకులు వేసే ప్రయత్నం చేస్తే పట్టాలు తప్పే ప్రమాదం ఉంటుంది. శుక్రవారం రాత్రి ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరమాండల్ రైలు లూప్ లైన్‌లోకి రావడం, క్రాసింగ్‌కోసం నిలిపి ఉంచిన గూడ్స్‌ను ఢీకొని పక్కనే ఉన్న పట్టాలపై పడటం, ఆ లైన్‌లో వస్తున్న బెంగళూరు -హవ్‌డా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ గుద్దుకోవడం కేవలం పది నుంచి 20 నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. ప్రయాణీకులకు ఏమి జరిగిందో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ఉండగానే వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

బాలేశ్వర్ జిల్లాలోని మధ్య లైన్ అప్ మెయిన్. ఇందులోనే షాలిమార్ నుంచి చెన్నయ్ వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణించాల్సి ఉంది. గంటకు సుమారు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో కోరమాండల్ ప్రయాణిస్తూ ఈ మార్గంలోకి వచ్చింది. సిగ్నల్ క్లియర్‌గా ఉండటంతో అదేవేగంతో దూసుకు వెళ్లింది. అయితే మానవతప్పిదమా, సిగ్నలింగ్ వ్యవస్థలో లోపమా అన్న విషయం ఇంకా పూర్తి స్థాయి దర్యాప్తు నివేదికలో తేలాల్సి ఉంది. అప్ మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరమాండల్ పొరపాటున లూప్‌లైన్‌లోకి వచ్చేసింది. అదేవేగంతో ముందుకు దూసుకువచ్చి ఆగిఉన్న గూడ్స్ రైలును బలంగా ఢీకొంది. రైలు ఇంజన్ ఏకంగా గూడ్స్ బోగీలపైకి ఎక్కేసింది. అతివేగంతో రావడంతో కోరమాండల్ బోగీలు గాలిలో లేచి చెల్లాచెదురుగా పడ్డాయి. కొన్ని డౌన్ మెయిన్‌లైన్‌పై పడ్డాయి. అదేసమయంలో బెంగుళూరు - హవ్‌డా ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి పట్టాలపై పడి ఉన్న బోగీలను ఢీకొంది. దీనితో ఈ రైలు కూడా ప్రమాదానికి గురైంది. సిగ్నలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండకపోవడంతో ఈ ఘోర ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించినా దీనిపై భిన్న ప్రకటనలు వెలుదుతున్నాయి. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాత్రం పూర్తి స్థాయి దర్యాప్తు నివేదిక వస్తేనే గాని ప్రమాద కారణాలు స్పష్టంగా తెలిసే పరిస్థితి లేదని చెప్పారు. కాగా రైల్వే అధికారులు బాహానాగ్ బజార్ రైల్వే ట్రాఫిక్ ఛార్ట్‌ను పరిశీలిస్తున్నారు. ఛార్ట్ లేఅవుట్‌ను కూడా విడుదల చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో 12 రైళ్లు రద్దు

**హైదరాబాద్ (మెట్టుగూడ), జూన్ 3 ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం బాలాసోర్‌లో జరిగిన కోరమండల్ ట్రైన్ ప్రమాద ఘటనలో దక్షిణ మధ్యరైల్వే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మూడు రైళ్లు ఢీకొని దాదాపు 15 కోచ్‌లు పట్టాలు తప్పాయి. దీని కారణంగా ఆపరేషనల్ కారణాల వల్ల విజయవాడ డివిజన్ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే ఒక ప్రకటన విడుధల చేసింది. శనివారం నుంచి 9వ తేది వరకు 12 రైళ్లను రద్దు చేసినట్లు ప్రకటన చేశారు. విజయవాడ డివిజన్ మీదుగా వెళ్లే 12 రైళ్లు రద్దు కాగా మరో కొన్ని క్యానిల్స్ అయ్యాయి. పలుకారణాల వల్ల ఏపీలో ప్రయాణించే 12 రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏడు రోజులపాటు రద్దు చేసింది. విజయవాడ- రాజమండ్రి(07459), రాజమండ్రి-విజయవాడ(07460), రాజమండ్రి-విశాఖపట్నం(07466), విశాఖపట్నం-రాజమండ్రి(07467), కాకినాడపోర్ట్-విశాఖపట్నం(17267),విశాఖపట్నం-కాకినాడ పోర్ట్(17257), గుంటూరు- విశాఖపట్నం(17239, విశాఖపట్నం-గుంటూరు(17240),గుంటూరు-విశాఖపట్నం(17239),విశాఖపట్నం-గుంటూరు(17240), విశాఖపట్నం-విజయవాడ(22701), విజయవాడ.-విశాఖపట్నం(22702), ట్రైన్లను 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రద్దు చేశారు.

**తెలుగు రాష్ట్రాల గుండా ప్రయాణించే 50రైళ్లు రద్దు,38 రైళ్ల దారి మళ్లింపు:** హౌరా-తిరుపతి(20889), హౌరా-సికింద్రాబాద్(12703), హౌరా-హైదరాబాద్(18045) రైళ్లను రద్దు చేశారు. సికింద్రాబాద్-షాలిమార్(22850), వాస్కోడిగామా- షాలిమార్(18048)రైళ్లను కటక్, అంగోల్ మీదుగా దారి మళ్లించారు. చైన్నై సెంట్రల్-హౌరా(12840)ట్రైన్లను జరోలిమీదుగా బెంగుళూరు-గువాహటి(12509) రైలును విజయనగరం, టిట్లాగడ్, జూర్సుగుడా టాటామీదుగా మళ్లించారు. హౌరా-పూరి(02837), హౌరా- బెంగళూరు(12863),హౌరా-చెన్నై మెయిల్(12837), హౌరా- సంబల్‌పూర్(20831), సంత్రాగాచి-పూరీ(02837), కన్యాకుమారి-హౌరా(1266), చైన్నై సెంట్రల్-హౌరా(12842), బెంగళూరు రైళ్లను శనివారం రద్దు చేశారు.

**హెల్ప్‌లైన్ నెంబర్ల ఏర్పాటు**

ఒడిశా రైలు ప్రమాదం నేపథ్యంలో ప్రయాణికుల కుటుంబ సభ్యులకు సహాయం చేసేందుకు దక్షిణ మధ్యరైల్వే హెల్ప్‌లైన్‌ను నెంబర్లను అందుబాటులోకి తెచ్చారు. విజయవాడ-08662576924,రాజమండ్రి-08832420541,సామర్ల కోట-7780741268, నెల్లూరు-08612342028, ఒంగోలు-7815909498, గూడురు-08624250795, ఏలూరు-08812232267 నెంబర్లను దక్షిణ మధ్యరైల్వే ప్రకటించింది.

# ఒడిశా బాధితులకు ప్రధాని నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా

## మృతులకు రెండు లక్షలు, గాయపడిన వారికి 50వేలు చెల్లింపు



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఒడిశాపరిధిలో జరిగిన ఘోరరైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రధాని జాతీయ విపత్తుల పునరావాస నిధినుంచి ఒక్కొక్కరికి రెండులక్షలరూపాయలు పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి50వేల వంతున సాయం అందుతుందని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ ఇప్పటికేమృతుల కుటుంబాలకు పదిలక్షలరూపాయలు చొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు రెండులక్షల రూపాయలు చొప్పున అందిస్తామని వెల్లడించారు. స్వల్పగాయాలయిన వారికి కూడా రైల్వేశాఖపరంగా 50 వేల రూపాయలు అందుతుందని వెల్లడించింది. కాగా ప్రమాదస్థలాన్ని ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం సందర్శించారు. ఈలోపు ప్రమా దానికి సంబంధించి ప్రాథమిక నివేదికను కూడా రైల్వేశాఖ ప్రకటించింది. రైల్వే ప్రమాద స్థలానికి ప్రోటో కాల్ సాంప్రదాయాన్ని సైతం పక్కనపెట్టి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి కుటుం బాలతో మాట్లాడి వారికి ధైర్యంచెప్పారు. ప్రధాని వెంట రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌తోపాటు, మరో మంత్రి దర్మేంద్రప్రధాన్, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఇతర సీనియర్ ఉన్నతాధికారులు ఉన్నారు.

# ఒడిశా రైలు ప్రమాద ఘటనపై ప్రభుత్వవిప్ ఉదయభాను దిగ్భ్రాంతి



**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో శనివారం ఆయన విలేకరులకు సమాచారం అందజేస్తూ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆకాంక్షిస్తూ వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు.

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఐదుగురు అరెస్టు



నిందితులను అరెస్టు చేసి చూపుతున్న పోలీసులు

**తిరుపతి కార్పొరేషన్, జూన్ 3, ప్రభాతవార్త** కడప జిల్లా సిద్ధవటం, రాజంపేట, తంబళ్లపల్లి ప్రాంతాల్లో జరిగిన మూడు సంఘటనల్లో 62 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు ఐదుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డిఐజీ ఎస్. సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పిలు మురళీధర్, చెంచుబాబు ఆధ్వర్యంలో మూడు బృందాలు శుక్రవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానంద టీమ్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ మౌనికతో కలిసి సిద్ధంవటం రేంజ్, ముత్తుకూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం 4 గంటల సమయంలో దబ్బకోన ఫారెస్ట్ ఏరియా చేరుకునే సరికి కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళ్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టగా దుంగలను పడేసి చీకట్లో పారిపోయారు. అయితే ఐదుగురిని పట్టుకోగలిగారు. పట్టుబడిన వారిని నెల్లూరు జిల్లా మర్రిపాడుకు చెందిన చిల్పం సాంబయ్య (44), యడమకంటి రమణయ్య (53), కడప జిల్లా కుంటగిరికి చెందిన ముద్దా నరసింహులు (46), ఖాజీపేటకు చెందిన నక్కా వెంకటేష్ (62), బందేవేల్ టౌన్‌కు చెందిన వనం చెన్నయ్య (70)లను అరెస్టు చేశారు. వీరి నుంచి 753కిలోల బరువు గల 26 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట తుమ్మలబైలు సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. కరుకు ఏరు ప్రాంతం వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుటుముటే లోపు దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 8 ఎర్రచందనం దుంగలు లభించాయి. మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ టీమ్ పోరుమామిళ్ల మండలం, తంబళ్లపల్లి సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. నాగలకుంట్ల పోస్టు, రామేశ్వరం గ్రామంలో రాచకొండ రామయ్య ఇల్లు గ్రామం చివర ఉండటంతో అనుమానం వచ్చి అక్కడుకు చేరుకున్నారు. టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసిన రామయ్య అక్కడ నుంచి పారిపోయాడు. అతను ఇది వరకు పారెస్ట్ వాచర్‌గా పనిచేసినట్లు తెలుసుకున్నారు. ఇంట్లో సోదా చేయగా, 28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 62 ఎర్రచందనం దుంగల విలువ రూ. 60 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ మూడు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేయగా, సిఐ బాలకృష్ణ, ఎస్ఐ మోహన్ నాయక్ విచారిస్తున్నారు. ఈ ఆపరేషన్లలో పాల్గొన్న బృందాలకు డిఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

# సుస్థిర వ్యవసాయానికి ఆనవాలుగా తెలంగాణ

## వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

### వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయి రైతు సదస్సు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 3, ప్రభాతవార్త :** నేడు తెలంగాణ సుస్థిర వ్యవసాయానికి ఆనవాలుగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు బంధు, రైతు భీమా, సాగునీరు, నిరంతర విదు య్యత్, మిషన్ కాకతీయ వంటి ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్ట డం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా శనివారం సాయంత్రం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో రైతు దినోత్సం సందర్భంగా జరిగిన రాష్ట్ర స్థాయి రైతు సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణాలో 58 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధార పడి జీవిస్తున్నారని తెలిపారు. రైతు బంధు వంటి ప్రోత్సా హాకాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో అనేక మందికి ఉపాధి లభిస్తున్నదని, భూమి కోసం సాయుధ పోరాటం చేసిన చరిత్ర తెలంగాణదని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో వ్యవసాయం



అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, వ్యవసాయం కేంద్రంగా తీసుకుంటున్న చర్యలు వల్ల నేడు తెలంగాణలో సామాజిక పరివర్తన సాధ్యమైందని మంత్రి నిరంజన్ రెడ్డి వివరించారు. ఒకప్పుడు నెర్రెలు పాచిన తెలంగాణలో నేడు వ్యవసాయ పరంగా సంబరాలు చేసుకోవడం హర్షనీయమని టిఎస్‌పిఎస్‌సి మాజీ చైర్మన్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వ్యవసాయం దారి తప్పిందని, కరువు ఉండేదని, రైతాంగం అవసరాలు తీర్చడంలో కాళేశ్వరం ప్రాజెక్టు కీలక భూమికని ఆయన తెలియజేశారు. ఒకనాడు భూగర్భ జలాల కోసం ఎన్నో అడుగులు బోర్లు వేసి, వచ్చి రాని కరెంట్‌తో తెలంగాణ రైతాంగం చాలా ఇబ్బంది పడ్డాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, వ్యవసాయ విశ్వవిదా య్యలయం ఇంఛార్జి కులపతి ఎం.రఘునందన్ రావు అన్నారు. ప్రభుత్వం పది సంవత్స రాలలో తీసుకున్న చర్యలు వల్ల దేశం లోనే రాష్ట్ర వ్యవసాయ రంగంలో ముందంజలో ఉందని ఆయన తెలిపారు. సాగు విస్త్ర ర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ఉందని ఆయన తెలియ చేశారు. ప్రతీ ఐదు ఎకరాలకు ఒక ఎఇని నియమించి రైతు వేదికలను నిర్మించామని ఆయన తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పలు రైతులకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్టి కల్చర్ కమిషనర్ హనుమంతరావు, ఆయిల్ పామ్ సలహాదారులు శ్రీనివాస్‌రావు, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ మ్మబాయి, పిజెటిఎస్ఎయు ఇంఛార్జి రిజిస్ట్రా ట్రర్. పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.వెంకట రమణ, విశ్వవిదా య్యలయం అధికారులు, శాస్త్రవేత్తలు, అధ్యాప కులు, రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మధ్యతరగతి వర్గాలకు అందుబాటులోకి గగనయానం

**- జిల్లాకో విమానాశ్రయం - వన్‌డ్రిస్టిక్ట్,వన్ ఎయిర్‌పోర్టుకు అనుబంధంగా ప్రణాళికలు - ఇప్పటికి ఆరు జిల్లాల్లో విమానాశ్రయాలు - ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి - అందుబాటులోకి రానున్న 10 షిప్పింగ్ హార్బర్లు : సిఎం జగన్**

**విజయవాడ,జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి :** సామాన్య, మధ్యతరగతి వర్గాలకు గగన యానాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని తమ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని వలన రవాణా సులభ తరం అవుతుంది, తదా ్వరా విద్యా, వాణిజ్య, వర్తక సంబంధాలు అందుబాటులోకి వస్తాయి. ఇందుకు సంబంధించిన కార్యచరణ, ఇతరంశాలపై అధికారులకు ఏపీ సీఎం జగన్ ప్రత్యేకాదేశాలు జారీ చేసారు. ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు ఉండాలన్నది మంచి కాన్సెప్ట్‌గా చర్యలను చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల



నిర్మాణంపై వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎయిర్‌పోర్టుకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలని అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో ఏకరీతిగా విమానాశ్రయాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు సూచించారు. బోయింగ్ విమానాలు సైతం ల్యాండింగ్ అయ్యేలా రన్‌వే అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు వివరించారు. విజయనగరం జిల్లా భోగాపురం, నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. నిర్వాహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలిక సదుపాయాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సి వుందన్నారు. ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సిఎంకు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. విజయవాడ-బెంగుళూరు, విశాఖ శీలానగర్-సబ్బవరం, అనకాపలి ్ల నుంచి ఆనందపురం రోడు ్డలో ప్లైవోవర్లురోడ్లు, వంతెనలు పూర్తయిన చోట అప్రోచు రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సులభతర వ్యాపారరంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీపట్టణం, భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశ ఆర్థిక పురోగతిలో బ్లూ ఎకానమీగా భావించే మత్స్యసంపద, సముద్ర ఉత్పత్తుల ద్వారా రాష్ట్రం ఆర్థికంగా ప్రగతిని సాధిస్తోందన్నారు. పారిశ్రామిక పురోగతి, పోర్టు ఎకానమీకి మన దేశంలో రేవులు కలిగిన రాష్ట్రాలు ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురుతర బాధ్యతను నిర్వహిస్తోందన్నారు. దేశ వాణిజ్యరంగంలో 95శాతం వాణిజ్య విలువలో 70శాతం వరకు మారిటైమ్ ద్వారానే సాగుతుందన్నారు. ప్రధాని స్ఫూర్తిగానే సముద్రయానం ద్వారా ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగపర్చి, అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలన్న స్ఫూర్తిదాయక ఎజెండాను ఆదర్శంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశలో పలు చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రానికి సువిశాలమైన 74కిమీ తీర ప్రాంతం ఉందన్నారు, ఇది దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు. భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు, మరో పది గుర్తించిన ఓడ రేవులు ఉన్నాయన్నారు. వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు( కార్గో) రవాణా జరుగుతోందన్నారు.

కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు, ఓడ రేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిరా ్వహణను అప్పగిస్తామన్నారు. ఈ ఓడరేవుల నిర్మాణం పూర్తయిన తరువాత ప్రభుత్వానికి అత్యంత ఆదాయం వచ్చే దిశలో వీటిని అభివృద్ధి చేస్తామన్నారు. పోటీ పద్దతిలో వాటి నిర్వాహణను బిడ్డరులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయన్నారు. వీటి ద్వారా ఏటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలు చిక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వా వర్శిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు,. అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార ్బర్లు నిర్మిస్తోందన్నారు. టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు, పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం, తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు, సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేసో ్తందన్నారు.

# హజ్ యాత్రకు అదనపు సహాయం అందించడం అద్భుతం

## - మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హజ్ యాత్రకు వెళ్ళే ముస్లిం సోదరులకు అదనపు భారం పడకుండా రూ.14.51 కోట్ల సహాయం అందించటం అద్భుతమని, సిఎం ముస్లిం పక్షపాతిగా మరోసారి రుజువుచేసుకున్నారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం పాత మున్సిపల్ కార్యాలయం వద్దగల ఎన్టీఆర్ విగ్రహ సర్కిల్‌లో సిఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ మన రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్ళే వారికి ఒక్కొక్కరికి రూ.80 వేల వంతున ఆర్థిక సాయం మంజూరు చెయ్యటం హర్షనీయమన్నారు. ఈనెల 7వ తేదీ నుండి విజయవాడ (గన్నవరం) విమానాశ్రమం నుండి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు బాజీ, రన్ హుస్సేన్, ఖాజా, బాషా, ఎన్ఎస్‌పి సైదా, షేక్ మూసా, రెహ్మాన్, అల్లాబక్షు, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్, 6వ వార్డులో రూ.22 లక్షలతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు చైర్మన్ రాఘవేంద్ర శంకుస్థాపనచేశారు. గడప గడపకు కార్యక్రమంలో అందిన ఫిర్యాదులతో ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను సూచనలతో సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, షేక్ ఖాదర్‌బాబు, కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు, డిఇ విఎస్ కోటేశ్వరరావు, నాయకులు కన్నమాల శ్యామ్యూల్, సాత సాయికృష్ణ, మారిశెట్టి కోటేశ్వరరావు, పగడాల వెంకట్రావమ్మ, కోట శ్రీదేవి, తాటి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో క్రిస్టియన్‌పేట సమీపంలో మంచినీటి సరఫరా పైప్‌లైన్‌కు లీక్ రావటంతో చైర్మన్ రాఘవేంద్ర స్పందించి యుద్ధప్రాతిపదికన జెసిబి ఏర్పాటుచేశారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ దగ్గరుండి పైపు లైన్ మరమ్మతు పనులు పర్యవేక్షించారు.



సిఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు

# రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

## మృతులకు సిపిఎం సంతాపం

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం బహనాగా రైల్వేస్టేషన్‌లో జరిగిన రైలు ప్రమాదం రైల్వే శాఖ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఒడిశా రైలు ప్రమాదంలో ఇప్పటి వరకు 300 మంది ప్రయాణికులు మరణించినట్టు.. 1000 మంది తీవ్ర గాయాలపాలైనట్టు తెలుస్తుందన్నారు. మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రయాణీకుల్లో సుమారు 170 మంది తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నారని.. కొద్దిమంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. ఈ ఘటనపట్ల సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తుందన్నారు. మరణించిన వారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందన్నారు. రైల్వేల ఆధునీకరణలో భాగంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వేలాది మంది ప్రయాణీకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ల సొబగుల కోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు. అదే సమయంలో రైల్వే లైన్లు, సిగ్నల్స్ వ్యవస్థ, ట్రాకుల ఆధునీకరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు. రైల్వే శాఖలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. ప్రధానంగా ట్రాక్ పర్యవేక్షణ, తదితరాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలన్నారు.

## ఇటలీలో తెలంగాణ వ్యవసాయంపై ప్రసంశలు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో తెలంగాణ మోడల్ వ్యవసాయ అభివృద్ధి ప్రశంసలు పొందింది. మే 29వ తేదీ నుండి ఈ నెల 1వ తేదీ వరకూ జరిగిన ఈ సమావేశంలో రికార్డు సమయంలో భారతదేశానికి తెలంగాణ ఆహార ధాన్యాలను అందించే రాష్ట్రంగా ఎదిగిందని పలువురు కొనియారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు చర్యలు కార ణంగా 2014 నుండి 2022 వరకూ 160 శాతం వృద్ధి రేటు నమోదు చేసిం ది.

# 12 ప్రభుత్వ యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

**● ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ**

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులు ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థులకు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నారని కాబట్టి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం లేఖ రాశారు. యూనివర్సిటీల్లో 25 సంవత్సరాలుగా అటు పరిపాలనలో ఇటు విద్యారంగంలో మరియు పరిశోధనా రంగంలో కూడా అనేక విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఒక సర్క్యులర్ జారీ చేసి.. సర్వీస్ రెగ్యులరైజ్ చేయుటకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను సైతం చేశారని కూనంనేని లేఖలో గుర్తు చేశారని.. కానీ ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేయుచున్నారని.. వారికి రెగ్యులరైజ్‌కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే వేతనాలు చెల్లిస్తున్నారని చెప్పారు. డిగ్రీ కాలేజీల కాంట్రాక్ట్ అధ్యాపకులను, పాలిటెక్నిక్ కాలేజీల కాంట్రాక్ట్ అధ్యాపకులను ఏవిధంగా అయితే రెగ్యులరైజ్ చేశారో.. యనివర్సిటీలోన పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీస్ కూడా రెగ్యులరైజ్ చేయాలని సీఎంకు రాసిన లేఖలో కూనం నేని సాంబశివరావు కోరారు. తమను రెగ్యులరైజ్ చేయడానికి సహకరించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్ నేతృత్వంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనికి శనివారం విజ్ఞప్తి చేయగా.. స్పందించిన కూనంనేని వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు శనివారమే లేఖ రాశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఒడిశా రాష్ట్రంలోని బాలేశ్వర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడి నైతిక బాధ్యత వహించాలని.. అలాగే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినివైష్ణవ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రమాదం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు.

మృతుల కుటుంబాలకు సీపీఐ తరపున సంతాపం వారి కుటుంబం సభ్యులకు సానుభూతిని తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంటే కట్టుబడి ఉంటుంది

**● సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు : విహెచ్**

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటే ఆ మాటకు కట్టుబడి ఉంటుందని, తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు క్రాంతితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత జరిగిన ఘోర రైలు ప్రమాదం అన్నారు. రైలు ప్రమాదంలో మరణించిన వారి కటుంబాలకు నా ప్రగాఢ సంతపం అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నికల హామీలను అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎక్కడ ఏర్పడినా ఇచ్చిన హామీలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. తెలంగాణలో కెసిఆర్ అనేక హామీలు ఇచ్చారని వాటిని నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్రలో తిరుగుతూ రైతు రాజ్యం అటున్నాడన్నారు. ఖమ్మంలో రైతులు ధర్నా చేస్తే వారికి సంకెళ్ల వేశారన్నారు. రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించిన చరిత్ర కెసిఆర్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణలో ఉన్న వారికి పరిహారం ఇవ్వకుండా పంజాబ్, బిహార్ వారికి డబ్బులు కెసిఆర్ ఇచ్చాడన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోడి మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటుందన్నారు. పేద ప్రజలపై మోడికి ప్రేమ లేదన్నారు. బండారు దత్తాత్రేయ తెలంగాణ కోసం పోరాడితే ఆవిర్భావ దినోత్స వం రోజున కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరిపిన వేడుకలలో పిలువలేదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు బిజెపి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. కెసిఆర్ బిసి బంధు అంటూ బిసిలను మోసం చేసే ప్రయత్నం చేఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలలో బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. మాటలు చెప్పే మోడి, కెసిఆర్‌లను ఓడించాలన్నారు. అనేక మంది పిల్లలు ఐఐటి, ఐఐఎం చదవడానికి కాంగ్రెస్ కారణం అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కెసిఆర్ పరిస్థితి ఏమిటన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఓబిసి పార్లమెంటరీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. 1993లో మండల్ కమిషన్ వచ్చినా ఇప్పటి వరకు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్‌లో ఎవరైనా చేరవచ్చు, కానీ ఐదు సంవత్సరాల వరకు పదవులు ఇవ్వోదన్నారు. కాంగ్రెస్ పార్టీలో బిసిలకు ప్రాధాన్యత ఇస్తామని ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో చెప్పారన్నారు. ప్రియాంకగాంధీ తెలంగాణలో ప్రచారం చేస్తే ప్రభావం ఉంటుందన్నారు.



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు

# ఒడిశా రైలుప్రమాద ఘటన మిస్టరీగా ఉంది

## సంఘ్ ప్రధాన కార్యదర్శి డా. మర్రి రాఘవయ్య

**హైదరాబాద్ (మెట్టుగూడ), జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలుప్రమాద ఘటనపై సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధానకార్యదర్శి మర్రి రాఘయ్య స్పందించారు. రైలుప్రమాద ఘటన దురదృష ్టకరమన్నారు. భద్రతా చర్యలు తీసుకోవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదే అన్నారు. ప్రమాదం జరిగిన రోజు ఇంజినీర్లు తనిఖీలు చేశారా, లేదా అని అధికారులు చూడాలన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం ఒక మిస్టరీగా ఉందన్నారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు సిగ్నల్ ఇచ్చినా రైలు లూప్ లైన్‌లోకి ఎలా వెళ్లిందనే అంశాలపై లోతుగా విశ్లేషించాలన్నారు. అధునాతనమైన సిగ్నలింగ్ ఫెయిల్ అయ్యిందంటే కారణాలేమిటని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటన మానవ తప్పిద ంమని ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం రైల్వేలో కవచ్ వ్యవస్థను ఇంకా ఎందుకు పూర్తిచేయ లేదని ప్రశ్నించారు. అన్నిచోట్ల కవచ్ సిస్టాన్ని అమలు చేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు.



# పట్టాలపై మరణమృదంగం



## 200 అంబులెన్స్‌లు, 45 మొబైల్ ఆరోగ్య కేంద్రాలు



### 1200 మంది రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు

### రక్తదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువత

### కటక్‌లోని ఆసుపత్రుల్లో ఉన్న క్షతగాత్రులను పరామర్శించిన ప్రధాని మోడీ

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశా రైలు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించడానికి స్థానికులతోపాటు వివిధశాఖల అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులకు వైద్య సాయం అందించడానికి 200 అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడమే కాకుండా.. 45 మొబైల్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. మొత్తం 1200 మంది రెస్క్యూ సిబ్బందితో సహాయకచర్యలను చేపట్టారు. ఒడిశాలో జరిగిన ప్రమాదం భారత రైల్వే చరిత్రలోనే దారుణ ఘటనల్లో ఒకటి నిలిచి భారీగా ప్రాణ నష్టం జరిగింది. సుమారు 288 మంది మరణించగా, 1000మంది వరకు గాయాల పాలయ్యారు. గాయపడిన వారిని రెస్క్యూ సిబ్బంది, వైద్యశాఖ, రైల్వే, ఎయిర్‌ఫోర్స్‌లోని వైద్యులు ప్రథమ చికిత్సను అందించి వివిధ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్య చికిత్సను అందిస్తున్నారు. ఘటనలో స్థలంలో 300 మంది ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో భారీస్థాయిలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. రెస్క్యూ ఆపరేషన్‌లో వైద్యులతోపాటు భారత ఆర్మీ, వాయుసేన తదితర విభాగాలు బృందాలుగా ఏర్పడి సహాయక చర్యలను చేపట్టాయి. శనివారం సాయంత్రం వరకే సహాయక చర్యలన్నీ పూర్తయినట్టు అధికారులు ప్రకటించారు. ఘటన జరిగిన వెంటనే ఎన్‌డీఆఎఫ్‌కు చెందిన రెస్క్యూటీమ్ 9 బృందాలుగా ఏర్పడి క్షతగాత్రులను బయటికి తీసే ప్రయత్నం చేశారు. ప్రాణాలతో ఉన్న వారిని గుర్తించి వారిని తొలుత కాపాడి.. వారికి వైద్య సేవలను అందించారు. భారీక్రేన్లు, గ్యాస్, ప్లాస్మా కట్టింగ్ యంత్రాలు వాడుతూ, రైల్‌కోచ్‌లను విడదీస్తూ అందులో ఇరుక్కుపోయిన వారిని ఎన్‌డీఆర్ఎఫ్ బయటకు తీశాయి. వారిని సమీప ప్రాంతాల్లో మొబైల్ ఆరోగ్య కేంద్రాలకు చేర్చి ప్రాథమిక చికిత్సను అందించాయి. రైల్వే కోచ్‌ల్లో ఇరుక్కుపోయిన సుమారు 44మంది బాధితులను ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. సహాయక చర్యల్లో భాగంగా 200 అంబులెన్స్‌లు, 50 బస్సులను ఘటనా స్థలంలో అందుబాటులో ఉంచారు. దాదాపు 1200 మంది రెస్క్యూ సిబ్బంది సాయంతో క్షతగాత్రులను కటక్‌లోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. కటక్ నుంచి వచ్చిన 25 వైద్య బృందాలతోపాటు మరో 50 మంది వైద్యులు సహాయక చర్యల్లో పాల్గొనానరు. వైద్యులతోపాటు ఫోరెన్సిక్ మెడిసిన్ నిపుణులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తీవ్ర గాయాల పాలైన వారికి వైద్యబృందాలతో కూడి ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లను కూడా వాయుసేన ఉపయోగించింది. భారతసైన్యంలోని ఆరోగ్య సిబ్బంది కూడా అంబులెన్స్‌లు.. ఇతర సామాగ్రితో క్షతగాత్రులకు చికిత్స అందించారు. ప్రమాదంలో గాయపడిన వారికి రక్తం ఇవ్వడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి.. తాము రక్తదానం చేస్తామని.. అది ఎవరి ఉపయోగపడితే వారికి వాడమని చెప్పారు. రైలు ప్రమాదంలో గాయపడి కటక్‌లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘటన జరిగిన బాలేశ్వర్‌ను పరిశీలించిన అనంతరం పరామర్శించారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారందరికీ ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని.. వారి వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని ప్రధాని తెలిపారు. క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని వైద్యాధికారులను.. ప్రభుత్వ అధికారులను ప్రధాని ఆదేశించారు.

## మృతులకు ఆ దేవదేవుడు శాంతిచేకూర్చుగాక!

### ఒడిశా ప్రమాదంపై పోప్ ఫ్రాన్సిస్ సంతాప సందేశం



**వాటికన్‌సిటీ, జూన్3:** ఒడిశాలోని బహనాగ బజార్ స్టేషన్‌వద్ద సంభవించిన ఘోర రైలుప్రమాదంపై ప్రపంచ శాంతిదూత పోప్‌ఫ్రాన్సిస్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతేకాకుండా మృతులకు శాంతిచేకూ రాలని కోరుతూ ప్రార్థనలుచేసారు. లెక్కకుమించి ప్రాణనష్టం జరగడం కలిచివేసిందని గడచిన 20 ఏళ్లలో తొలిసారి ఈ ప్రమాదంజరిగిందని అన్నారు. ఆభగవంతుడి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని, దైవం వారందరిపట్ల కరుణ చూపి స్తాడని పేర్కొన్నారు. అంతేకాకుండా మృతుల సంస్మరణార్థం ప్రార్థనలు నిర్వహించారు. వాటికన్ సిటీలోని వాటికన్‌కార్డినల్ పీట్రో పరోలిన్ హోలీసీ ప్రచురించిన సంతాప సందేశాన్ని విడుదల చేసారు. అలాగే తీవ్ర గాయాల పాలయిన వారు కూడా సత్వరమే కోలుకోవాలని ఆ దేవదేవుణ్ణి అభ్యర్థిస్తూ పోప్ ప్రార్థనలు చేసినట్లు పీట్రో వెల్లడించారు. అత్యవసర రక్షణ సిబ్బంది సహాయంతో తీవ్రంగా గాయపడినవారు కూడా సత్వరమే కోలుకోవాలని పోప్ ఫ్రాన్సిస్ ఆకాంక్షించారు. ప్రమాదం జరిగిన తీరు భయానకమైనదని, మృతుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిందని, ఆ శోకం ఎవ్వరూ తీర్చలేనిదని పోప్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

## రైలు ప్రమాదంపై ప్రపంచ దేశాధినేతల దిగ్భ్రాంతి

### జపాన్, రష్యా, పాక్, ఉక్రెయిన్, నేపాల్, కెనడాల నుంచి సంతాప సందేశాలు

**ప్రభాతవార్త / న్యూస్‌నెట్‌వర్క్**

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంపై ప్రపంచంలో వివిధ దేశాలకు చెందిన అధినేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాప సందేశాలను పంపించారు. ప్రమాదం జరిగిన వెంటనే జపాన్, రష్యా, పాక్, ఉక్రెయిన్, నేపాల్, కెనడాల దేశాధినేతలు స్పందించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ విచారం వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను తాము పంచుకుంటామని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన అన్నారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని పుతిన్ విచారం వ్యక్తం చేశారు. ఒడిశా విషాద ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ రైలు ప్రమాదంలో వందలాది మంది మృతి చెందడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈఘటనలో ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు షెహబాజ్ షరీప్ అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ ప్రమాదం జరగడం విచారకరమని, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. జపాన్ ప్రధాని పుమియో కిషిదా ఒక ప్రకటన విడుదల చేస్తూ అనేక మంది ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. జపాన్ తరపున మృతుల కుటుంబాలకు జపాన్ దేశం తరపున తాను సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రైలు ప్రమాద దృశ్యాలు కలవరపరిచాయని, క్లిష్ట పరిస్థితుల్లో భారత్‌కు అండగా ఉంటామని కెనడా ప్రధాని ట్రూడో అన్నారు. ఆత్మీయులను కోల్పోయిన వారికి తాను సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. నేపాల్ ప్రధాని పుష్పకమల్ స్పందిస్తూ ఇది విషాదకర ఘటన అని అన్నారు. రైలు ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన అన్నారు.

## కోరమాండల్ కొంతముందు వచ్చి ఉంటే

# మరింత ఘోర ప్రమాదం!

### బహనాగ్ రైలు దుర్ఘటన

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదంలో కొత్త విషయాలు వెలుగు చూడ సాగాయి. ఈ దుర్ఘటనకు హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ బహనాగ్ స్టేషన్‌లో మెయిన్ లైన్‌కు బదులు లూప్‌లైన్‌లో ప్రయాణించి అక్కడఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడం ప్రధాన కారణంగా తేలింది. ఈ దుర్ఘటన జరిగిన సమయంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ 128 కిలోమీటర్ల వేగంతో వస్తోంది. ప్రమాద తీవ్రతకు కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజిన్ ఏకంగా గూడ్స్ రైలు బోగీపై ఎక్కేసింది. దీని కారణంగా కోరమండల్ రైలులోని దాదాపు 20 బోగీలు పట్టాలు తప్పగా ఇదే స మయంలో బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న మరో ఎక్స్‌ప్రెస్ రైలు ముందుగానే ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని దాటిందని, దీనివల్ల బెంగళూరు నుంచి వచ్చిన రైలు బోగీలలో చివరి బోగీలు మాత్రమే పట్టాలు తప్పాయని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ కాస్త ముందుగా వచ్చి గూడ్స్ రైలును ఢీకొని పట్టాలు తప్పివుంటే ఇదే సమయంలో బెంగళూరు నుంచి వచ్చిన రైలు కోరమండల్‌లోని అనేక బోగీలను ఢీకొనడంతో పాటు ఆ రైలు బోగీలు కూడా అనేకం పట్టాలు తప్పివుం డేవని, అప్పుడు ప్రమాద తీవ్రత మరింత పెరిగేదని వారంటున్నారు.

బహనాగ్ రైల్వే దుర్ఘటనలో ఒకేసారి మూడు రైళ్లు ఒకదాంతో మరొకటి ఢీకొనడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఈ దుర్ఘటన శుక్రవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో జరగగా శనివారం మధ్యాహ్నం వరకు దీనిపై క్లారిటీ రాలేదంటే అక్కడి పరిస్థితులు ఎంత భీతావహంగా వున్నాయో ఊహించుకోవచ్చు. అయితే ఈ దుర్ఘటనపై రైల్వే భద్రత నిపుణులు తమ అభిప్రాయాలను శనివారం నాడు హైదరాబాద్‌తో పాటు వైజాగ్‌లో మీడియాతో పంచుకున్నారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌ను కాదని లూప్ లైన్‌లోకి ఎలా వెళ్లిందనే దానిపై అధికారులు ఇప్పటికీ తేల్చుకోలేక పోతున్నారు. కొందరైతే దీన్నో మిస్టరీగా చెబుతు న్నారు. సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యమా? లేదా మానవ తప్పిదమా? లేదా రెండు జరిగాయా? అనేది ఇప్పటివరకు ఎవరూ చెప్పలేక పోతు న్నారు. కానీ విశ్రాంత అధికారులు మాత్రం సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంతో పాటు మానవ తప్పిదం వుందని అంటున్నారు. వారి వాదనలు ఇలావుంటే బహనాగ్ వద్ద జరిగిన దుర్ఘటనలో సుమారు 300 మంది వరకు ప్రయాణీకులు మరణించారు. మరణించిన వారంతా కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ఈ రైలు బహనాగ్ స్టేషన్‌కు సాయంత్రం 6.56 గంటలకు వచ్చినట్లు అక్కడి రికార్డులు చెబు తున్నాయి. దీనిపై అక్కడి అధికారులు తమ పై అధికారులకు అందించిన సమాచారంలో కూడా ఇలాగే వుంది. ఈ రైలుకు బహనగ్ స్టేషన్‌లో హాల్ట్ లేదు. దీంతో ఈ రైలుకు నేరుగా ముందుకు వెళ్లేందుకు మెయిన్ లైన్ ద్వారా సిగ్నల్ ఇచ్చారు.

అయితే అంతకు ముందే ఈ స్టేషన్‌కు వచ్చిన గూడ్స్ రైలు లూప్ లైన్‌లో ఆగి వుంది. ఇంతవరకు బాగానే వున్నా మెయిన్ లైన్ ద్వారా ముందుకు వెళ్లేందుకు అనుమతి పొందిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ అనుకోకుండా లూప్‌లైన్‌లోకి వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొంది. బహనాగ్ స్టేషన్‌ను దాటిన అర నిమిషం తరువాత కోరమండల్ ఎక్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొని పట్టాలు తప్పి ప్రమాదానికి లోనయ్యింది. అంతకు కొద్ది క్షణాల ముందే బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న రైలు మరో మెయిన్ లైన్ ద్వారా ముందుకు వెళ్లింది. అయితే బె ంగళూరు నుంచి హౌరా వెళుతున్న రైలు చివరి బోగీలు పట్టాలు తప్పిన కోరమండల్ రైలును ఢీకొని అవికూడా పట్టాలు తప్పాయి. దీంతో బెంగళూరు నుంచి హౌరా వె ళుతున్న రైలులో చివరి బోగీలలోని ప్రయాణీకులు గాయపడ్డారు. ఒకవేళ బెంగళూరు నుంచి హౌరా వెళుతున్న రైలు కాస్త ఆలస్యంగా వచ్చివున్నా, కోరమడల్ ఎక్స్‌ప్రెస్ కాస్త ముందుగా వచ్చివున్నా ఈ రెండు రైళ్లలోని దాదాపు అన్ని బోగీలు పట్టాలు తప్పివుండేవని, అప్పుడు ప్రమాద తీవ్రత మరింత పెరిగివుండేదని నిపుణులు అంటు న్నారు.

**అర నిమిషం వ్యవధిలో రెండు రైళ్లు రావడం వల్లే కోరమండల్ దుర్ఘటనపై హెచ్చరికలు జారీచేయలేక పోయిన అధికారులు:** ఇదిలావుండగా ఒకే సమయంలో మూడు రైళ్లు ఢీకొన్న సమయంలో దీనిపై ముందుగా ఎందుకు హెచ్చరికలు జారీచేయలేక పోయారనే దానిపై రైల్వే నిపుణులు ఎం చెబుతున్నారంటే బహనాగ్ దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు హౌరా రైలు ఎదురు పడే సమయంలో కేవలం అర నిమిషం వ్యవధి మాత్రమే వుండిందని అన్నారు. ఇంత స్వల్ప వ్యవధిలో హెచ్చరికలు జారీ చేయడం కుదిరేపని కాదని వారంటున్నారు, మొదట బహనాగ్ స్టేషన్‌లో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొన్న వెంటనే దీనిపై సమాచారం అందుకున్న అక్కడి రైల్వే అధికారులు అప్రమత్తమై ఇతర స్టేషన్లకు సమాచారం అందించేలోపు బెంగళూరు హౌరా రైలు బహనాగ్ స్టేషన్‌లోకి వచ్చేసి ముందుకు దాటి, పట్టాలు తప్పిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లోని చివరి బోగీలను ఢీకొందని వారు తెలిపారు. ఈ కారణంగానే బెంగళూరు హౌరా రైలు చివరి బోగీలు పట్టాలు తప్పాయని వారంటున్నారు.

## 316 మంది సురక్షితం - ఆచూకీ లేని 141 మంది వివరాలు

### కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో 267 మంది, బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో 49 మంది సురక్షితం

### రిజర్వ్ కాని బోగీల్లో వివరాలు తేలాల్సి ఉంది

**ప్రభాతవార్త / న్యూస్‌నెట్‌వర్క్**

ఒడిశాలో ప్రమాదానికి గురైన రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణం చేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 316 మంది ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారని రైల్వే అధికారులు తెలిపారు. మరో 141 మంది వివరాలు తెలియాల్సి ఉందని వివరించారు. అయితే వీరంతా రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణీకులని, జనరల్ బోగీల్లో ఎంత మంది ఉన్నారన్న వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం జరిగినప్పుడు అందులో ప్రయాణిస్తున్న విశాఖపట్నంకు చెందిన 165 మంది, రాజమండ్రికి చెందిన 22 మంది, విజయవాడకు చెందిన 80 మంది సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందిందని అధికారులు వివరించారు. పాక్షికంగా గాయపడిన వారిలో విశాఖపట్నంకు చెందిన వారు 11 మంది ఉండగా, ఏలూరు, విజయవాడలకు చెందిన ఇద్దరేసి ప్రయాణీకులు ఉన్నట్లు తెలిపారు. సురక్షితంగా ఉన్న ప్రయాణీకుల వివరాలు తమ వద్ద ఉన్నాయని రైల్వేశాఖ అధికారులు నిర్ధారించారు. రిజర్వేషన్ ఉన్నా ఈ రైళ్లలో ప్రయాణం చేయని వారి వారి జాబితాలో విశాఖ నుంచి 57 మంది, ఏలూరు నుంచి ముగ్గురు, విజయవాడ నుంచి 22 మంది మొత్తం 82 మంది ఉన్నారని వారు వివరించారు. ఫోన్ స్విచ్చాఫ్ లేదా సమాధానం ఇవ్వని ప్రయాణీకులు సంఖ్య 113గా ఉందని స్పష్టం చేశారు. ఇందఉలో విశాఖ నుంచి 76 మంది, రాజమహేంద్రవరం నుంచి 9 మంది, విజయవాడ నుంచి 28 మంది ఉన్నారని వివరించారు. వీరి ఫోన్లు స్విచ్ఛాఫ్ ఉండటం వల్ల వారి వివరాలు తెలియడం లేదని చెప్పారు. ఇక యశ్వంత్‌పూర్ - హవ్‌డా ఎక్స్‌ప్రెస్‌లో రాష్ట్రానికి చెందిన 49 మంది ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. వీరిలో విశాఖ నుంచి 17 మంది, రాజమహేంద్రవరం నుంచి ముగ్గురు, విజయవాడ నుంచి 21 మంది, బాపట్ల నుంచి 8 మంది మొత్తం 49 మంది ఉన్నట్లు గుర్తించారు. రిజర్వేషన్ ఉన్నా ఈ రైల్‌లో ప్రయాణించని వారు విశాఖ నుంచి 5గురు, ఏలూరు నుంచి ఒకరు, విజయవాడ నుంచి నలుగురు మొత్తం పది మంది ఉన్నట్లు గుర్తించారు. ఇదే రైల్‌లో రిజర్వేషన్ చేసుకుని ఫోన్ స్విచ్ఛాఫ్ అయిన వారు విశాఖ నుంచి 9 మంది, విజయవాడ నుంచి 16 మంది, నెల్లూరు నుంచి ముగ్గురు మొత్తం 28 మంది ప్రయాణీకులు ఉన్నారని అధికారులు వివరించారు. వీరి వివరాలు సేకరించేందుకు ప్రత్యేక బృందాలు ఒడిశాకు వెళ్లాయని వారు తెలిపారు. వీరి ఫోన్లు పనిచేయక పోవడం వల్ల వారి పరిస్థితి ఏమిటి అన్న విషయం నిర్ధారించలేకపోతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వీరి ఆచూకీ తెలుసుకోవడానికి తాము పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. ముందుగా వారి ఫోన్లు ఏ లోకేషన్‌లో స్విచ్ఛాఫ్ అయ్యాయి అన్న విషయం నిర్ధారించుకున్న తరువాత ఆయా ప్రాంతాలకు అధికారులు వెళ్లి వివరాలు సేకరిస్తారని వారు తెలిపారు.

## తల్లిదండ్రులు మరణించడంతో ఏడ్చి ఏడ్చి ప్రాణాలొదిలిన చిన్నారి

### కోరమాండల్ సంఘటనలో గుండె తరుక్కుపోయే దృశ్యాలు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరిగిన ప్రాంతంతో గుండె తరుక్కుపోయే దృశ్యాలు కన్పిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత బోగీలు చెల్లా చెదురుగా పడిపోయాయి. ఈ బోగీల కింద చిక్కుకుని నుజ్జునుజ్జయి కొందరు ప్రయాణీకులు ప్రాణాలు విడిచారు. ప్రమాదస్థలంలో మృతదేహాలు ఒకరిపై ఒకరు పడిపోయి ఉన్నాయి. రక్తంతో బోగీల కిటికీలు, బెర్తులు రక్తంతో తడిసి పోయాయి. ఎక్కడ చూసినా భయానక దృశ్యాలు అగుపిస్తున్నాయి. ట్రాక్‌ల పక్కన తెల్లటి షీట్‌ల కింద అనేక మృతదేహాలు ఉన్నాయి. మరికొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వందల మంది పాక్షికంగా గాయపడ్డారు. ఆ ప్రాంత మంతా బాధతుల హాహాకారాలు, మృతుల కుటుంబీకుల ఆక్రందనలతో నిండిపోయాయి. ఈ ప్రమాదాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షి విశ్వాల్ కీలక వివరాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే....' మా ఇల్లు ప్రమాదస్థలికి దగ్గరిలోనే ఉంది. నేను ఇంట్లో ఉండగా పెద్ద పెద్ద శబ్దాలు వచ్చాయి. నేను వచ్చి చూస్తే కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు యాక్సిడెంట్ అయిఉంది. అది



గూడ్స్ రైలు పైకి ఎక్కేసింది. చాలా మంది గాయపడి చనిపోయి ఉండటం గమనించాం. కొందర్ని మేము బయటకు తీయగలిగాం. అయితే అక్కడ ఒక దయనీయమైన, కఠినమైన గుండెను సైతం కదిలించే సన్నివేశాన్ని చూశాం. అమ్మానాన్నలు ఇద్దరూ ఈ రైలు ప్రమాదంలో చనిపోవడంతో వారి పక్కనే ఉన్న 5 ఏళ్ల పిల్లవాడు వారి కోసం గుక్కపెట్టి ఏడ్వడం కనిపించింది. తల్లిదండ్రుల మీద పడి వారిని పిలుస్తూ రోదించాడు. అక్కడ నుండి తీసుకెళ్లడానికి ఎంత ప్రయత్నించినా వారిని వదిలిపెట్టి రాలేదు. బుజ్జగించి, లాలించినా అమ్మకావాలి, నాన్న కావాలంటూ వారి మీద పడి ఏడ్చుతూ ఉండిపోయాడు. చివరకు ఆ పిల్లాడు గుండెల విసేలా ఏడ్చి ఏడ్చి అలసి సొలసి తల్లిదండ్రుల మీద పడిపోయి అలాగే ప్రాణాలు వదిలడంతో ఆ దృశ్యం మమ్మలను తీవ్రంగా కలిచివేసింది. అలాగే చాలామంది క్షతగాత్రులు నీళ్ల కావాలని మమ్ములను అడిగారు. వారు తాగుతూనే మృతి చెందార్లు అని కన్నీటి పర్యాంతమవుతూ తెలిపారు.

**ఒకరికి చేయి తెగింది..మరొకరికి కాలు పోయింది:** ఒడిశాలోని బహనాగా రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద సంఘటన స్థలం క్షతగాత్రుల రోదనలతో మార్మోగింది. ఒక ప్రయాణికుడికి చేయి తెగి పడింది. మరో ప్రయాణీకుడికి కాలు విరిగింది. ఎక్కడ చూసినా గుట్టలుగా పడి ఉన్న మృత దేహాలు. ఒడిశా రైలు దుర్ఘటనలో భయానక పరిస్థితిని చూస్తే కన్నీళ్లు రాక మానవు. క్షతగాత్రుల రోదనలతో మిన్నంటిన సంఘటన స్థలం మార్మోగిపోయింది. పట్టాలు తప్పిన రైళ్లలో ఒకటైన హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రమాదం నుండి బయట పడిన ఒక ప్రయాణీకుడు తన అనుభవాన్ని వివరించారు. 'ప్రమాదానికి ముందు నేను నిద్రలో ఉన్నాను. సడన్‌గా పెద్ద శబ్దంతో రైలు బోగీలు ఒకదానికొకటి గుద్దుకోవడంతో మెలుకువ వచ్చింది. ఏం జరుగుతుందో చీకటిలో తెలియని పరిస్థితి. రైలు ఢీకొన్న తాకిడికి నాపై 15 మంది పడ్డారు. నేను వారి కింద ఇరుక్కుపోయాను. ఊపిరి తీసుకోవడం కష్టమైనా నెమ్మదిగా వారందరి నుండి బయటపడ్డాను. ఈ ప్రమాదంతో నా చేతికి, మెడకు గాయాలు అయ్యాయి. రైలు బోగీ నుండి బయటకు వచ్చినప్పుడు చాలా మంది అవయవాలు తెగిపోయి, ముఖానికి తీవ్ర గాయాలతో ఉన్నారు. కొందరు మొండంతో మాత్రమే కన్పించారు' అని తెలిపాడు.

## భారతీయ రైల్వేలో మహా విషాదాలు

**హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త:** మన దేశంలో రైల్వే తన ప్రయాణాన్ని మొదలుపెట్టి 170 ఏళ్లు అయ్యింది. ఈ పదిమేను దశాబ్ధాల్లో భారత రైల్వే ప్రగతి సాధిస్తూ కోట్ల మంది ప్రయాణికుల కీలక రవాణా మార్గంగా నిలిచింది. ఈ క్రమంలో రైల్వేలో మానవ తప్పిదాలు, సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఎన్నో ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఇలా గత మూడు దశాబ్ధాల్లో దేశంలో తీవ్ర విషాదానిన నింపిన భారీ రైలు ప్రమాదాలు కొన్ని సంఘటనలను గుర్తుచేసుకుంటే..

**బీహార్ మహా విషాదం:** బిహార్‌లో జూన్ 6, 1981లో జరిగిన రైలు ప్రమాదం భారత రైల్వే చరిత్రలో అత్యంత ఘోరమైనదిగా నిలిచింది. మాన్సీ నుంచి సహర్సాకు వెళ్తున్న రైలు.. భాగమతినది దాటుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తొమ్మిది బోగీలతో వెళ్తున్న రైలు బ్రిడ్జి దాటుతున్న సమయంలో అందులోని ఏడు బోగీలు పట్టాలు తప్పి నదిలో పడిపోయాయి. ఆ సమయంలో రైలులో సుమారు వెయ్యి మందికిపైగా ప్రయాణికులు ఉండగా అందులో దాదాపు 750 మంది నదిలో కొట్టుకుపోయినట్లు అంచనా. అయితే ఐదు రోజుల సహాయక చర్యల అనంతరం కేవలం 235 మంది మృతదేహాలు మాత్రమే లభ్యమైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**ఫిరోజాబాద్ రైలు ప్రమాదం:** 1995 ఆగస్టు 20న ఉత్తరప్రదేశ్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రాకు సమీపంలోని ఫిరోజాబాద్‌లో పురుషోత్తం ఎక్స్‌ప్రెస్-కాళింది ఎక్స్‌ప్రెస్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 358 మంది ప్రయాణికులు మృత్యువాతపడ్డారు.

**గౌసల్ రైలు విషాదం:** 1999 ఆగస్టు 2వ తదేఈన అస్సాంలో ఘోర ప్రమాదం జరిగింది. అవద్-అస్సాం ఎక్స్‌ప్రెస్ రైలును బ్రహ్మపుత్ర మెయిల్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సుమారు 290 మంది చనిపోయారు.

**ఖన్నా రైల్ ప్రమాదం:** 1998 నవంబర్ 26న పంజాబ్‌లో రైలు ప్రమాదంలో 212 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. కాశింది ఎక్స్‌ప్రెస్‌ను జమ్మూ తవీ-సియాల్దా ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. పంజాబ్ సమీపంలోని ఖన్నాలో జరిగిన ఈ ప్రమాదం తీరవ విషాదాన్ని నింపింది.

పెరుమాన్ రైలు ప్రమాదం: 1981 జులై 8న కేరళలో జరిగిన రైలు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. పెరుమాన్ సమీపంలో జరిగిన ప్రమాదంలో 150 మంది ప్రాణాలు కోల్పోయారు. లోకల్ ఫ్యాసింజర్ రైలును ఐలాండ్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

**కాన్పూర్ రైలు ప్రమాదం:** 2016 నవంబర్ 20న ఉత్తరప్రదేశ్ కాన్పూర్ సమీపంలోని పుఖరాయన్ వద్ద ఇండౌర్-పట్నా రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో సుమారు 150 మంది ప్రాణాలు కోల్పోయారు.

**జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం:** జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 170 మంది మరణించారు. వెస్ట్ మిద్నాపూర్ జిల్లాలో మావోలు రైలుపై అటాక్ చేశారు. ఈ ఘటన 2010, మే 28వ తేదీన జరిగింది.

## ఒడిశా రైలు ప్రమాద బాధితులకు పోటెత్తిన సాయం

**భువనేశ్వర్, జూన్3:** ఒడిశాలోని బాలాసోర్‌లో నిన్న రాత్రి మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో దాదాపు వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. 300 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్న ఆసుపత్రులకు తరలించారు. అయితే వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వంతో పోటీ స్థానికులు తరలి వచ్చారు. ముఖ్యంగా రక్తదానానికి స్థానిక యువకులు భారీగా క్యూలు కట్టారు. దీంతో మానవత్వం పరిమళించింది. బాలాసోర్ జిల్లాలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటనను సోషల్‌మీడియాలో తెలుసుకున్న యువకులు వందల సంఖ్యలో స్థానిక ఆసుపత్రులకు పరుగులు తీశారు. క్షతగాత్రుల్ని ఆదుకునేందుకు తమకు తోచిన వస్తువుల్ని, ఆహారాన్ని తీసుకెళ్లారు. అలాగే రక్తదానం చేసేందుకు ప్రయత్నాలు చేశారు. దీంతో ఆయా ఆసుపత్రులు, డాక్టర్లకు కూడా తమ పని సులువైంది. టివిల్లో బాధితుల్ని చూసి చలించిపోయిన యువకులు తమకు చేతనైనంత సాయం చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు సోషల్‌మీడియాలో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. రైలు ప్రమాద బాధితుల్ని ఆదుకునేందుకు అర్ధరాత్రి ఆసుపత్రుల్లో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండటం, రక్తదానం చేసేందుకు క్యూల్లో నిలబడిపోవడం చూసిన వారికి కళ్లు చెమర్చాయి. ఓ అనుకోని ఘటన జరిగినప్పుడు మానవత్వం ఉన్న మనుషులుగా స్పందించడానికి వారు పడిన తపన ఇప్పుడు ఎంతో మందిని కదిలిస్తోంది.



వీరిని ఆదర్శంగా తీసుకుని ఇవాళ కూడా పలువురు రక్తదానానికి ముందుకొస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం హైవేపైనే కనిపిస్తోందని, దీనిని చూసిన చాలా మంది ప్రజలు సంఘటనా స్థలానికి లేదా సమీపంలోని ఆసుపత్రులకు తరలించారని స్థానికులు చెబుతు న్నారు. అధికారులు వచ్చేలోపు స్థానికులు గాయపడిన వారికి సహాయం చేశారు. వారిని బైక్‌లు, ఆటోలపై ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎంతో మంద యువకులు తమ స్నేహితులు కొంతమంది బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లడంలో సహాయం చేశారు.

# వచ్చే ఐపిఎల్‌కోసం ఇప్పటి నుంచే ప్రక్షాళన



## టెస్ట్‌మ్యాచ్‌లకు వార్నర్ గుడ్‌బై!

**సిడ్నీ:** ఆస్ట్రేలియా వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్‌పై కీలకప్రకటనచేసాడు. వచ్చే ఏడాది జనవరిలో తన సొంతమైదానమైన సిడ్నీలో తన చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడతానని ప్రకటించాడు. ప్రస్తుతం టీమిండియాతో ఈనెల 7నుంచి రిగే డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం కఠోరంగా శ్రమిస్తున్న వార్నర్ 2024 టి20 ప్రపంచకప్ తనకు ఆస్ట్రేలియా తరపున చివరి టోర్నీ అవుతుందని తెలిపాడు. ఈ సమాచారం ఆతడే స్వయంగా వెల్లడించాడు. 36 ఏళ్ల వార్నర్ ఇటీవలికాలంలో టెస్ట్‌ల్లో పెద్దగా రాణించడంలేదు. రెండేళ్ల వ్యవధిలో అతనాడిన 17 టెస్టుల్లోకేవలం ఒక్కసెంచరీమాత్రమే చేసాడు. అయితే వర్నార్ పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లోమాత్రం పర్వాలేదనిపిస్తున్నాడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2023లో జట్టుమొత్తం విఫలమైన ఆతడు మాత్రం ఇరగదీశాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో మరో ఏడాదిపాటు కొనసాగాలని భావించాడు. 2009లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన వార్నర్ ఇప్పటివకూ 103 టెస్టులు ఆడాడు. 25 శతకాలు, 35 అర్ధశతకాలతో 8158 పరుగులుచేసాడు. 141 వన్డేలు 19 సెంచరీలు, 27 అర్ధసెంచరీలతో 6030 పరుగులుచేసాడు. 899 టి20లు ఒక సెచంరీ, 24 అర్ధసెంచరీల సాయంతో 2894 పరుగులుచేసాడు. వార్న్ 2009నుంచి ఐపిఎల్‌లో వివిధ జట్ల తరపున 176 మ్యాచ్‌లు ఆడి నాలుగు సెంచరీలు, 61 అర్ధశతకాలు రాబట్టాడు. మొత్తం 6397 పరుగులుచేసాడు.

## ఆ ముగ్గురినీ తప్పించేందుకు రాయల్స్‌ట్రయల్

**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అభిమానుల అంచనాలు అందుకోలేదు. గత ఏడాది మంచి ప్రదర్శనతో ఫైనల్‌చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న రాయల్స్ ఈసారి కనీసం ప్లేఆఫ్స్‌కూడా చేరలేదు. టోర్నీ ఆసాంతం యశస్విజైస్వాల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగినా కీలక సమయంలో జోస్ బట్లర్, షిమ్రాన్ హెట్‌మెయిర్, సంజూశాంసన్, దేవదత్ పడిక్కల్ ఫామ్ కోల్పోవడం జట్టు ఛాన్స్‌లను దెబ్బతీసింది. ఫస్టాఫ్‌లో వరుస విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో టాప్3లో నిలిచిన రాజస్థాన్ సెకండాఫ్‌లోమాత్రం వరుస పరాజయాలతో ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకోలేకపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన మ్యాచ్‌లో చివరి బంతికి సందీప్‌శర్మ నోబాల్‌వేయడంతో గెలుపు ముంగిట బోర్లాపడింది. ఈ ఓటమి జట్టు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు దెబ్బతీసింది. 14 మ్యాచ్‌ల్లో ఏడు గెలిచి ఏడు ఓడిన రాజస్థాన్ ఐదోస్థానంతో సరిపెట్టుకుంది. ఫిట్‌నెస్ సమస్యలతో ట్రెంట్ బౌల్ట్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడంకూడా కొంత నష్టంకలిగించింది. దీనితో అప్‌కమింగ్‌సీజన్‌కోసం టీమ్‌ప్రక్షాళనకు సిద్ధం అయింది. జట్టుకు భారంగ ఆమారిన ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమైంది. యువబ్యాటర్ దేవదత్ పడిక్కల్‌తోపాటు సందీప్‌శర్మ, నవ్‌దీప్‌సైనిలను వదులుకునే జాబితాలోచేర్చింది. ఈ ముగ్గురు భారత ఆటగాళ్లతోపాటు ఆడమ్‌జంపా, జోరూట్ జాసన్ హోల్డర్లను కూడా వదులుకునేందుకు సిద్ధం అయింది. అప్‌కమింగ్ సీజన్‌కోసం ఇప్పటినుంచే ఆటగాళ్లపై ఫోకస్‌పెడుతోంది. రాణించిన వారినే నిలుపుకుని మిగిలినవారిని వదిలేయాలని చూస్తోంది.



## 14 యేళ్ల బెట్టింగ్ నిజమైన వైనం
## జోష్‌టంగ్‌పై పందెం వేసిన తండ్రి మిత్రుడు పైపర్

**ముంబయి:** 14ఏళ్లక్రితం 11 ఏళ్ల బాలుడు అంతర్జాతీయ జట్టుకు ఆడతాడని నమ్మి పందెంకూడా వేసాడు. ఇపుడు అతడు ఆపందెం గెలిచాడు. ఆ 11 ఏళ్ల బాలుడు జోష్ టంగ్‌కాగా పందెం వేసిన వ్యక్తి ఆతని కుటుంబస్నేహితుడు టిమ్‌పైపర్. ఈ ఘటన ఇంగ్లండ్‌లోజరిగింది. ఫిల్ టిమ్‌పైపర్ ఇద్దరు మంచి స్నేహితులు,పిల్‌కుమారుడిపేరు జోష్‌టంగ్. చిన్ననాటినుంచే టంగ్‌క్రికెట్ ఆడటాన్ని టిమ్‌పైపర్ దగ్గరుండి గమనించాడు. అప్పుడే ఆతడికి టంగ్ ఎప్పటికైనా ఇంగ్లండ్ జట్టుకు ఆడతాడని నమ్మకం కలిగింది. అదేనమ్మకంతో టిమ్‌పైపర్14 ఏళ్లక్రితం పందెం వేసాడు. సుమారు 50వేల పౌఇంట్లు అంటే 51.52 లక్షలు మన కరెన్సీలో. దాని తాలూకు రసీదును కూడా భద్రంగా దాచాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ టీమ్.ఐర్లాండ్‌తో ఏకైక టెస్ట్‌మ్యాచ్‌సిరీస్ ఆడుతోంది. జూన్ ఒకటిన ఈమ్యాచ్‌ప్రారంభం అయింది. అయితే ఈమ్యాచ్‌ద్వారాజోష్ టంగ్ ఇంగ్లండ్ తరపున అరంగేట్రంచేసాడు. దిగ్గజబౌలర్ జేమ్‌న ఆండర్సన్‌నుంచి క్యాప్ అందుకని ఇంగ్లండ్ 711వ ప్లేయర్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. కుటుంబసభ్యుల సమక్షంలోనే క్యాప్ అందుకున్నాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఎనిమిది ఓవర్లు బౌలింగ్‌చేసిన టంగ్ మూడు వికెట్లుతీసాడు. తన మిత్రుడు ఒకరు టంగ్ ఫైనల్‌కు ఆడుతున్నట్లు తెలిసిన వెంటనే దాచి ఉంచిన రసీదును బయటకు తీసానని చెప్పాడు. గడచిన 14 ఏళ్లుగాభద్రంగా ఉందని వివరించాడు. 50వేల పౌండ్లు గెలవడం కంటేకూడా జోష్‌టంగ్ అరంగేట్రంచేయడం సంతోషంగా ఉంది. తాను బెట్టింగ్‌వేసిన అంశం టంగ్‌కు కూడా తెలుసని పైపర్‌వివరించాడు.

## కొత్తజెర్సీలతో టీమిండియా అదుర్స్



**లండన్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా ఆటగాళ్లు కొత్త జెర్సీతో మురిసిపోతున్నారు. భారత జట్టు అధికారిక కిట్ స్పాన్సర్ ఆడిడాస్ ఈ జెర్సీని ఆవిష్కరించింది టెస్ట్ జెర్సీలో టీమిండియా ఆటగాళ్ల ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. భారత జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ, స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ కొత్త టెస్ట్ కిట్‌ధరించి ఫోటోలకు ఫోజులిచ్చారు. అయితే ఫ్యాన్స్ మాత్రం జెర్సీపై పెదవి విరుస్తున్నారు. ప్రముఖ ఫుట్‌బాల్‌క్లబ్ రియల్‌మాడ్రిడ్ జెర్సీలా ఉందని కొందరు విమర్శలుచేస్తే మరికొందరు ఎంతో బాగుందని పోస్టులుపెట్టారు. టీమిండియా వన్డేజెర్సీని కూడా బిసిసిఐ విడుదలచేసింది. రోహిత్‌శర్మతోపాటు మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌తో ఒకప్రోమో విడియోకూడా విడుదలచేసింది. ఇపుడు ఈ విడియోకూడా నెట్టింట వైరల్ అవుతోంది. అదే సమయంలో కొత్తజెర్సీ ఖరీదు రూ.4999 అని తెలుస్తోంది. ఈ చరేటు విన్న ఫ్యాన్స్ చాలామంది మరీ ఎక్కువ అని ఫీలవుతున్నారు. అయితే బిసిసిఐ డీల్‌కోసం ఆడిడాస్ భారీగా ఖర్చుచేసిందని అందువల్లనే జెర్సీరేటు పెరిగిందని కొందరునెటిజన్లు పోస్టులు పెట్టారు.

## గల్లీక్రికెట్‌తో చాహల్ ఎంజాయ్



**న్యూఢిల్లీ:** హాలీడేస్ ఎంజాయ్‌చేస్తున్న టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లోకి వచ్చాడు. ఐపిఎల్‌ముగిసాక ఇంటికెళ్లిన చాహల్ అక్కడ గల్లీలో క్రికెట్ ఆడుతున్న పిల్లలతో కలిసిపోయాడు. బ్యాట్‌పట్టి సర్కిల్‌క్రికెట్ ఆడాడు. అందుకు సంబంధించిన విడియోకూడా సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. ది గల్లీ ఇంపాక్ట్‌ప్లేయర్ ఏమంటారూ అంటూ పోస్టుచేసాడు. యుజీ విడియోపై మిస్టర్ 360ఎబి డివిలియర్స్, ఆఫ్ఘన్ స్పిన్నర్‌రషీద్‌ఖాన్‌లు స్పందించారు. టెస్టుజట్టులో లేని ఆటగాళ్లజాబితాలో ఉన్న యుజ్వేంద్రచాహల్‌తోపాటు మరికొందరు ఆటగాళ్లంతా ఇళ్లకు చేరుకున్నారు. వన్డే, టిట్వంటీ మ్యాచ్‌లు జరిగేవరకూ ఉన్న ఈ సెలవుల సమయం ఎంజాయ్‌చేస్తున్నారు. డివిలియర్స్ ఓపెనింగ్ బ్యాటర్ అంటూ స్పందిస్తే ఆఫ్ఘన్ క్రికెటర్ రషీద్‌ఖాన్ అయితే ఇక్కడైనా సిక్స్‌కొట్టుభాయ్ అంటూ ఫన్నీ కామెంట్‌చేసాడు. ఇక్కడ సిక్స్‌కొడితే ఔట్ అని యుజీ కౌంటర్‌వేసాడు. ప్రస్తుతం ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది. ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున చాహల్ రాణించాడు. 14 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసాడు. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో ఐదోస్థానంలోనిలిచాడు.

## ఇంగ్లండ్‌ను ఢీకొడుతున్న పసికూన ఐర్లాండ్



**లండన్:** లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్‌లో పసికూన ఐర్లాండ్ ఇంగ్లండ్‌ను ప్రతిఘటిస్తోంది. సెకెండ్ ఇన్నింగ్స్‌లో లోయర్ ఆర్డర్ ఆటగాళ్లు ఇంగ్లండ్ బౌలర్‌పై ఎదురుదాడికి దిగి వారి సహనాన్ని పరీక్షిస్తున్నారు. తొలుత హ్యారీ టెక్టార్ 51, లోర్కాన్ టక్కర్ 44 నిలకడగా ఆడి ఇంగ్లీష్ బౌలర్లకు విసుగు రప్పించారు. తర్వాత ఎనిమిదోనంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఆండీ మెక్‌బ్రైన్ 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. తొమ్మిదోనెంబరులో బ్యాటింగ్‌కు దిగిన మార్క్ అడైర్ 88 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లను డిఫెన్స్‌లోకి నెట్టేస్తున్నారు. ఇద్దరూ ప్రతిఘటిస్తుండటంతో ఐర్లాండ్ ఆరు వికెట్లనష్టానికి 325 పరుగులుచేసి రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తోంది. 352 పరుగులు వెనపడి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు కేవలం 27 పరుగులే వెనకబడి ఉంది. ఈమ్యాచ్‌లో ఐర్లాండ్ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరును అధిగమించి వారికి కొద్దో గొప్పో టార్గెట్‌సెట్‌చేసినా అది కచ్చితంగా ఇంగ్లండ్ బౌలింగ్ బల హీనతలను ఎత్తిచూపుతున్నట్లవుతుంది. అంతకుముందుట లీపోప్ 208 బంతుల్లో 205, 22ఫోర్లు మూడు సిక్సర్లుచేసి డబుల్‌సెంచరీసాధించాడు. బెన్‌డకెట్ 178 బంతుల్లో 182 పరుగులుచేసాడు. 24 ఫోర్లుసిక్స్ సాధించాడు. భారీ శతకంతో విరుచుకుపడటంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌ను 524/4 స్కోర్‌వద్ద డిక్లేర్‌చేయగా స్టువర్ట్‌బ్రాడ్ 5 వికెట్లుతీసి 51 పరుగులు ఇచ్చుకున్నాడు. ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే ఆలౌట్ అయింది.

# వాణిజ్యం

## కొత్త వర్క్ పాలసీతో 'మెటా'!

**వాషింగ్టన్, జూన్ 3:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కీలక నిర్ణయం తీసుకోనుంది. వర్క్ ఫ్రమ్ హోంను తగ్గించేలా చర్యలకు ఉపక్రమించింది. ఇందుకోసం కొత్త వర్క్ పాలసీని తయారు చేస్తున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ కొత్త పని నిబంధనలు అమల్లోకి వస్తే ఉద్యోగులు కనీసం వారానికి మూడు రోజులు కార్యాలయాల్లో పనిచేయల్సి ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం, వర్క్‌లో సమర్థత, ఉత్పాదకత వంటి అంశాల్ని పరిగణలోకి తీసుకున్న మెటా ఈ యేడాది సెప్టెంబరు నుంచి కొత్త పాలసీని అమలు చేయనుంది. అయితే ఇప్పటికే రిమోట్ వర్క్‌కి పరిమితమైన ఉద్యోగులు వారి ప్రస్తుత స్థానాల నుంచి విధులు నిర్వహించేందుకు మెటా అనుమతి ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా మెటా ప్రతినిధులు కొత్త వర్క్ పాలసీ విషయంలో ఉద్యోగులు పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కార్యాలయం నుంచి లేదంటే ఇంటి నుంచి పని చేసినా ఉద్యోగుల




పనితీరులో ఎలాంటి మార్పులు ఉండవని, సమర్థవంతంగా పనిచేస్తారనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సహకారం, సంబంధాలు, అనుకూలమైన పని సంస్కృతిని పెంపొందించేందుకే కొత్త పని విధానంపై పనిచేస్తున్నట్లు మెటా ప్రతినిధి ప్రస్తావించారు. ఈ నిర్ణయం మెటా గత కొంతకాలంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ యేడాది మార్చి నెలలో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్‌తో జరిగిన ఇంటర్నల్ మీటింగ్‌లో ఇంజినీర్లు వారంలో కనీసం మూడు రోజులు సహచరులతో కలిసి పనిచేసినప్పుడే మెరుగైన పనితీరు కనబరుస్తామనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

## యాక్సిస్, పిఎన్‌బి వడ్డీరేట్ల తగ్గింపు

**ముంబై, జూన్ 3:** చాలా యేళ్ల విరామం తర్వాత వడ్డీరేట్లు పెరగడం 2022 మే నెల నుంచే మొదలైంది. అప్పటి నుంచి విడతలవారీగా ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం పెంచింది. రెపోరేటు పెంచడంతో బ్యాంకులు సైతం తాము ఇచ్చే రుణాలపై డిపాజిట్లపై రేట్లను పెంచుతూ వచ్చాయి. కాకపోతే ఆర్‌బిఐ గత సమీక్ష సందర్భంగా వడ్డీరేట్లను యథాతథంగా ఉంచేసింది. రేట్లను పెంచ లేదు, తగ్గించలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివర్లో అంటే 2024 ఆరంభంలో ఆర్‌బిఐ తిరిగి రెపోరేటును తగ్గిస్తుందన్న అంచనాలు ఉన్నాయి. ఆర్‌బిఐ మాదిరే డిపాజిట్లు, రుణాలపై రేట్లను బ్యాంకులు ఇంతకాలం పెంచుతూ వచ్చాయి. కానీ ఇప్పుడు బ్యాంకులు రివర్స్‌మోడ్ తీసుకున్నట్లున్నాయి. అప్పుడే డిపాజిట్లపై రేట్లను తగ్గించడం మొదలు పెట్టేశాయి. యాక్సిస్ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై రేటును 0.20శాతం తగ్గించింది. 7రోజుల నుంచి 10 యేళ్ల వరకు కాల వ్యవధి కలిగిన డిపాజిట్లపై 3.5శాతం నుంచి 7.10శాతం మధ్య ఆఫర్ చేస్తోంది. యేడాది ఐదు రోజుల నుంచి పదమూడు నెలల వరకు డిపాజిట్లపై రేటును 7.10శాతంగా ఉంటే, 6.80 శాతానికి తగ్గించింది. ఇలా ఒక్కో కాల వ్యవధిపై తగ్గింపు ఒక్కో మాదిరిగా ఉంది. ఇక పంజాబ్ నేషనల్ బ్యాంకు కూడా వేర్వేరు కాలవ్యవధి డిపాజిట్ల రేట్లను సవరించింది. 0.20 శాతం వరకు తగ్గించింది. ఆర్‌బిఐ వడ్డీరేట్లను సవరించకుండా, అప్పుడు బ్యాంకులు రేట్లను తగ్గించడం



వెనుక రూ.2వేల నోట్ల రూపంలో పెద్దఎత్తున డిపాజిట్లు వస్తుండడమే కారణమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## దిగివచ్చిన పట్టణ నిరుద్యోగిత రేటు..

**న్యూఢిల్లీ, జూన్ 3:** పట్టణ ప్రాంతాల్లో 15యేళ్లపైబడిన వ్యక్తుల నిరుద్యోగిత రేటు డేటాను నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్‌ఎస్‌ఎస్‌ఒ) విడుదల చేసింది. గతేడాది జనవరి-మార్చి 8.2 శాతం ఉన్న ఈ రేటు, ఈ సంవత్సరం ఇదే సమయానికి 6.8శాతానికి తగ్గినట్లు వెల్లడించింది. దేశంలోఉద్యోగితపై కరోనా తీవ్రప్రభావం చూపిన నేపథ్యంలో 2022లో నిరుద్యోగిత ఎక్కువగా నమోదైనట్లు తెలిపింది. 2022లో జులై-సెప్టెంబరు మరియు అక్టోబరు-డిసెంబరు మధ్య నిరుద్యోగితరేటు 7.2శాతంమాత్రమే. కానీ ఏప్రిల్-జూన్ 2022లో మాత్రం 15యేళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల నిరుద్యోగిత రేటు పట్టణ ప్రాంతాల్లో 7.6శాతంగా ఉందని 18వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ (పిఎల్‌ఎఫ్‌ఎస్) సర్వే వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లోని స్త్రీలలో నిరుద్యోగితరేటు 2023 జనవరి-మార్చిలో 9.2శాతానికి తగ్గింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో 10.1 శాతంగా నమోదైంది. ఇక పురుషుల విషయానికి వస్తే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 2023 జనవరి-మార్చిలో ఆరు శాతానికి తగ్గింది. ఇది యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో 7.7శాతంగాఉంది. ఏప్రిల్ 2017లో పిఎల్‌ఎఫ్ ఎస్‌ని ఎన్‌ఎస్‌ఎస్‌ఒ ప్రారంభించింది.



## టాక్స్ రిటర్న్స్ ఫైలింగ్‌లో బహుపరాక్!

**న్యూఢిల్లీ, జూన్ 3:** ప్రస్తుతం దేశంలో ఆదాయపు పన్ను రిటర్న్స్ ఫైలింగ్ సీజన్ నడుస్తోంది. పన్ను పరిధిలోకి వచ్చే అనేక మంది చివరి క్షణాల్లో హడావిడిగా చేసే తప్పులు వారికి చిక్కులను తెచ్చిపెడుతుంటాయి. అవేంటో తెలుసుకుందాం. ఇటీవల ఆదాయపు పన్ను శాఖ మొత్తం మూడు రకాల ఐటిఆర్




ఫారమ్‌లను విడుదల చేసింది. అయితే అనేక మంది చేసే సాధారణ తప్పు సరైన ఫారమ్ ఎంచుకోవడంలోనే ఉంటుంది. ఐటిఆర్-1 నుంచి ఐటిఆర్-4 ఫారమ్‌లు సాధారణంగా వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు సంబంధించినవి. అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రూ.50 లక్షల కంటే ఎక్కువ జీతం పొందే వ్యక్తులకు ఐటిఆర్-1 వర్తిస్తుంది. తప్పుడు ఐటిఆర్ ఫారమ్ వినియోగిస్తే డిఫెక్టివ్ అవుతుంది. అలాగే ఆదాయపు పన్ను దాఖలు సమయంలో ఫారమ్-16, ఫారమ్-26ఎఎస్ తప్పక అందుబాటులో ఉంచుకోవాలి. లేకుంటే రిటర్న్‌లో అందించిన వివరాల్లో తప్పులుంటే పన్ను అధికారుల నుంచి నోటీసులు వస్తాయి. వీటన్నింటి కంటే ముఖ్యమైనది గడువు లోపు రిటర్న్ ఫైల్ చేయడం. ఒకవేళ అలా చేయడంలో విఫలమైతే 1000-5000 రూపాయల వరకు లేట్ ఫైలింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను రిటర్న్స్ ఫైల్ చేసేటప్పుడు తప్పకుండా వడ్డీ ఆదాయాన్ని రిపోర్ట్ చేయాలి. అలాగే ఆర్థిక సంవత్సరంలో ఎవరైనా ఉద్యోగం మారినట్లయితే గతంలో పనిచేసిన కంపెనీ వద్ద పొందిన జీతం కూడా అందించాల్సి ఉంటుంది. అలాగే జాయింట్ రిటర్న్స్ ఫైల్ చేస్తున్నట్లయితే మీ పాట్‌నర్‌కి ఆదాయపు పన్ను అధికారుల నుంచి ఏమైనా నోటీసులు వచ్చాయేమో తప్పకుండా తెలుసుకోవాలి. రిటర్న్ ఫైలింగ్ సమయంలో కేపిటల్ గెయిన్స్ నివేదించేప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలి. అలాగే బ్యాంకు అకౌంట్ వివరాలు అందించే సమయంలో తప్పులు లేకుండా చూసుకోవాలి. చివరగా రిటర్న్ ఫైల్ చేసిన తర్వాత సబ్మిట్ చేసే ముందు అందించిన వివరాలు పూర్తిగా సరిగా ఉన్నాయో లేదో గమనించడం ముఖ్యం. అలాగే ఫైన్ చేసిన రిటర్న్ 120 రోజుల్లోగా వెరిఫై చేసుకోవాలి. లేకుంటే రిటర్న్ ఇన్ వ్యాలీడ్ అవుతుంది.

## ఆర్‌బిఐ నుండి మరో కొత్త యుపిఐ..


**న్యూఢిల్లీ, జూన్ 3:** ప్రస్తుతం ఎక్కడ చూసినా డిజిటల్ పేమెంట్స్ రాజ్యం ఏలుతున్నాయి. సింగిల్ క్లిక్‌తో నగదు బదలీ, చెల్లింపులు జరిగిపోతున్నాయి. ఆర్‌టిజిఎస్, నెఫ్ట్ నుంచి యుపిఐ వరకు వివిధ టెక్నాలజీలను దేశంలో బయట విరివిగా వినియోగిస్తున్నారు. కమ్యూనికేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అంతరాయం కలిగించే విపత్తుల సమయంలో ఆర్‌టిజిఎస్, నెఫ్ట్, యుపిఐ వంటి ప్రస్తుత చెల్లింపు వ్యవస్థల దుర్బలత్వాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గుర్తించింది. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు 'లైట్ వైట్' చెల్లింపుల వ్యవస్థను తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తుంది. అయితే ఇది సాంప్రదాయ సాంకేతికతలకు భిన్నంగా స్వతంత్రంగా పనిచేస్తుంది. విపరీతమైన పరిస్థితుల్లోనూ నిరంతరాయ లావాదేవీలకు భరోసా ఇస్తుంది. 'సాంప్రదాయ పేమెంట్ సిస్టమ్స్ సంక్లిష్టమైన వైర్డ్ నెట్‌వర్క్‌లు, అధునాతన ఐటి మౌలిక సదుపాయాలపై ఎక్కువగా ఆధారపడతాయి. అయితే నిరంతర లభ్యతను కొనసాగిస్తూ భారీ




లావాదేవీలు నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. కానీ ప్రకృతి వైపరీత్యాలు లేదా యుద్ధం సమయంలో కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అంతరాయాల వల్ల తాత్కాలికంగా ఈ వ్యవస్థలు అందుబాటులో ఉండవు అని ఆర్‌బిఐ తెలిపింది. ఇటువంటి విపరీతమైన, అస్థిర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని, తేలికైన, పోర్టబుల్ చెల్లింపు వ్యవస్థను రిజర్వ్ బ్యాంకు రూపొందించింది. ఇది సంప్రదాయ సాంకేతికతలకు భిన్నంగా ఉంటుంది. అతి తక్కువ సిబ్బందితో ఎక్కడి నుంచైనా ఆపరేట్ చేయవచ్చు అని ఆర్‌బిఐ తెలిపింది.

## భారత్‌కు మాల్‌వేర్ ముప్పు

**న్యూఢిల్లీ, జూన్ 3:** మిగతా దేశాలతో పోలిస్తేభారత్‌కు మాల్‌వేర్ పరమైన ముప్పులు గణనీయంగా పెరుగుతున్నాయి. 2022లో ఇవి ఏకంగా 31శాతం పెరిగాయి. అలాగే రాన్సమ్‌వేర్ దాడులు 53శాతం పెరిగాయి. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సైబర్‌సెక్యూరిటీ సొల్యూషన్స్ సంస్థ సోనిక్‌వాల్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. భారత్ వంటి దేశాల్లో సైబర్ నేరగాళ్లు తమ దాడుల పరిధిని మరింతగా పెంచుకుంటున్నారని, కొత్త టార్గెట్లను ఎంచుకోవడం, కొంగొత్త విధానాలు అమలు చేస్తున్నారని సంస్థ వైస్ ప్రెసిడెంట్ అన్నారు. వారు అవకాశాల కోసం నిరంతరం అన్వేషిస్తూ, ఒకసారి విజయవంతమైతే మళ్లీ మళ్లీ దాడులు చేసేందుకు ప్రయత్నిస్తుంటారని వివరించారు. ఈ నేపథ్యంలో కంపెనీలకు సైబర్ నేరగాళ్ల వ్యూహాలను ఆకళింపు చేసుకుని, వారి దాడులను ఎదుర్కొనగలిగే నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం చాలా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయంగా సైబర్ సెక్యూరిటీ మార్కెట్ 2022లో 173.2 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉంది. ఇది వార్షికంగా 8.9శాతం వృద్ధి చెందుతూ 2027 నాటికి 266.2 బిలియన్ డాలర్ల స్థాయికి చేరగలదని అంచనాలు ఉన్నాయి. సోనిక్‌వాల్ సర్వీసులు అందించే




క్లయింట్లలో 55శాతం తపెద్ద సంస్థలు ఉండగా, 45శాతం చిన్న, మధ్య తరహా సంస్థలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14